## గవర్నర్లకు గడువు ఉండాల్సిందే

**అవసరమైతే రాజ్యాంగ సవరణ చేయాలి**

**సుప్రీం తీర్పుపై తమిళనాడు సీఎం స్టాలిన్ వ్యాఖ్య**

**చెన్నై,నవంబర్21(ప్రజాజ్యోతి):** శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి,గవర్నర్లకు న్యాయస్థానాలు

మిగతా 2లో..


# ప్రజాజ్యోతి

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం


## స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల

**161కోట్ల నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్**

**హైదరాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి):** గత కొన్ని రోజులు తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన స్కాలర్ షిప్ పెండింగ్ బకాయిల వివాదం కాస్త సద్దుమణిగించింది.

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 22 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 257 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:20 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : ముసల యోగము, ఫలితము: దుఃఖదాయకమైనది.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**స్వాగతం పలికిన గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,నవంబర్21 (ప్రజాజ్యోతి):** ఒకరోజు పర్యటనకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. ఐదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలి ముర్ముకు సిఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అలాగే రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన

మిగతా 12లో..





# పంచాయితీ రిజర్వేషన్లపై కసరత్తు

**నివేదికకు మంత్రివర్గం ఆమోదం**

నేడు జివో విడుదల చేయనున్న పంచాయితీరాజ్ శాఖ

ఒకటి రెండు రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు

**హైదరాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి):** పంచాయితీ ఎన్నికలకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ల విధి విధానాలు పంచాయతీరాజ్ శాఖ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం జీవో ఇవ్వనుంది. రిజర్వేషన్లు 50శాతం మించకుండా కొత్త రిజర్వేషన్లను సిఫార్సు చేస్తూ డెడికేటెడ్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి గురువారం నివేదిక సమర్పించింది. డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులను సర్క్యులేషన్ విధానంలో

మిగతా 2లో..

## తెలంగాణలో భారీగా ఐపిఎస్‌ల బదిలీ

పలు జల్లాలకు కొత్త ఎస్పీల నియామకం

**హైదరాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి):** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధంచేస్తున్న వేళ ప్రభుత్వం భారీ ఎత్తున పోలీస్ అధికారులను బదిలీ చేసింది. పలు జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. డిసెంబర్‌లో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నోటిఫికేషన్ వస్తే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. దీంతో ముందుగానే ప్రభుత్వం ఐపిఎస్‌లను బదిలీ చేసినట్లు అర్థం అవుతోంది. ప్రస్తుతం ఉన్న వారిలో చాలామందిని బదిలీ చేసింది. ఈ క్రమంలో మొత్తం 32 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ డీజీగా జయేంద్రసింగ్ చౌహాన్, సీఐడీ డీజీగా పరిమళ హన నూతన్ జాకబ్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా చేతన్ మైలబత్తుల, మహేశ్వరం జోన్ డీసీపీగా కే నారాయణ రెడ్డి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పీవీ పద్మజలు నియమితులయ్యారు. ఇక నాగర్‌కర్నూల్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్, హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ప్రభాకర్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా నిఖిత,

మిగతా 2లో..

## ఢిల్లీలో ప్రమాదకరంగా గాలి కాలుష్యం

- మరింతగా క్షీణించినట్లు గుర్తింపు
- స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధింపు
- ప్రజలను హెచ్చరించిన అధికారులు





**ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలకు చేరుకుంది. పలు ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. గత నెల ఢిల్లీ - ఎన్‌సీఆర్ ప్రాంతాల్లోని 80 శాతం ఇళ్లలో విషపు గాలి కారణంగా కనీసం ఒక సభ్యుడు అనారోగ్యానికి గురైనట్లు సర్వేలు చెబుతున్నాయి. గాలి కాలుష్యం కారణంగా ప్రజల ఆయుర్దాయంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కూడా పూర్తి స్థాయిలో ప్రజలకు రక్షణ లభించటం లేదు.**

**న్యూఢిల్లీ,నవంబర్21(ప్రజాజ్యోతి):** మాస్కులు, ఎయిర్ ప్యూర్గి÷యైర్లు కొంత మేరకు మాత్రమే రక్షణ ఇస్తాయని, కాలుష్యాన్ని నియంత్రించడానికి పాలసీలో మార్పులు రావాలని వైద్యులు సూచిస్తున్నారు. కాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధించింది. ఢిల్లీలో కాలుష్యం పెరుగుతుండటంతో స్పోర్ట్స్ యాక్టివిటీస్ ఆపేయాలని రెండు రోజుల క్రితం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల

మిగతా 12లో..

## మరింత సమయం ఇవ్వండి

**స్పీకర్‌ను కోరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**హైదరాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి):** ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిశారు. ఈ నెల 23 లోపు పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై వివరణ ఇవ్వాలని స్పీకర్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆయన

మిగతా 12లో..

## త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ





## ఏటీసీలుగా 65 ఐటీఐ కళాశాలల మార్పు

**జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో డిప్యూటీ సీఎం**

**హైదరాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి):** 65 ఐటీఐ కళాశాలలను ఏటీసీలుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. త్వరలోనే

మిగతా 2లో..

# అబద్దాల ప్రచారంలో కేటీఆర్ దిట్ట

**గతంలోలా అడ్డగోలు నిర్ణయాలకు**

# మేం దూరం

- ఉపాధి, ఉద్యోగాల కోసం పెట్టుబడుల వేట
- గత జీవోల ఆధారంగానే భూ కేటయింపులు
- ఎవ్వరికీ భూములు దోచిపెట్టే పరిస్థితి లేదు
- కేటీఆర్‌పై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి):** పదేళ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు అసత్యాలు చెబుతున్నాని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం రేవంత్ నేతృత్వంలో పెట్టుబడుల కోసం, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నదని అన్నారు. అచిర కాలంలోనే తెలంగాణ అనేక విజయాలు సాధించిందని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా అడ్డగోలుగా జీవోలు, చెల్లింపులు చేయడం లేదని, వారి హయాంలో ఏం చేసినా

మిగతా 12లో..

# రాష్ట్రంలో భారీ.. భూకుంభకోణం

నాలుగు లక్షలకోట్ల విలువచేసే భూమికి రెక్కలు

భూములపై వాలిపోతున్న రేవంత్ ముఠా

నన్ను అరెస్ట్ చేసే ధైర్యం రేవంత్‌కు లేదు

**మీడియా సమావేశంలో కేటీఆర్ విమర్శలు**





**హైదరాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో భారీ భూకుంభకోణం జరుగుతోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఏకంగా నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమిని కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముఠా కుట్ర చేస్తున్నదని ఆయన సంచలన ఆరోపణ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయిందని విమర్శించారు.తెలంగాణ భవన్‌లో కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూములు ఎక్కడున్నా రేవంత్ ముఠా అక్కడ వాలిపోతోందని అన్నారు. ఎంతో విలువైన భూములపై రేవంత్ కుటుంబసభ్యుల కన్ను పడిందని ఆరోపించారు.

మిగతా 2లో..

## ఎన్‌కౌంటర్లపై మావోల ఆగ్రహం

**23న భారత్ బంద్‌కు పిలుపు**

**అధికార ప్రతినిధి అభయ్ పేరిట లేఖ**

**రాయపూర్,నవంబర్21 (ప్రజాజ్యోతి):** మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, ఆ పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు పలువురిని పోలీసులు క్రూరంగా హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా

మిగతా 12లో..

## నేడు ఓయూలో జాబ్‌మేళా

**హైదరాబాద్,నవంబర్21 (ప్రజాజ్యోతి):** ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మిత్రా ఏరిన ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 22 న శనివారం ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ

మిగతా 12లో..

## పూర్తికాలం సీఎంగా సిద్దరామయ్యే

**ఊహాగానాలకు తెరదించిన డీకే**



**బెంగళూరు,నవంబర్21(ప్రజాజ్యోతి):** కర్ణాటక లో సిద్ధరామయ్యను సీఎం పదవి నుంచి తొలగించి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు ఆ పదవిని కట్టబెట్టబోతున్నారనే ఊహాగానాలకు తెరపడినట్లే. కర్ణాటక కాంగ్రెస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు తాజాగా పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తో డిన్నర్‌లో పాల్గొనడం ఈ

మిగతా 12లో..

## హమాస్ తరహాలో దాడులు.. ఆయుధాల సమీకరణ

- ఆయుధాగారాలుగా ఆస్పత్రుల ఎంపిక
- ఎన్ఐఏ దర్యాప్తులో వెల్లడవుతున్న కుట్రలు

**న్యూఢిల్లీ,నవంబర్21(ప్రజాజ్యోతి):** ఢిల్లీ పేలుడు ఘటనపై అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా అరెస్టయిన టెర్రర్ వైద్యులను విచారిస్తున్నారు. ఈ విచారణలో వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కుట్రలు ఒక్కొక్కటిగా

మిగతా 12లో..

# సంపాదకీయం

## నక్సల్స్ ఏరివేతే కాదు...గిరిజనుల అభివృద్ధి ముఖ్యం !

కార్పొరేట్ల కన్ను అటవీ ప్రాంతాలపైన, కొండల కింద ఉన్న గనుల పైన పడటంతో గిరిజనులను అక్కడి నుండి వెళ్లగొట్టడానికి వివిధ పేర్లతో కుట్రలు జరుగుతున్నాయన్నది లెఫ్ట్ పార్టీల వాదనగా ఉంది. ఇది ఎంత వరకు నిజయమో తెలియాలి. ఇదే నిజమైతే దీనికి ప్రజాస్వామ్య పద్ధతిలో లెఫ్ట్ నేతలు కూడా పోరాటం చేపట్టాలి. ప్రజలను సమీకరించాలి. అడవులను నాశనం చేసేవారు ఎంతటి వారైనా నిలదీయాల్సిందే. అటవీ హక్కులను తిరస్కరిస్తున్నట్లుగా గుర్తిస్తే అందుకు ప్రజా ఉద్యమాలను నిర్వహించాలి. గిరిజనులతో నామమాత్రంగా కూడా చర్చించకుండానే పలు ప్రాజెక్టులను వారి నివాస ప్రాంతాల్లో చేపడుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. చట్ట ప్రకారం తప్పనిసరైన గ్రామసభలనుసైతం దాటవేస్తున్నారు. ఈ తరహా సర్కారీ దమనకాండపై అసంతృప్తిని, నిరసనను వ్యక్తం చేయడానికి కూడా అవకాశం ఇవ్వకుండా ఉక్కుపాదం మోపుతున్నారని అంటున్నారు. లెఫ్ట్ పార్టీలకు ఉద్యమాలు, పోరాటాలు కొత్త కాదు. ఇవే నిజమైతే ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిందే. కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగానే తీవ్ర నిర్బంధ చర్యల ద్వారా మావోయిస్టులపై పై చేయి సాధించవచ్చు. కానీ, అణచివేతకు గురవుతున్న ప్రజానీకపు జీవన పరిస్థితుల్లో మార్పు రాకుంటే వారిలోని అసంతృప్తి మరోరూపం తీసుకోవచ్చు. ఇది ఒక సామాజిక ఆర్థిక సమస్య. క్షేత్రస్థాయిలో అసమానతలు రూపుమాపడమే దీనికి పరిష్కారం కావాలి. అలాగే గిరిజనులను పాలనలో భాగస్వాములను చేయాలి. వారి నివాస ప్రాంతాల్లో అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో నిర్ణయాధికారం వారిదే కావాలి. విద్య, వైద్య సౌకర్యాలతో పాటు, ఉపాధిని పెద్ద ఎత్తున కల్పించాలి. దీంతో అడవుల్లో అన్నల అవసరం రాకపోవచ్చు. మావోయిస్టుల పేరుతోనో, వారి సానుభూతిపరుల పేరుతోనో గిరిజనులపై పోలీసుల వేధింపులను, నిర్బంధాన్ని తక్షణం నిలిపివేయాలి. ఇకపోత నక్సల్స్ ఏరివేత వెనక ఇదే పరమార్థం అని అంటున్నారు. నక్సల్స్ ఏరివేతతో అటవీ సంపద వినాశనాన్ని ముడిపెట్టరాదు. ఇవి రెండు కూడా వేర్వేరు అంశాలు. అందువల్ల మావోయిస్టులు ఏరివేతను అడవుల సంరక్షణతో పోల్చరాదు. అడవులను కార్పోరేట్లకు కట్టిపెడుతున్నారని ఖచ్చితమైన సమచారం ఉంటే ఎవ్వరైనా పోరాడవచ్చు. ఇకపోతే లొంగిపోవడానికి వచ్చిన నక్సల్స్ నేత హిడ్మాను, ఆన భార్య, ఇతర అనుచరులను మట్టుపెట్టారని, క్రెడిట్ దక్కించుకోవడానికే పోలీసులు ఈ పనిచేశారని వస్తున్న వార్తలపై పోలీసులే నిజాలు వెల్లడిస్తారని అనుకుంటే పోరపాటే. ఎందుకంటే ఖాకీ దుస్తులు వేసుకున్న తరవాత వారికి మానవత్వం అన్నది ఉండదు. నక్సలైట్ ఉద్యమంలో ఎందరో పోలీసులు అసువులు బాసారు. ఎందరో క్రూరంగా హత్యకు గురయ్యారు. మందుపాతరలకు బలయ్యారు. ఇవన్నీ వారు తప్పకుండా పరిగణలోకి తీసుకుంటారు. దీనికితోడు ప్రభుత్వం వారికి టార్గెట్లు విధించింది. అందువల్ల చిక్కిన అవకాశాన్ని వదులుకోరు. అందులోనూ నక్సల్స్ విషయంలో అస్సలు ఉండదు. మనం ఇక్కడ రెండు వైపులా ఆలోచన చేయాలి. నక్సల్స్ కూడా తమ ఉద్యమంలో కిరాతకంగా వ్యవహరించారు. చంపడంలో ఆరితేరారు. ఖతం చేయడమే వారి ఉద్యమంగా సాగింది. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. మొత్తంగా నక్సల్స్ ఉద్యమంలో రెండువైపులా ప్రాణనష్టం జరిగింది. అమాయకులను ఎందరినో వారు పొట్టన పెట్టుకున్నారు. నేతలను బలితీసుకున్నారు. దీంతో వారు సాధించిందేమీ లేకపోగా, ఉద్యమం వల్ల దేశానికి తీవ్ర నష్టమే జరిగింది. అందుకే హిడ్మా లొంగిపోవడానికి వచ్చినా పట్టుకుని కాల్చేశారని అంటున్నారు. పోలీసులు అవకాశం కోసం చూస్తారు. అదను చూసి దెబ్బ తీస్తారు. ఇదంతా ఎలా ఉన్నా ఇరువైపులా హింస సరికాదు. నక్సల్స్ కూడా ప్రజల పక్షాన పోరాడడం మాని కేవలం అడవుల్లోనే ఉంటూ హింసాత్మక ఘటనలతో భీతావాహ పరిస్థితులను సృష్టించారు. నిజంగానే ఇప్పటికైనా నక్సల్స్ ఉంటే వారంతా జనజీవన స్రవంతిలోకి రావాలి. ప్రజల పక్షాన సమస్యలపై పోరాడాలి. ఇకపోతే అసలు ఆపరేషన్ కగార్ చేపట్టిందే హిడ్మా కోసమని, ఆయన కోసం డెడ్‌లైన్ కూడా పెట్టారని, ఆ గడువులోపలే పనిపూర్తయిందని మీడియాలో వస్తున్న కథనాలను చూస్తూనే ఉన్నాం. కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కూడా పదేపదే మార్చి అంటూ టార్గెట్ పెడుతూనే ఉన్నారు. అందుకే తాజా రెండు ఎన్‌కౌంటర్లతో ఏం జరిగిందో అర్థం చేసుకోవచ్చు. భయోత్పాతం సృష్టించడమే లక్ష్యంగా జరిగే పోలీసు కనుసన్నల్లో జరిగే ఈ తరహా సంఘటనలు ఎంతమాత్రం సమర్థనీయం కాదని కొందరు అంటున్నారు. నక్స్ కు మద్దతుగా నిలిచిన వారికి ఇది మారణహోమంగానే ఉంటుంది. అదే సందర్భంలో రాజకీయ నేతలను, పోలీసులను నక్సల్స్ అత్యంత కిరాతకంగా హత్య చేసిన పలు సందర్భాల్లో ఇప్పుడు విమర్శలు చేస్తున్నవారు ఏనాడూ స్పందించలేదు. నక్సల్స్‌కు భయపడి వీరంతా మిన్నకున్నారు. నిజానికి ఇటువంటి అప్రజాస్వామిక, హింసాత్మక విధానాలను ఎవరు అవలంబించినా ఖండించాల్సిందే. ఇకపోతే మరో నక్సల్ నాయకుడు తిప్పిరి తిరుపతి పోలీసుల అదుపులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే నిజమైతే పోలీసులు అదుపులోకి తీసుకున్న వారందరినీ తక్షణం న్యాయస్థానాల ముందు హాజరుపర్చాలి. ఇకపోతే రెండు రోజులుగా రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా వరుసగా జరుగుతున్న మావోయిస్టుల ఎన్‌కౌంటర్లు, అరెస్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక కుదుపు కుదిపాయి. ఎందుకంటే ఇటీవలి కాలంలో ఎపిలో నక్సల్స్‌ఉన్న జాడలేదు. అందుకే ఈ ఎన్‌కౌంటర్లపై సహజంగానే అనుమానాలు రవాడం సహజం. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీప్రాంతంలో మంగళవారం ఉదయం జరిగిన పోలీసు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా, ఆయన భార్య రాజక్కతో సహా ఆరుగురు మరణించారు. ఈ సంఘటన రేపిన కలకలం చల్లారకముందే, 24 గంటలలోపే బుధవారం ఉదయం దాదాపు అదే ప్రాంతంలో జరిగిన మరో ఘటనలో ఏడుగురు మావో యిస్టులు ప్రాణాలు నేలకొరిగారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వమే మావోయిస్టుల నిర్మూలన కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆయుధాలతో సహా బేషరతుగా లొంగిపోవడం తప్ప మరో మార్గంలేదని సాక్షాత్తు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పదేపదే ప్రకటించారు.



# రాష్ట్రంలో భారీ.. భూకుంభకోణం

మొదటిపేజీ తరువాయి..

బాలానగర్ పరిసరాల్లో సుమారు 9300 ఎకరాల భూకుంభకోణం జరుగుతోందని చెప్పారు. బాలానగర్, కాటేదాన్, జీడిమెట్లలో రేవంత్ తన వాళ్లకు భూములిచ్చారని విమర్శించారు. మొత్తం నాలుగు లక్షల కోట్ల కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. జపాన్‌లో ఉన్నప్పుడు కూడా ఆ భూమికి సంబంధించిన ఫైల్‌పై రేవంత్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రతి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం హైదరాబాద్‌లో అతిపెద్ద భూకుంభకోణానికి తెరలేపిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో 2022లో భూముల రెగ్యులేషన్ కోసం చట్టం తీసుకొచ్చామని, భూములకు వంద శాతం ఫీజులు చెల్లించేలా నిబంధన చేర్చామని కేటీఆర్ తెలిపారు. భూములు వేరేవాళ్లకు అమ్ముకుంటే రెండు వందల శాతం చెల్లించాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు పట్టించుకోకుండానే భూ కేటాయింపులు చేసిందని విమర్శించారు. 30 శాతం చెల్లిస్తే రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులు ఇచ్చారని ఆరోపించారు. ఇకపోతే రేవంత్ రెడ్డి నన్ను అరెస్టు చేసే ధైర్యం చేయరు. ఈ ఫార్ములా రేస్ కేసులో ఏమీ లేదని రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. ఏ తప్పూ చేయలేదు.. లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కడియం శ్రీహరిని కాపాడేందుకు దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే ప్రభుత్వం పరువు పోతుందని ముందుగానే ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించేందుకు సిద్ధమవుతున్నారు. ముందుగా జీహెచ్‌ఎంసీ ఎన్నికలు వస్తాయి. ఆ తర్వాత ఉప ఎన్నికలు వస్తాయి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# పంచాయితీ రిజర్వేషన్లపై కసరత్తు



మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. మంత్రుల వద్దకు ఫైలు పంపించి ఆమోదిస్తున్నట్లు సంతకాలు తీసుకున్నారు. ఈ క్రమంలో పంచాయతీలు, వార్డుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లపై విధివిధానాలు ఖరారు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేయనుంది. జీవోకు అనుగుణంగా ఎంపీడీవోలు వార్డులకు, ఆర్డీవోలు సర్పంచి పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ పద్ధతిలో మహిళలకు సీట్లు కేటాయించనున్నారు. శని, ఆదివారాల్లో జిల్లాల యంత్రాంగం రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయనుంది. రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాత పంచాయతీ ఎన్నికలకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రభుత్వం లేఖ రాయనుంది. ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నామని, పిటిషన్‌పై విచారణ ముగించాలని ఈనెల 24న హైకోర్టుకు ప్రభుత్వం, ఎస్ఈసీ తెలపనున్నాయి. హైకోర్టు అంగీకరిస్తే అదే రోజు లేదా మరుసటి రోజు షెడ్యూలు విడుదల చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. మొత్తానికి ఇటీవల కేబినెట్‌లో ఆమోదించిన మేరకు డిసెంబర్ రెండోవారంలో నోటిఫికేషన్ విడుదల కానుంది.

## త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ

మొదటిపేజీ తరువాయి..

స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జేఎన్‌టీయూ ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదని.. ఇది దేశానికి, ముఖ్యంగా తెలంగాణకు గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. ఇంజనీర్లను తయారు చేసే శక్తివంతమైన దేశ ఇంజిన్ అని ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభ ప్రపంచానికి ఎంతో గర్వకారణమన్నారు. విద్య అనేది ఖర్చు కాదని, భవిష్యత్తును నిర్మించే పెట్టుబడని విద్యార్థులకు భట్టి విక్రమార్క సందేశం ఇచ్చారు. ఉద్యోగాలు వెతికే వారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగాలని సూచించారు. మొదటి 60 ఏళ్ల కంటే, వచ్చే 60 ఏళ్లు మరింత మహోన్నతంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు.



## తెలంగాణలో భారీగా ఐపిఎస్‌ల బదిలీ

మొదటిపేజీ తరువాయి..

టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా గిరిధర్, వికారాబాద్ ఎస్పీగా స్నేహ మిశ్రా బదిలి అయ్యారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా గైక్వాడ్ వైభవ్, ములుగు ఎస్పీగా కేకన్ సుధీర్ రామ్‌నాథ్, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా సంకీర్త్, గవర్నర్ ఏడీసీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, పెద్దపల్లి డీసీపీగా రామ్ రెడ్డి, మల్కాజ్‌గిరి డీసీపీగా సీహెచ్ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ ఎస్పీగా అవినాష్ కుమార్, భువనగిరి అడిషనల్ ఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, జగిత్యాల అడిషన్ ఎస్పీగా శేషాద్రిని రెడ్డి, ములుగు అడిషనల్ ఎస్పీగా శివం ఉపాధ్యాయ, ఆదిలాబాద్ అదనపు ఎస్పీగా మౌనిక, ఏటూరు నాగారం ఏఎస్పీగా మనన్ భట్, నిర్మల్ ఏఎస్పీగా సాయికిరణ్, వేములవాడు ఏఎస్పీగా రుత్విక్ సాయి, సత్తుపల్లి ఏసీపీగా యాదవ్ వసుంధర, టీజీ ట్రాన్స్‌కో ఎస్పీగా శ్రీనివాస్, వనపర్తి ఎస్పీగా సునీత నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.




## గవర్నర్లకు గడువు ఉండాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

గడువు విధించలేవని సుప్రీం కోర్టు స్పష్టం చేయడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. బిల్లులపై నిర్ణయం తీసుకునేలా గవర్నర్లకు గడువు విధించే




విధంగా రాజ్యాంగంలో సవరణలు తెచ్చేవరకు తమ పోరాటం ఆపబోమని వెల్లడించారు. ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన అభిప్రాయం.. ఏప్రిల్ 8 నాటి తీర్పును (తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్) ప్రభావితం చేయలేదు. వాస్తవానికి ఎన్నికైన ప్రభుత్వం డ్రైవర్ సీటులో ఉండాలని, రాష్ట్రంలో రెండు పాలక వర్గాలు ఉండకూడదని సుప్రీం తీర్పు పునరుద్ఘాటించింది. బిల్లులను పక్కన పడేసేలా వీటో అధికారం చూపే అవకాశం గవర్నర్లకు ఉండదు. బిల్లులను నిలిపివేసే అధికారం వారికి లేదు. రాష్ట్ర హక్కులు, సమాఖ్యవాదం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళనాడు గవర్నర్ బిల్లులను నిరవధికంగా నిలిపివేయడాన్ని సవాల్‌చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ జె.బి.పార్డీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం ఏప్రిల్ 8న నిర్ణయం వెలువరించింది. ఆ తీర్పు రాష్ట్రపతి, గవర్నర్ అధికారాల్లో జోక్యం చేసుకున్నట్లుగా ఉండటంతో మే 13న ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము 14 ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. ఈ నేపథ్యంలోనే సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం గురువారం కీలక తీర్పు వెలువరించింది. బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని రాజ్యాంగ ధర్మాసనం తెలిపింది. అయితే తమ వద్దకు వచ్చిన బిల్లులను గవర్నర్లు అకారణంగా, నిరవధికంగా నిలిపివేయడం తగదని, సహేతుక సమయంలోగా నిర్ణయం తీసుకోవాలని సూచించింది. అందుకు రాజ్యాంగ సవరణ అవసరమని ఇప్పుడు సిఎం స్టాలిన్ అభిప్రాయపడ్డారు.

## స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

ఈ సమస్యను ప్రభుత్వం తాజాగా పరిష్కరించింది. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ రూ.161 కోట్ల నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వ చర్యతో డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ ఇలా మొత్తం 2,813 కాలేజీలు ఈ నిధులతో లాభం పొందనున్నాయి. ప్రజాభవన్‌లో గురువారం సాయంత్రం జరిగిన సమీక్షా సమావేశంలో విద్యా, ఆర్థిక శాఖల అధికారులు పెండింగ్ మొత్తాలను ఖరారు చేశారు. నెలలుగా బకాయిలు క్లియర్ కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలేజీల యాజమాన్యాలు ఇటీవల బంద్‌లు, నిరసనలతో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అనంతరం ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో హామీ ఇచ్చినట్టుగానే నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలోనే నిధుల విడుదలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు లేదా కాలేజీలపై ఆర్థిక భారాలు పడకుండా వ్యవస్థను స్థిరపరచడం ప్రభుత్వ లక్ష్యం అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గత ప్రభుత్వం హయాంలో ఏర్పడిన ఆర్థిక గందరగోళాన్ని దశలవారీగా సరిదిద్దుతున్నట్లు తెలిపారు.

## స్థిర నివాసం కోసం 20ఏళ్ళు వేచిచూడాల్సిందే

### యూకే వలస విధానంలో భారీ మార్పులు

### కొత్త రూల్స్‌తో భారతీయులపై ప్రభావం!



న్యూఢిల్లీ,నవంబర్21(ప్రజాజ్యోతి): గత 50 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా బ్రిటన్ ప్రభుత్వం తమ వలస విధానంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. కీర్ స్టార్మర్ నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త నిబంధనల ప్రకారం, చట్టబద్ధమైన వలసదారులు సైతం దేశంలో శాశ్వతంగా స్థిరపడటానికి (సెటిల్‌మెంట్) దరఖాస్తు చేసుకోవాలంటే 20 ఏళ్ల వరకు వేచి ఉండాల్సి రావచ్చు. దేశానికి, ఆర్థిక వ్యవస్థకు తోడ్పడే వారికి, నిబంధనలు పాటించే వారికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చేందుకే ఈ సంస్కరణలు చేపట్టినట్లు హెూం సెక్రటరీ షబానా మహమూద్ స్పష్టం చేశారు. ప్రతిపాదిత కొత్త విధానం ప్రకారం, వివిధ రంగాల వారికి వేర్వేరు కాలపరిమితులుంటాయి. నేషనల్ హెల్త్ సర్వీస్ (%చీనూ%)లో పనిచేసే డాక్టర్లు, నర్సులు 5 ఏళ్లకే సెటిల్‌మెంట్‌కు అర్హత సాధిస్తారు. అత్యధికంగా సంపాదించేవారు, పారిశ్రామికవేత్తలు కేవలం 3 సంవత్సరాల్లోనే స్థిరపడేందుకు అవకాశం ఉంటుంది. అయితే, తక్కువ వేతనం ఉన్న కార్మికులు 15 ఏళ్లు, ప్రభుత్వ ప్రయోజనాలు (బెనిఫిట్స్) పొందే వలసదారులు 20 ఏళ్లు వేచి ఉండాలి. అక్రమ వలసదారులు, వీసా గడువు ముగిసినా దేశంలోనే ఉన్నవారు స్థిరపడాలంటే 30 ఏళ్లు ఆగాల్సి ఉంటుంది. ఈ మార్పులు 2021 నుంచి యూకేకి వచ్చిన దాదాపు 20 లక్షల మంది వలసదారులపై ప్రభావం చూపనున్నాయి. వీరిలో అత్యధిక నైపుణ్యం కలిగిన వలసదారులుగా ఉన్న భారతీయుల సంఖ్య కూడా గణనీయంగా ఉంది. అయితే, ఇప్పటికే సెటిల్డ్ స్టేటస్ పొందిన వారికి ఈ నిబంధనలు వర్తించవని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కొత్త ప్రణాళికలపై 12 వారాల పాటు ప్రజాభిప్రాయ సేకరణ జరిపి, వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి అమల్లోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. మరో కీలక మార్పు ఏంటంటే, వలసదారులకు ప్రభుత్వ ప్రయోజనాలు, సామాజిక గృహ వసతి వంటివి సెటిల్‌మెంట్ పొందిన వెంటనే కాకుండా, బ్రిటిష్ పౌరసత్వం పొందాకే లభిస్తాయి. “బ్రిటన్‌లో స్థిరపడటం అనేది హక్కు కాదు, అదొక అదృష్టం. దాన్ని సంపాదించుకోవాలి” అని హెూం సెక్రటరీ షబానా మహమూద్ వ్యాఖ్యానించారు. ఈ సంస్కరణలు యూకే సెటిల్‌మెంట్ విధానాన్ని ఐరోపాలోనే అత్యంత కఠినమైనదిగా మార్చనున్నాయి.

**CHANGE OF NAME**

I, **BARAD LALITHA W/O BARAD MARUTHI (old name)** born on 05-06-1965 at Armoor earlier was Holding Passport No. P0183429 DT: 24-03-2016 hereby changing my Name and henceforth in future I would be known as **KARTAN LALITHA W/O BARAD MARUTHI (new name)** H.No. 5-11-51/31A, Priyadarshini nagar, Nirmal -504106, Telangana State.

**DECLARANT.**
**KARTAN LALITHA**
**W/O BARAD MARUTHI**

**Place:Nirmal**
**Date: 22-11-2025**

## పాత్రికేయుల హామీలను వెంటనే అమలు చేయాలి : సీఐటీయూ





**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 21 ప్రజాజ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా కేరమేరిమండల కేంద్రంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ కూటికెల ఆనంద్‌రావు మాట్లాడుతూఃపాత్రికేయులకు ఇళ్లు, ఇంటి స్థలాలు ప్రభుత్వం తక్షణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేయడంలో పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి సమస్యలను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి వివిధ పత్రికల్లో పనిచేస్తూ నెల నెల జీతాలూ లేక, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ విలేకరులు దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. ఇప్పటివరకు చాలా మంది జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వం పాత్రికేయులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు రాయితీలు కల్పిస్తూ, ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను అందించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**





**కొమరం భీం జిల్లా ప్రతినిధి నవంబర్ 21 ప్రజాజ్యోతి :** కొమరం భీం జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను అందించాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి లతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లాలోని తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సబ్ ఇన్స్పెక్టర్లతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సర్పంచ్, సభ్యుల ఎన్నికల నిర్వహణకు తీసుకోవలసిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, జిల్లాలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను 3 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గొడవలు జరిగిన పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సబ్ ఇన్స్పెక్టర్ సంతకాలతో అందించాలని తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, డెడికేషన్ కమిషన్ కేటాయించిన ప్రకారం సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 22వ తేదీలోగా ఓటరు జాబితాలోని అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలపై వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించాలని, 23వ తేదీన తుది ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎన్నికల కార్యచరణ ఖరారు అయిన రోజు నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బుపెల్లి బానయ్య అంతిమ యాత్రలో పాల్గొన్న ఏఐటీయూసీ,సిపిఐ, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు



**మంచిర్యాల, 21, నవంబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ఇల్లందు బ్రాంచ్ మాజీ కార్యదర్శి, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్య అంతిమ యాత్రలో ఏఐటీయూసీ,సిపిఐ, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు .మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా దమ్మాయ్ గూడ లో నివసిస్తున్న బుపెల్లి బానయ్య అంతిమ యాత్రలో సిపిఐ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వి.ఎస్ బోస్,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పాల్గొని అయన భౌతిక కాయంపై అరుణ పతాకం కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. సింగరేణి కార్మికులకు, రిటైర్డ్ ఉద్యోగులకు బానయ్య చేసిన సేవలు అనిర్వచనీయమని అన్నారు. ఈ అంతిమ యాత్రలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఎం.విజయ్ బాబు, ఎస్.నర్సింగ్ రావు, గీస కనకయ్య, కొట్టే మల్లయ్య, ఎం.రాజ నర్సు,చుక్కల నర్సయ్య,కొమ్ము సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్పీ బకాయిలను చెల్లించాలని కోరుతూ రిలే నిరాహార దీక్ష

**- ఎస్టిపిపి అధికారుల సంఘం అధ్యక్షులు డి పంతులా**



**మంచిర్యాల, 21, నవంబర్ (ప్రజాజ్యోతి) :** తమకు రావలసిన పీఆర్పీ బకాయిలను చెల్లించాలని కోరుతూ ఈ నెల 24 నుంచి 30 వరకు రిలే నిరాహార దీక్ష చేయనున్నట్లు ఎస్టిపిపి అధికారుల సంఘం (సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్) అధ్యక్షులు డి.పంతులా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎస్టిపిపి అధికారుల సంఘం (సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్) అధ్యక్షులు డి.పంతులా, ఇతర సభ్యులు పీఆర్పీ బకాయిలను చెల్లించాలని కోరుతూ, సిఎంఓఎఐ, సింగరేణి బ్రాంచ్ తీసుకున్న నిర్ణయానుసారం ఈ నెలలో చేయబోయే రిలే నిరాహార దీక్ష గురించి అనుమతిని కోరుతూ జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లుకు, జైపూర్ సిఐ నవీన్ కుమార్ లకు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణి యాజమాన్యం అధికారులకు 2022-23 అలాగే 2023-24 ఆర్థిక సంవత్సరాలకు రావాల్సిన పీఆర్పీబకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతున్నామని ఈ నెల 24 లోపు పీఆర్పీ బకాయిలను చెల్లించడం గురించి స్పష్టమైన నిర్ణయం వెలువడని పక్షములో మాత్రమే సిఎంఓఎఐ, సింగరేణి బ్రాంచ్ తీసుకున్న నిర్ణయానుసారం తేది ఈ నెల 24 నుంచి 30 వరకు వరకు రిలే నిరాహార దీక్ష చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి పంతులా, సెక్రటరీ సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్1 జనగామ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ రమేష్, జాయింట్ సెక్రటరీ శ్రీమతి శ్యామల లు పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు సంక్షేమ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**








**మంచిర్యాల, 21, నవంబర్ (ప్రజాజ్యోతి) :** వయోవృద్ధులకు పోషణ, సంక్షేమ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం-2025ను పురస్కరించుకొని జరుగుతున్న వారోత్సవాల సందర్భంగా ముగింపు రోజు మంచిర్యాల జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్యలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో వయోవృద్ధులకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టంపై వృద్ధులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఫిర్యాదుదారులకు రక్షణ కల్పించడానికి ఎవరూ లేని పక్షంలో ఓల్డ్ ఏజ్ హోమ్స్, స్వచ్ఛంధ సంస్థల సహాయంతో సంరక్షించడం జరుగుతుందన్నారు. ట్రిబ్యునల్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి సహాయం అందించడం జరుగుతుందని, వయోవృద్ధుల దరఖాస్తులను పోలీసు, రెవెన్యూ సిబ్బంది సానుకూల దృష్టితో చూడవలసిన అవసరం ఉందని , తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం సంబంధించిన విధివిధానాలు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వయోవృద్ధులు tgseniorcitizens.gov.in వెబ్సైట్ ద్వారా వారి సంరక్షణకు సంబంధించిన దరఖాస్తు, ట్రిబ్యునల్ కు అప్పీలు, ఎవిక్షన్ ఆర్డర్, అప్పిలేట్ అథారిటీకి దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ వెబ్సైట్ ద్వారా సీనియర్ సిటిజన్స్ యాక్ట్ చట్టాన్ని డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. వయావృద్ధులు శారీరకంగా, మానసికంగా కలిగే ఇబ్బందులను ఫిర్యాదు చేయవచ్చని, రెవెన్యూ, పోలీస్, సంక్షేమ శాఖల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

**రాష్ట్ర ప్రభుత్వం వయోవృద్ధుల సంరక్షణ కొరకు అనేక చర్యలు తీసుకుంటుంది : సిపి అంబర్ కిషోర్ ఝా...**

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వయోవృద్ధుల సంరక్షణ కొరకు అనేక చర్యలు తీసుకుంటుందని, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టంపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, తద్వారా ప్రభుత్వ సేవలు వినియోగించుకోవచ్చు అని తెలిపారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే డబ్బులను ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఖర్చు చేయాలని, ఏదైనా సలహాలు సూచనల కొరకు అధికారులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని తెలిపారు. తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అనంతరం జాతీయస్థాయిలో జల సంరక్షణలో భాగంగా అవార్డు పొందిన జిల్లా కలెక్టర్‌ను తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. అలాగే వయోవృద్ధులను సత్కరించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లా కలెక్టర్ పై ప్రత్యేక పాట పాడి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వయోవృద్ధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**కన్నుల పండులాగా ముగింపు వేడుక** ..అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం-2025 వారోత్సవాల ముగింపు వేడుక కన్నుల పండులాగా జరిగింది. మంచిర్యాల డే కేర్ సెంటర్ లోని సీనియర్ సిటిజెన్‌తో పాటు జిల్లా నలుమూల నుంచి 60 నుంచి 90 వరకు వయస్సు గల వయో వృద్ధులు తమ వయస్సును లెక్క చేయకుండా తరలి వచ్చి సంతోశంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. వయోవృద్ధులకు పోషణ, సంక్షేమ చట్టంపై స్క్రీన్ మీద అధికారులు వివరిస్తుంటే బడిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విన్నట్లుగా ఈ అంశాలను కూడా శ్రద్ధగా విని అవగాహన చేసుకున్నారు.

## ముగిసిన నగర సంకీర్తన . . .



**తాండూర్ నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :** తాండూర్ మండలం మాదారం టౌన్ షిప్ లో శుక్రవారం నగర సంకీర్తన ఘనంగా ముగిసింది. కార్తీక మాసం పాడ్యమి నుంచి మార్గశిర పాడ్యమి వరకు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ కోదండ రామాలయం, భూలక్ష్మి శివాలయం, పోచమ్మ, పెద్దమ్మ ఆలయాల్లో దీపారాధన చేసి ప్రత్యేక పూజలు చేశారు. విధుల గుండా భగవాన్ నామస్మరణ, భజనలు, కీర్తనలు చేస్తూ భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు..

## విద్యార్థుల భద్రత కోసం పోలీసుల విస్తృత అవగాహన

**- సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలపై ఏ.హెచ్.టి.యు ప్రత్యేక కార్యక్రమం**
**- విద్యార్థులు ఏ సమస్య వచ్చినా భయపడకుండా వెంటనే డయల్ 100 ను సంప్రదించండి - జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

**నిర్మల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చించోలి(బి) గ్రామంలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులకు, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశానుసారం ఈరోజు షి టీమ్, భరోసా అధికారులు,సిబ్బంది కలిసి ఏఎచ్ టీయు ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు సైబర్ నేరాలు, మైనర్ డ్రైవింగ్, ఫాక్సో చట్టం, షీ టీమ్ పని తీరు భరోసా సెంటర్ సేవలు,ఆన్లైన్ మోసాల గురించి , మొబైల్‌లో తెలియని లింకులు, ఫ్రాడ్ అకౌంట్లు, డిజిటల్ హరాస్మెంట్ మరియు ఆన్‌లైన్ వేధింపులపై జాగ్రత్తలు, వాటి నిరోధక చర్యలు, ఫిర్యాదు చేసే విధానం గురించి అవగాహన కల్పించారు. అంతే కాకుండా ఈవ్ టీజింగ్ వేధింపులు నివారణ.పబ్లిక్ ప్రదేశాల్లో జరిగే వేధింపులను ఎలా గుర్తించాలి, వెంటనే ఎలా స్పందించాలి, డయల్ 100, షీ టీమ్ హెల్ప్‌లైన్ నంబర్లను ఎలా వినియోగించుకోవాలి అనే వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రవీందర్, ఎస్ఐ సుమాంజలి, షీ టీమ్ సిబ్బంది, భరోసా సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నియామక పత్రం అందుకున్న పత్తి విజ్ఞతేజ



**నిర్మల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా ఇంచార్జిగా నిర్మల్ పట్టణానికి చెందిన పత్తి విజ్ఞతేజ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ లోని ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయంలో చైర్మన్ కల్వ సుజాత గుప్తా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పత్తి విజ్ఞతేజ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఆర్యావైశ్యులకు చేరేలా కృషి చేస్తానని తెలిపారు.

## ఆదివాసుల ధర్మ యుద్ధానికి తరలి రావాలి



**కడెం, నవంబర్ 21(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో చట్టబద్ధ త లేని లంబాడీలను ఎస్టీ జా బితా నుండి తొలగించాలని కోరుతూ ఈనెల 23న అదిలాబాద్ జిల్లా ఉట్నూరు పట్టణం లోని ఎంపీడీవో గ్రౌండ్ లో నిర్వహించే ధర్మ యుద్ధం చలో ఉ ట్నూర్ కార్యక్రమానికి తరలి వచ్చి విజయ వంతం చేయాల ని ఆదివాసి సంక్షేమ పరిషత్ నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర భీమయ్య ,జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల ముత్తన్న, కడెం మండల నాయకులు దూస లక్ష్మయ్య, కంతి రవీందర్, చీమల గంగన్న లు పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన కడెం లో ఆదివాసు ల ధర్మ యుద్ధనికి సంబంధించి న వాల్ పోస్టర్లను నాయకులు విడుదల చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తె లంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న లంబాడీల 1976 కు ముందు వారికి ఎస్ టి హోదాలో ఎలాం టి హక్కులు లేవన్నారు. లంబాడీలు తెలంగాణలో రాజ స్థాన్ నుండి ఉప్పును అమ్ము కోవడానికి తెలంగాణకు వలస వచ్చారని, క్రమ క్రమంగా తె లంగాణలో తిష్ట వేసి నివాసాలు ఏర్పరచుకొని గిరిజన తెగలలో అతిపెద్ద తెగ గా అవత రించడం జరిగిందన్నారు. ప్ర ధానమంత్రి ఇందిరాగాంధీ ప్రభుత్వంలో 1976లో జీవో ఎం ఎస్ నెంబర్ 149 ద్వారా వీరికి ఎస్టి హోదా ఇచ్చారన్నారు. కా నీ ప్రస్తుతం వీరు రాజస్థాన్, మ హారాష్ట్ర రాష్ట్రాలలో బీసీలుగా చలామణి అవుతున్నారని అ న్నారు. వీరిని తెలంగాణలో కూడా బీసీలుగా ప్రకటించి ఎస్టీ హోదా నుంచి లంబాడీలను తొలగించాలని వారు డిమాం డ్ చేశారు. ఆదివాసీల ధర్మ యుద్ధానికి ప్రతి గ్రామం నుండి ఆదివాసీలు తరలిరావాలని వారు కోరారు.

## ప్యానల్ లిస్ట్ ప్రకారం ప్రతి యేటా అందించే పదోన్నతులు ఇవ్వాలి

**- ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు**
**- ఎస్ఆర్పి - 3 గని కార్మికుల సమస్యలపై ఐఎన్టీయూసీ బాయి బాట**






**మంచిర్యాల, 21, నవంబర్ (ప్రజాజ్యోతి) :** యాక్టింగ్‌గా పనిచేస్తున్న వారికి ప్యానల్ లిస్ట్ ప్రకారం ప్రతి యేటా అందించే పదోన్నతులు ఇవ్వాలని ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు కోరారు. సెక్రటరీ జనరల్ ఐఎన్టియుసి, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజర్ బోర్డు చైర్మన్ బి.జన ప్రసాద్ ఆదేశాలతో శుక్రవారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి-3 గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను పరిశీలించదానికి యూనియన్ పిట్ కార్యదర్శి ఆర్. గోపాల్ నేతృత్వంలో బాయి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు , విశిష్ట అతిథులుగా గరిగ స్వామి, ఏనుగు రవీందర్ రెడ్డి లు హాజరై, గనిలో పనిచేస్తున్న కార్మికులను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులు తమకు ఎదురవుతున్న సమస్యలను వివరంగా తెలియజేశారు. ఆర్ఓఆర్ త్రాగునీటి వాటర్ ప్లాంట్ గత వారం నుంచి పని చేయకపోవడంతో 1400 మంది కార్మికులకు త్రాగునీటి సమస్య ఏర్పడిందని, యాజమాన్యం వెంటనే రిపేరు చేయించేలా కృషి చేయాలని, మరొక 2000 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్ఓఆర్ ప్లాంట్ ఏర్పాటుతో కార్మికులకు తగిన శుద్ధనీటిని అందించాలని కార్మికులు విజ్ఞప్తి చేశారు. కోల్ కట్టర్, ట్రామర్, లైన్ మెన్, సపోర్ట్ మెన్ వంటి క్యాటగిరి పనులుచేస్తున్న వారికి ఐఈడి విభాగం పరిశీలించినప్పటికీ ఇప్పటివరకు ప్రమోషన్లు ఇవ్వలేదని తెలిపారు. మహిళా ఉద్యోగినిల టాయిలెట్స్ హైజీనిక్ కండిషన్‌లో నిర్వహించడం లేదని, వాటికి వెంటనే డోర్లు ఏర్పాటు చేసి సరియైన మెంటేనేన్స్ నిర్వహించాలన్నారు. లైన్మెన్ మెటీరియల్ కీలలు అందకపోవడం వల్ల పనికి అంతరాయం ఏర్పడుతున్నట్టు తెలిపారు. చలికాలం కోసం ఇవ్వాల్సిన వామ్ కోట్స్ ఇంకా అందలేదనిత, టెక్నీషియన్లపై అధిక పని భారాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి రెగ్యులర్ హెల్పర్స్ తో పాటు మిగతా టెక్నీషియన్స్ కుడా హెల్పర్స్ ను ఇవ్వాలని కోరారు. గనిలో హాలర్స్ రెగ్యులర్ మెయింటెనెన్స్ లేకపోవడంతో ఆపరేటర్స్, ట్రామింగ్ గ్రూప్ కార్మికులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు ఎదురవుతున్నాయన్నారు. కార్మికులు సామాన్లు భద్రపరుచుకునే షెడ్లు శిదిలమై బాగాలేకపోవడంతో అవసరమైన రిపేర్లు చేయాలని కోరారు. కార్మికులు వివరించిన సమస్యలపై జెట్టి శంకర్రావు, కేంద్ర నాయకులు, గని నాయకులతో కలిసి గని యాజమాన్యంతో చర్చించారు. యాజమాన్యం సానుకూలంగా స్పందించి, గుర్తించిన సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు మనోజ్, వీరమల్లు, గని నాయకులు సుధాకర్, పులి రాజయ్య, సాంబయ్య, అసిస్టెంట్ పిట్ కార్యదర్శులు నరసింహారెడ్డి, వేణు, శ్రీనివాసరావు, నాయకులు అశోక్, చిరంజీవి, కుమార్, కరుణాకర్, రాజేందర్, యువత కార్యదర్శి ప్రవీణ్ ఐఎన్టీయూసీ శ్రేణులు పాల్గొన్నారు.

## హలో ఆదివాసి... చలో ఉట్నూర్....

**- ధర్మ యుద్ధ సభను జయప్రదం చేయండి....**



**చింతలమానేపల్లి:నవంబర్ 20,(ప్రజాజ్యోతి) :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాలమండలం కేంద్రంలో కోలావర్ సంఘం, ఆదివాసీ సంఘము కమిటీలు వారు లంబాడాల ఎస్టీ హోదాను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ2025నవంబర్ 23న ఉట్నూర్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ మైదానంలో నిర్వహించే ఆదివాసీ ధర్మ యుద్ధం మహాసభ పోస్టర్ను శుక్రవారం మండల కేంద్రంలోని కుమురం భీం కోలవార్ మన్నెవార్ సంక్షేమ సంఘ భవనంలో కోలవార్ రాష్ట్ర నాయకులు కూర్మ రాజు, జిల్లా నాయకులు డబ్బా బాపు, రాజ్ గోండ్ సేవా సమితి మండల అధ్యక్షులు పెందోర్ రాజు ఆధ్వర్యంలో పోస్టర్ లను ఆవిష్కరించారు. కౌటాల మండలంలోని అన్ని గిరిజన గ్రామాల నాయకులు గ్రామాల్లో పర్యటించి ఆదివాసీలకు అవగాహన కల్పించారు. ఆదివాసీల రిజర్వేషన్ ను కొల్లగొట్టి ఉపాధి, ఉద్యోగాలను లంబాడాలు, సుగాలిలు అనుభవిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు స్పందించి లంబాడాలు, సుగాలీల ఎస్టీ హోదాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతీ గూడెం గ్రామం నుంచి ఆదివాసీలు భారీగా తరలివచ్చి ఆదివాసి ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కుర్మ ప్రసాద్, గంట గోపాల్, బండి బాపురావ్ మండల అధ్యక్షులు ఆత్రం సత్తయ్య, నాయిని సిద్దయ్య,బుర్స హన్మంతు యువకులు ప్రశాంత్, సుగుణాకర్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు

**- సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్**
**- మద్యం సేవించి వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదు**
**- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హెచ్చరిక**




**నిర్మల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహన తనిఖీలను మరింత కట్టుదిట్టం చేసినట్లు జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ వంటి వాహనానికి సంబంధించిన తప్పనిసరి పత్రాలు వాహనదారులు తమ వద్ద ఉంచుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ పత్రాలు లేని వాహనాలను పోలీసులు సీజ్ చేయడంతో పాటు, సంబంధిత వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. జిల్లాలో ఇటీవల చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో, మద్యం సేవించి వాహనం నడపడం తీవ్ర నేరమని, అలాంటి వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష చూపబోమని ఎస్పీ హెచ్చరించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేసి కోర్టు ద్వారా శిక్షలు, జరిమానాలు విధించబడుతాయని హెచ్చరించారు.

# పీర్లగుట్టపై కమ్యూనికేషన్ రిపీటర్ భవనం

## – పోలీసింగ్‌కు సాంకేతిక బలం – వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):** ఆధునిక పోలీసింగ్‌కు పీర్లగుట్ట కమ్యూనికేషన్ నెట్‌వర్క్ మరింత బలోపేతం చేస్తుందని, పోలీసు కమ్యూనికేషన్ నెట్‌వర్క్ బలోపేతానికి ఇది ఒక కీలకమైన ప్రాజెక్టు అని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి పీర్ల గుట్ట పై కమ్యూనికేషన్ రిపీటర్ భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో ప్రజలకు మరింత భద్రతను అందించడానికి పోలీస్ విభాగంలో ఆధునిక సదుపాయాలు అవసరమన్నారు. రూ.72 లక్షల వ్యయంతో కమ్యూనికేషన్ రిపీటర్ భవనం నిర్మాణం ప్రారంభమవడం వనపర్తికి ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ వసతి ద్వారా పోలీసులు వేగవంతంగా స్పందించి ప్రజలకు దగ్గరవుతారనీ అన్నారు. అభివృద్ధి ప్రతిచోటా కనిపించేలా ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలీసింగ్‌లో కమ్యూనికేషన్ వ్యవస్థ బలంగా ఉండటం అత్యంత అవసరం అన్నారు. తెలంగాణ పోలీసు హౌజింగ్ బోర్డు వల్ల దీనికి మరింత బలం లభిస్తోందన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు కమ్యూనికేషన్ అనేది శాంతి భద్రతల పరిరక్షణలో అత్యంత కీలకమైన విభాగమని వివరించారు. జిల్లాలోని పలు దూర ప్రాంతాలు, అటవీ ప్రాంతాలలో సిగ్నల్ సమస్యలను అధిగమించడానికి అత్యవసర పరిస్థితుల్లో కమ్యూనికేషన్ స్పష్టతను పెంచడానికి ఈ రిపీటర్ భవనం అత్యంత మద్దతునిస్తుందని తెలిపారు. అత్యాధునిక సాంకేతికతతో రూపొందిస్తున్న ఈ భవనం పూర్తి స్థాయి రేడియో కమ్యూనికేషన్ కవరేజ్ మెరుగుపరచి, పోలీసులు స్పందించే వేగాన్ని గణనీయంగా పెంచుతుందని అధికారులు పేర్కొన్నారు. తెలంగాణ పోలీసు హౌసింగ్ బోర్డు అందించిన 72 లక్షల నిధులు జిల్లా పోలీసింగ్‌కు సాంకేతికంగా బలాన్నిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు,శిక్షణ డిప్యూటీ కలెక్టర్, శ్రావ్య, మార్కెట్ కమిటీ చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సిఐ, రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్,, వనపర్తి ఎమ్మార్వో, రమేష్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ ఎఈ, అనిల్ శాస్త్రి, పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "పదోన్నతి బాధ్యతను మరింత పెంచుతుంది":జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు




**గద్వాల నవంబర్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ జి.కృష్ణయ్య ఎ.ఆర్.ఎస్సై గా పదోన్నతి పొందిన నేపథ్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ టి.శ్రీనివాసరావు ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఎస్పీ కొత్తగా పదోన్నతి పొందిన అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ కు స్టార్ తొడిగి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ఉద్యోగ జీవితం లో పదోన్నతి ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా విధుల పట్ల మరింత బాధ్యతను కూడా పెంచుతుంది.ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ,ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.వెంకటేష్,ఆర్.ఎస్సై విజయభాస్కర్ పాల్గొన్నారు.

నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రజా జ్యోతి జాతీయ దినపత్రిక సమీక్ష సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో సయ్యద్ షఫీ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ప్రజా జ్యోతి దినపత్రిక సీఈవో భిక్షా రెడ్డి గారు మరియు మహబూబ్నగర్ జిల్లా బ్యూరో సుందరాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దినపత్రికల్లో ఉన్న పలు సమస్యలను నివృత్తి చేశారు.



# ముంపు బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

## – రైతుల పంటనష్టంపై వెంటనే చర్యలు – ప్రతి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు – నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** శుక్రవారం అచ్చంపేట మండల పరిధిలోని మర్లపాడు తండా గ్రామాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ పి అమరేందర్, అధికారులతో కలిసి సందర్శించి గ్రామ ప్రజలతో సమావేశమయ్యారు. నక్కలగండి ప్రాజెక్టు ముంపు ప్రభావానికి గురయ్యే నక్కలగండి తండా, మర్లపాడు తండా, కేశ్య తండా, మన్నేవారిపల్లి గ్రామాల ప్రజలకు పునరావాసం మరియు పునర్నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రకటించారు. కాగా ముంపు ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, అక్కడి ప్రజలతో సమావేశమై వారి అవసరాలు, అభిప్రాయాలు, పునరావాసంపై ఉన్న సందేహాలను వివరంగా తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యక్ష ఆదేశాల మేరకు తాము ఈ ప్రాంతానికి వచ్చి ముంపు ప్రభావం, పునరావాస పనులు, పంట నష్టాలను పరిశీలిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ముఖ్యమని, ముఖ్యమంత్రి సూచనల ప్రకారం ప్రతి కుటుంబం, ప్రతి రైతు, ప్రతి తండాకు న్యాయం జరిగేలా యంత్రాంగం పనిచేస్తుందని గ్రామస్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,తండాల్లో నివసిస్తున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరిపి, తమ పరిధిలో చేయాల్సిన పనులను ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పూర్తిగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు.పునరావాసానికి సంబంధించిన ప్రతీ పని పారదర్శకంగా, వేగంగా జరిగేలా స్వయంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. ప్రజలు ప్రధానంగా తమ భవిష్యత్ నివాస స్థలం సౌకర్యాలతో ఉండాలని, పునరావాస చర్యలు ఆలస్యం కాకూడదని, విద్య, ఆరోగ్య, రవాణా వంటి మౌలిక వసతులు సమీపంలో ఉండాలని కోరినట్లు పేర్కొన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రతీ అర్హుడికి తప్పకుండా వర్తించే విధంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల కోరికలకు అనుగుణంగా అనువైన స్థలాన్ని ఎంపిక చేయడానికి ప్రభుత్వం అందుబాటులో ఉన్న భూములను పరిశీలిస్తోందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత ప్రాంతంలో సరిపడ ప్రభుత్వ భూమి అందుబాటులో లేకుంటే, అచ్చంపేట సమీపంలోని హాజీపూర్ వద్ద ఇప్పటికే గుర్తించిన ప్రత్యామ్నాయ భూమిలో పూర్తి స్థాయి పునరావాస కాలనీలను నిర్మించడానికి యంత్రాంగం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. ఈ పునరావాస కాలనీలు కేవలం ఇండ్ల నిర్మాణం మాత్రమే కాకుండా, నీటి సౌకర్యం, విద్యుత్, అంతర్గత రహదారులు, డ్రెయినేజ్ వ్యవస్థ, స్ట్రీట్ లైటింగ్, కమ్యూనిటీ హాల్స్ వంటి అన్ని మౌలిక వసతులతో రూపుదిద్దుకునేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇందుకోసం భూ సర్వే పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, నిర్మాణాల రూపకల్పన సిద్ధం అవుతోందని, సంబంధిత నిర్మాణ సంస్థలతో చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. పునరావాసానికి సంబంధించి మరిన్ని సదుపాయాలను కల్పించేందుకు ప్రత్యేక నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపనున్నామని చెప్పారు. పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, తాగునీటి పథకాలు వంటి సేవలను కూడా కొత్త కాలనీల్లో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే మర్లపాడు గ్రామ ప్రజలు సంక్షేమ పథకాలు అందటంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి తప్పకుండా అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. డబుల్ బెడ్రూం ఇండ్లు, ఆరోగ్య పథకాలు, రైతు బంధు, పెన్షన్లు వంటి పథకాలు ప్రతి అర్హుడికి అందేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపడతామని చెప్పారు. ముంపు ప్రాంత గ్రామాల పునరావాసం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతైన అంశమని, గ్రామస్థులకు ఎలాంటి నష్టం లేకుండా ప్రతి కుటుంబం సురక్షితమైన కొత్త ప్రాంతంలో మెరుగైన వసతులతో కొత్త జీవితం ప్రారంభించేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయని తెలిపారు. పునరావాసం పూర్తయ్యే వరకు ప్రభుత్వం ప్రజల వెంటే నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అంతకుముందు, నక్కలగండి ప్రాజెక్టు నుండి విడుదలైన నీటి ప్రవాహం మరియు ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల ప్రభావాన్ని కూడా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. పత్తి, వరి వంటి ముఖ్య పంటలు పెద్దఎత్తున తడిసి దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించి, రైతులతో మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న నష్టాల స్థాయిని సమగ్రంగా అంచనా వేసి, రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి వివరాలతో నివేదికలు పంపినట్లు కలెక్టర్ తెలిపారు. పంట నష్టం వల్ల రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునే చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. నష్టపోయిన పంటలకు పంటనష్టం పరిహారం అందేలా ప్రత్యేక నివేదికలు పంపించామని, రైతులకు తక్షణ ఉపశమనం కలిగించే చర్యలను ప్రభుత్వం త్వరగా అమలు చేస్తుందనే, వర్షాలు, వరదలతో ప్రభావితమైన ప్రతి రైతుకూ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. వ్యక్తిగత వ్యాపారాలు, చిన్న వ్యాపారాల వల్ల నష్టపోయిన వారు కూడా స్వయంగా వచ్చి తమ సమస్యలను వివరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీవో మాధవి, అచ్చంపేట తాహసిల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు ఆయా ముంపు గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఐకేపీ మహిళా సంఘం ద్వారా వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం

– ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 21:** శుక్రవారం రోజున ఐకేపి మహిళా సంఘం ద్వారా వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం ఎర్రవల్లిమండలపరిధిలోని పుటాన్ దొడ్డి గ్రామంలో ర్రవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో రైతు సంఘం సభ్యులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమములో అగ్రికల్చర్ ఆఫీసర్ జెన్నిఫర్,కోరం రైతు సంఘం అధ్యక్షుడు చిన్నయ,విఏఓ జంగం శాంతయ మహిళా సంఘం సభ్యులు హరిత, రేణుకా,మహాదేవమ్మ, రైతు సంఘం సభ్యులు పాపిరెడ్డి,దామోదర్ రెడ్డి, పుండుకుర కృష్ణ గోపాల్, పెద్ద కృష్ణ,మద్దిలేటి నరసింహ,శివన్న,మైబు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలి

– అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్





**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్వాహకులకు అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ గోపాల్పేట మండల పరిధిలోని తాడిపర్తి, పొలికపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు రైతుల ధాన్యం రిజిస్ట్రేషన్లకు సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని తెచ్చినట్లుగా రిజిస్టర్లలో నమోదు చేయాలని, తేమ శాతాన్ని కూడా ప్రతిరోజు చెక్ చేసి రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. పెండింగ్లో ఉన్న ట్యాబ్ ఎంట్రీ లను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులు తెచ్చిన ధాన్యంలో తాలు ఉంటే, క్లీనర్ల ద్వారా తొలగించిన తర్వాతే కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఆలస్యం లేకుండా ధాన్యాన్ని తరలించాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్కు ఆదేశించారు. రైస్ మిల్లు కు తరలించిన అనంతరం అక్కడ వేగంగా అన్లోడ్ చేసి ట్రక్ షీట్లు తెప్పించుకొని రైతులకు వేగంగా నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

## – నాణ్యతపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి



**మహబూబ్ నగర్ నవంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )** హన్వాడ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. కలెక్టర్ రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు ఉన్నాయా తెలుసుకున్నారు. ధాన్యం తేమ శాతం, నాణ్యతా ప్రమాణాలు స్వయంగా పరీక్షించి, నిర్ణీత తేమ, తాలు, మట్టి లేకుండా ఉన్న నాణ్యమైన ధాన్యాన్నే తప్పనిసరిగా కొనుగోలు చేయాలి అని స్పష్టంగా తెలిపారు.

**ధాన్యం నిల్వ – ట్యాబ్ ఎంట్రీ వివరాలు**

ప్రస్తుతం కేంద్రంలో 2514 బస్తాల ధాన్యం ఉండగా, వాటిలో 1566 బస్తాల ట్యాబ్ ఎంట్రీ పూర్తయిందని నిర్వాహకులు కలెక్టర్‌కు తెలిపారు. ట్యాబ్ రికార్డుల ఖచ్చితత్వం, పారదర్శకత పై కలెక్టర్ ప్రత్యేకంగా విచారణ చేశారు.రవాణా బాధ్యత పూర్తిగా కేంద్రానిదేకలెక్టర్ మాట్లాడుతూ "రైతులు మిల్లులకు వెళ్ళాల్సిన అవసరం లేదు. తూకం పూర్తైన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించడం బాధ్యతగా కేంద్రం నిర్వాహకులు చూసుకోవాలి" అని స్పష్టం చేశారు. రవాణా విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని తెలిపారు.

**ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్ పరిశీలన** ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్లు వినియోగంలో ఉన్నాయా.? అని కలెక్టర్ అడిగారు. కేంద్ర ఇంచార్జి క్లీనర్‌కు స్వల్ప రిపేరింగ్ అవసరం ఉందని చెప్పడంతో, కలెక్టర్ తక్షణమే పరిశీలించి మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్‌డీవో నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత కల్పించాలి



**మహబూబ్ నగర్ నవంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )** హన్వాడ మండలంలోని నాయినోనిపల్లి గ్రామం వరి కొనుగోలు కేంద్రాన్ని అధికారులు శుక్రవారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే ప్రతి రైతు ధాన్యాన్ని తూర్పార పడి, తూకం ఖచ్చితంగా వేశాక వెంటనే రైతు అకౌంట్ వివరాలను ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలి, డబ్బులు ఆలస్యం లేకుండా ఆన్లైన్లో వారి ఖాతాల్లో జమయ్యేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఏపీఎంలు, సీసీలు, సీఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ అదే రోజు ఏపీఎంలు, సీసీలు మరియు సీఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ కూడా నిర్వహించారు. వరి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు సరైన సమాచారం, మార్గదర్శకాలు ఇవ్వాలని అధికారులు సూచించారు. రైతుల నుంచి తీసుకునే ధాన్యాన్ని తూర్పార పడి, నాణ్యతను పరిశీలించి, అకౌంట్ వివరాల ట్యాబ్ ఎంట్రీలను అదే రోజున అప్డేట్ చేయాలి, తద్వారా రైతులకు చెల్లింపులు త్వరితగతిన చేరేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. వరి కొనుగోలు కేంద్రాలన్నింటిలో కూడా పారదర్శకత, సమయపాలన మరియు నాణ్యత నియంత్రణపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఈ సమావేశంలో స్పష్టం చేశారు.

# మఖ్తల్‌లో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మఖ్తల్ మత్స్య సహకార సంఘం భవనంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మత్స్యకారులతో కలసి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ కేక్ కట్ చేసి ప్రపంచ మత్స్యకార దినోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మన ప్రాంతానికి చెందిన వ్యక్తి మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మత్స్యశాఖ మంత్రిగా ఉండటం వల్ల మత్స్యకారుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని, రాబోయే రోజుల్లో మంత్రిగారి సహకారంతో మఖ్తల్ మత్స్య సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మంత్రి వాకిటి శ్రీహరి కృషి వల్ల రాష్ట్రంలో మత్స్యకారులు చేపల పెంపకంలో ముందడుగులో ఉన్నారన్నారు. సంఘం అభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలకు పట్టణంలోని ముదిరాజ్ లు మత్స్యకారులు, యువకులు భారీ సంఖ్యలో తరలిరావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కోళ్ల వెంకటేష్,ఉపాధ్యక్షుడు వాకిటి శ్యామ్ కుమార్,వల్లంపల్లి లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి సి.చంద్రశేఖర్,అంజయ్య ఆచారి, తిరుపతి నరసింహులు,కట్ట వెంకటేశ్, కావలి అశోక్ మేస్త్రి, తిరుపతి కిష్టప్ప,కావలి అంజి, అంజి, కల్లూరి గోవర్ధన్, పృథ్వి,రాజు మఖ్తల్ మత్స్య సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గాడి పెల్లి ఉప్పలయ్య ఇంటిపై కప్పు కోసం రేకుల పంపిణీ

### - పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి నవంబర్ 21 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారము గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన గాడిపెల్లి ఉప్పలయ్య తన వినతి మేరకు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11,000 రూపాయలు విలువ కల 4 రేకులను ఇంటి పై కప్పు కోసం తన ప్రతినిధుల ద్వారా అందజేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. శుక్రవారం రేకులను వారికి అందించిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు బొమ్మినేని సురేందర్ రెడ్డి, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి, గబ్బేట కొమురయ్య, గబ్బేట యాకయ్య, గాడిపెల్లి రాములు, బోయిని యాకయ్య, చిర్ర దర్గయ్య పాల్గొన్నారు.

## జ్యోతి ప్రజ్వలనతో వేడుకలు ప్రారంభం

- విద్య వ్యక్తిగత అభివృద్ధికి దోహదపడుతుంది
- జానపద గిరిజన విజ్ఞాన పీఠం పిఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న
- జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో నూతన విద్యార్థులకు స్వాగతవేడుక





**హనుమకొండ 21 నవంబర్ (ప్రజాజ్యోతి) :** విద్య వ్యక్తిగత అభివృద్ధికి దోహదపడుతుందని, ప్రతిభను, సృజనాత్మకతను వెలికితీస్తుందని జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న అన్నారు. వరంగల్ హంటర్రోడ్లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో శుక్రవారం ఎం.ఏ తెలుగు కోర్సు నూతన విద్యార్థులకు స్వాగత వేడుక ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతి అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు.

పీఠం విద్యార్థిని రేలా రేలా శాలిని స్వాగతం పాటతో అలరించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు కళలలో రాణించాలని, అర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమని తాము పరిచయం చేసుకున్నారు. అనంతరం విద్యార్థులు తమ ఆట పాటలతో అలరించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అమేర్ అలీఖాన్, పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ బాసాని సురేష్ , డాక్టర్ చూరేపల్లి రవి కుమార్, అబ్బు గోపాల్ రెడ్డి, డాక్టర్ సునీత, టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా నతీష్, డిటిపి ఆపరేటర్ పరావస్తు విజయలక్ష్మి, బుక్ బేరర్ సునంద, సిబ్బంది. ఆంజనేయులు, ఆశోక్, సులోచన, పరిశోధకులు సోనబోయిన సతీష్, శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతగట్టు పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ పండ్లు, బిస్కెట్లు పంపిణీ



**హసన్పర్తి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ రోజు చింతగట్టు బాలికల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ హనుమకొండ చైర్మన్ తెరాల రమేశ్‌బాబు మాట్లాడుతూః పిల్లలకు మౌలిక అవసరాల కల్పనలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుండి సేవలందిస్తుందని వెల్లడించారు. క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఎన్నో పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన వస్తువులు అందజేస్తున్నామని, చింతగట్టు బాలికల పాఠశాలలో విద్యార్థులకు కూర్చునేందుకు బెంచీలు, క్రీడా దుస్తులు, నోట్లు వంటి అవసరాలను కూడా దాతల సహాయంతో త్వరలోనే అందించే చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సబిత, సృజన, సహాయకురాలు సత్యవతి పాల్గొన్నారు.

## విధి నిర్వహణతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనపరచాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 21, (ప్రజాజ్యోతి) :** శాంతి భద్రతల పరిరక్షణకై నిరంతరం శ్రమించే పోలీసులు తమ వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ మెడికోవర్ హాస్పటల్ సహకారంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. నిరంతరం విధి నిర్వహణకై అంకితమైన పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరంలో కార్డియాలజిస్ట్ ఆర్థోపెడిక్, గైనకాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్, ఫిజిషియన్, న్యూరాలజిస్ట్ గాస్ట్రో ఎంటరాలజిస్ట్ విభాగాలకు చెందిన వైద్య నిపుణులచే ఈ శిబిరానికి తరలి వచ్చిన పోలీసులు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు చేపట్టడంతో పాటు వైద్యుల సూచనల మేరకు అవసరమైన వారికి బి ఎండి టెస్ట్ (బోన్ మినరల్ డెన్సిటీ), లిపిడ్ (ప్రొఫైల్), ఈసీజీ (ఎలక్ట్రోకార్డియోగ్రామ్) లాంటి వైద్య నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు ఆరోగ్యంగా వున్నప్పుడే సమాజానికి మెరుగైన సేవలు అందించగలరని, ఆరోగ్య పరిరక్షణ కోసం పోలీసులు ఆరోగ్య పరీక్షలకై సమయాన్ని కేటాయించాలని. రెండు రోజుల పాటు నిర్వహించబడే ఈ శిబిరాన్ని పోలీసులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని. ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన మెడికోవర్ యాజమాన్యంతో పాటు ఇందులో పాల్గొన్న వైద్య నిపుణులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలియచేశారు.



ఈ సందర్భంగా హన్మకొండ సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ నుండి సుమారు 5 లక్షల విలువైన మందులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, బాల స్వామితో పాటు వైద్య ఆరోగ్య అధికారి అప్పయ్య, ఆర్.ఐలు, మెడికవర్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిస్నీల్యాండ్ విద్యార్థులకు చెకుముకి పోటీల్లో ప్రథమ స్థానం



**దామెర, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :** డిస్నీల్యాండ్ విద్యార్థులకు చెకుముకి పోటీల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. దామెర మండల స్థాయిలో శుక్రవారం రోజున డిస్నీల్యాండ్ ఉన్నత పాఠశాలలో దామెర మండలం విద్యాధికారి రాజేష్ ఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక వారు చెకుముకి టాలెంట్ పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ పోటీ పరీక్షలలో దామెర మండలంలోని 12 ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ టాలెంట్ పరీక్షలలో డిస్నీల్యాండ్ విద్యార్థులు సుంకరి ప్రణోజ్ కుమార్ పదవ తరగతి, మాలోతు నితిన్ 9వ తరగతి మరియు కురాట్కర్ శివరామకృష్ణ 8వ తరగతి విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం దయ్యాల మల్లయ్య,దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీనివాసం, బి.శోభా రాణి, డి.రాకేష్ భాను, దినేష్ చందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ చెకుముకి టాలెంట్ పరీక్షల నిర్వహణ కార్యక్రమానికి డాక్టర్ రాములు రిటైర్డ్ ప్రొఫెసర్ కాకతీయ యూనివర్సిటీ, సి.వి.రామారావు ఎన్.ఐ.టి రిటైర్డ్ ప్రొఫెసర్, గెజిటెడ్ హెచ్.ఎం. రమేష్ కోగిల్వాయి పాల్గొని విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన మూఢ నమ్మకాలపై తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. డిస్నీల్యాండ్ విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించడంతో ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అభినందనలు తెలియ చేశారు.

## కొత్తపల్లి గోరిలో ఘనంగా మత్స్యకారుల దినోత్సవం

**కొత్తపల్లి గోరి నవంబర్ 21 ప్రజాజ్యోతి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కొత్తపల్లి గోరి లో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నరెడ్ల. కుమారస్వామి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరెడ్ల. కుమారస్వామి మాట్లాడుతూ... ముదిరాజ్‌లను బీసీ గ్రూప్ "డి" నుంచి బీసీ గ్రూప్ "ఏ"కి మార్చాలని మనతరం ముగిసింది వచ్చే తరానికైనా వారది కడదామని ఇప్పుడు ఆలస్యానికి చోటు లేదు.మన తరాలు ఎదుర్కొన్న బాధలు, అన్యాయం, అవకాశాల కొరత..ఇవన్నీ ఇక్కడితో పూర్తి కావాలి..వచ్చే తరానికి మనమే వారధి కడదాం ..ఇప్పటిదాకా ఎవరైనా ఇస్తారేమో అని ఎదురు చూశాం ..ఆ చూసే రోజులు పోయాయి.. ఎదురుకాలం మనమే రాద్దాం.. దారిని మనమే వేద్దాం...ముదిరాజుల ఐక్యతే మన బలం. మన హక్కులు, మన గౌరవం, మన వర్గీకరణ.. ఇవి మనకు వరంగా లేవు, హక్కులుగా



రావాలి.పార్టీలు మారినా మన లక్ష్యం మారకూడదు..నాయకులు మారినా మన పోరాటం ఆగదు.ఇక్కడి నుంచి ప్రతి అడుగు స్పష్టంగా ఉండాలి. ముదిరాజ్ ల బీసీ ఏ వర్గీకరణ కోసం,మన యువతకి అవకాశాల కోసం,మన జాతి భవిష్యత్తు కోసం, ఎవరూ నిలువలేని బలంతో ముందుకు సాగుదాం .మన తరం ముగిసింది.. ఇప్పుడు మార్పు మన చేతుల్లో ఉంది.వచ్చే తరానికి వెలుగు చూపే దారి మనమే కడదాం %లల% మనమే నడిపిద్దాం.. అని నరెడ్ల. కుమార్ ముదిరాజ్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ మహాసభ కొత్తపల్లి గోరి మండల అధ్యక్షులు బమ్మ. తిరుపతి.. జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు నిమ్మల. రాజు, జిల్లా నాయకులు నిమ్మల. శంకర్, మండల కార్యదర్శి పుట్ట. రాంబాబు, మత్స్య శాఖ ప్రధాన కార్యదర్శి కట్ల. కోటి, డైరెక్టర్ దొంతుల.గోపాల్,పెద్దలు నిమ్మల. వెంకట్రాములు,పల్లెబోయిన నవీన్ వనం.ఆశాలు, పుట్ట.రవి, సాదు. అశోక్,కట్ల. తిరుపతి, యువజననాయకులు పుట్ట. రమేష్, దొంతుల. నరేష్, కట్ల. నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ప్రజలను నయవంచన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### - ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు




**ఎల్కతుర్తి నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించడం ఇది బీసీ ప్రజలను నయవంచన చేసే కుట్రలో భాగమేనని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ చట్టం సాధించడా నికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేయ కుండా బీసీ ప్రజలను మోసం చేస్తుందన్నారు రాష్ట్ర అఖిలపక్ష నాయకులతో కేంద్రంపై ఒత్తిడి తేలేక పోతున్నారు డిసెంబర్ నెలలో జరగబోయే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో మన రాష్ట్రం లోని అన్ని పార్టీల ఎంపీలు మరియు కేంద్రంలోని ఇండియా కూటమి ఎంపీలంతా కలిసి పార్ల మెంటులో పోరాటం చేసి బిసి రిజర్వేషన్స్ పెంపుదలకై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సాధించడానికి మార్గం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం దీనిపై దృష్టి పెట్టకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించడం ఇది బీసీ ప్రజలను మోసం చేయడమేనని అన్నారు ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులందరూ పార్లమెంటు వేదికగా చిత్తశుద్ధితో పోరాటం చేసి కేంద్రం మెడలు వంచి 42 శాతం బీసీ రిజర్వేషన్స్ సాధించి రాజ్యాంగ రక్షణకై తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి ఆ తదుపరి పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

## స్వాతంత్ర్య సంగ్రామ రణనినాధం వందేమాతరం

- దేశభక్తులకు తారక మంత్రం వందేమాతరం
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్





**రాయపర్తి,నవంబర్ 21 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో శుక్రవారం వందేమాతర గీతానికి 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా బారి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ పాల్గొని మాట్లాడుతూ బ్రిటీష్ తెల్లదొరల చేతిలో భంధీ అయిన భరతమాత విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో ధేశ భక్తులకు తారక మంత్రం లాగా పనిచేసిన వందేమాత రం గీతం 150ఏళ్ళు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకునీ రాయపర్తి మండలంలో బీజేపీ రాయపర్తి మండల పార్టీ అధ్యక్షుడు నూనె అనిల్ ఆద్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద విద్యార్థులతో మానవహారం చేపట్టి ప్రజలతో కలిసి సామూహికంగా వందేమాతరం గీతం ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంకీంచంద్ర ఛటర్జీ చేతిలో పురుడోసుకున్న వందేమాతరం లక్షలాదిమంది ధేశ భక్తులకు తారక మంత్రం లాగా పనిచేసి స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో ముందుండి పోరాడే విధంగా స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు. లక్షలాది మంది యువత ధేశ మాత విముక్తి కోసం తమ తన్,మన్,ధన్ సర్వస్వాన్ని త్యాగం చేయడానికి వందేమాతర గేయం ప్రేరణ కల్పించింది అని తెలిపారు. భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో మహానుభావులు వందేమాతరం స్ఫూర్తితో దేశభక్తిని అణువణువునా నింపుకొని భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం తెగించి కొట్లాడి అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారని,ఇంతటి స్ఫూర్తి వంత మైన రణనినాదం వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అందరిలో మరొక సారి దేశభక్తి ని పురిగొల్పే విధంగా ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని,ఈధేశంలో నివసిస్తున్న ప్రజలుగా మన యొక్క స్ఫూర్తి గీతం, జాతీయ గీతం అయిన వందేమాతరం గీతం ప్రతీ ఒక్కరూ విధిగా ఆలపించి స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో ధేశ మాత విముక్తి కోసం బలిదానాలు చేసుకున్న అమరవీరులకు నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎనగందుల శ్రవన్, బీజేవైఎం జిల్లా నాయకులు పెండ్యాల గణేష,మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల అనిల్ , మండలం ఉపాధ్యక్షులు చిర్ర నాగరాజు,మండల కార్యదర్శి కొంగ అశోక్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గారె అశోక్, ఎస్టీ మోర్చా మండల నాయకులు సోడియా సురేష్ నాయక్,బీజేవైఎం మండల కార్యదర్శి జక్కుల సందీప్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి..

### - ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దు

### - వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు





**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వెంకటాపూర్ తహశీల్దార్ గిరిబాబు అన్నారు. శుక్రవారం తహశీల్దార్ గిరిబాబు ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామ శివారు చెంచుకాలనీలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గిరిబాబు ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించడంతోపాటు విద్యార్థుల తరగతి గదులను సందర్శించి ఉపాధ్యా యుల పనితీరును పరిశీలించారు. అనంతరం వంట చేస్తున్న ప్రదేశానికి వెళ్లి వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడి గది వద్దకు వెళ్లి విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ బొమ్మల రమేష్, గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## విద్యార్థుల విజ్ఞాన వికాసానికి చెకుముకి గీటురాయి

### మండల విద్యాశాఖాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్



**నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల విజ్ఞాన వికాసానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ గీటురాయిగా నిలుస్తుందని మండల విద్యాశాఖాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రాయపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలను ఆవిష్కరించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని, తార్కిక ఆలోచనను పెంపొందించడానికి జనవిజ్ఞాన వేదిక అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. సమాజంలో నెలకొని ఉన్న మూఢ విశ్వాసాలను పారద్రోలి శాస్త్రీయ అవగాహన పెంపొందించడంలో జనవిజ్ఞాన వేదిక చురుకైన పాత్ర పోషిస్తుందన్నారు. అనంతరం డి.సి.ఇ.బి సెక్రటరీ గారె కృష్ణమూర్తి మాట్లాడుతూ చెకుముకి పరీక్ష విద్యార్థుల్లో శాస్త్రీయ, తార్కిక ఆలోచనను, సత్యాసత్య విచక్షణ పెంపొందించడానికి, విద్యార్థుల్లోని అంతర్గత నైపుణ్యాలను వెలికితీయడానికి దోహదపడుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ గుండు కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రయోగ, పరిశీలనా నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా సైన్స్ పట్ల ఆసక్తి ఏర్పడుతుందని తద్వారా తమ పరిసరాలలో జరుగుతున్న విషయాలను సరైన రీతిలో అర్థం చేసుకోవడానికి, తదనుగుణంగా స్పందించడానికి దోహద పడుతుందని తెలియ జేశారు. అనంతరం పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థు లను అభినందించారు. ప్రశంసా పత్రాలనుఅందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లేశం, సూర్యప్రకాష్, సంతోష్, శ్రీనాథ్, సుధాకరాచారి, లలిత తదితరులు పాల్గొన్నారు.



## అజాత శత్రువు ఓరుగంటి సత్యనారాయణ: సర్వోత్తమ్ రెడ్డి

### ఘనంగా తెలంగాణ ఉద్యమకారుడు వర్ధంతి

**తుంగతుర్తి, నవంబర్ 21,(ప్రజా జ్యోతి):**
తెలంగాణ ఉద్యమకారుడు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఓరుగంటి సత్యనారాయణ అజాత శత్రువు అని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం తుంగతుర్తిలో నిర్వహించిన సత్యనారాయణ ప్రథమ వర్ధంతిలో పాల్గొని మాట్లాడారు. నిరుపేదలకి ఆర్థిక సాయం,




విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, ఆసరా లేని వృద్ధులకు అండగా నిలవడం వంటి అనేక సేవా కార్యక్రమాల్లో ముందుండి నడిచిన మహోన్నత వ్యక్తి సత్యనారాయణ అని కొనియాడారు. సమాజ హితం కోసం జీవితాంతం సేవ చేసిన వ్యక్తి సత్యనారాయణ అని అన్నారు. ఆయన సేవా భావం అందరికీ ఆదర్శం అని,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. నివాళులర్పించిన వారిలో తుంగతుర్తి తాహాసిల్దార్ దయానందం, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్, చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు,దాయం ఝాన్సీ రాజిరెడ్డి, అశోక్ యాదవ్, దాసరి శ్రీను, కొండ రాజు, మంగళపల్లి నాగరాజు, తెలంగాణ ఉద్యమకారులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ

**అనంతగిరి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):**
తెలంగాణా శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ



స్వాములకు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ నలభైఆరవ (46) రోజు సుమారుగా 190 మందికి పైగా స్వాములు బిక్ష స్వీకరించినారు. శుక్రవారం అన్నదాతలుగా ఖమ్మం వాస్తవ్యులు వనం వెంకట అప్పారావు వారి మనువరాలు ద్వైత జన్మదిన సందర్బంగా మరియు కొండపల్లి రామానుజ రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు కొండపల్లి శ్రీవత్సవ్ యుస్ ఏ వాస్తవ్యులు వ్యవహరించినారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామి, సంగబోయిన అంతయ్య,ఈదుల యాదగిరి , పి.నరసింహా రావు, గాదం శ్రీను, కొమెర వెంకన్న తదితర స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**ఆలేరు నవంబర్ 21( ప్రజాజ్యోతి):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో తొమ్మిదో వార్డుకు చెందిన కిష్టపరి సాసమ్మ కు సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం ఆలేరు కాంగ్రెస్



పార్టీ పట్టణ అధ్యక్షులు ఎజాస్ అందజేశారు. అదేవిధంగా ఇటీవల మృతి చెందిన రాపోల ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల లోకేష్, జూకంటి సంపత్, ఆలేటి పాండు, సుధాకర్, రామస్వామి, భాస్కర్, శ్రీధర్ ,రాము, మోత వెంకటేష్, సురేష్ ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేలుడు బాధితునికి రాజీవ్ స్మారక ట్రస్ట్ అండ

**చౌటుప్పల్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి ):**
వెల్డింగ్ గ్యాస్ పేలుడు ఘటనలో గాయపడిన చౌటుప్పల్ పట్టణానికి చెందిన ఎండి హమీద్‌ను రాజీవ్ స్మారక ట్రస్ట్ సభ్యులు శుక్రవారం పరామర్శించారు. బాధితుడి చికిత్స నిమిత్తం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎంఏ ఖయ్యూం, సభ్యులు నల్ల నరసింహ, మాజీ కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్, షాదీ ఖానా చైర్మన్ షేక్ కరీం, కాంగ్రెస్ నాయకులు జానీ బాబు, ఎజాస్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# గాజీనగర్‌లో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

**కొండమల్లెపల్లి, నవంబర్ 21(ప్రజాజ్యోతి):**
గాజీనగర్ తండాలో రూ. 3.50 కోట్లు వ్యయంతో నిర్మించబోయే 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శుక్రవారం భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ రైతులకు నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా కల్పించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గాజీనగర్ ప్రాంతంలో ఉన్న లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఈ సబ్‌స్టేషన్ ఉపయోగపడుతుందని చెప్పారు. గత ఏడాది దేవరకొండ నియోజకవర్గానికి 7 కొత్త సబ్‌స్టేషన్లు మంజూరు చేయించామని, పోగిళ్ళ, మేడారం, గాజీనగర్ స్టేషన్ పనులను వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే దేవరకొండ నుండి గాజీనగర్ డబుల్ రోడ్,గాజీనగర్ నుండి షాకవెల్లి మట్టిరోడ్డు,గాజీనగర్ నుండి మల్లేపల్లి రోడ్డుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ సదుపాయాల విస్తరణలో భాగంగా గాజీనగర్‌లో సీసీ వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పెండ్లిపాకల ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతంలోని 40 కుటుంబాలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజ్‌లో పునరావాసం కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఈ, డీఈ విద్యాసాగర్, ఏడి సైదులు, ఏఈ లక్కిదాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి,టీపీసీసీ సభ్యులు రైతు సహకార సంఘం చేర్మెన్ డాక్టర్ వేణుదర్ రెడ్డి, మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మాజీ ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి, నాయకులు సిరాజ్ ఖాన్, ఉట్కూరి వేమన్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, మేకల శ్రీనివాసులు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## పెండ్లిపాకల చెరువులో చేపపిల్లల విడుదల

**దేవరకొండ, నవంబర్ 21, (ప్రజాజ్యోతి):**
ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కొండమల్లెపల్లి మండలం పెండ్లిపాకల గ్రామంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపపిల్లల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ గారు ముఖ్య అతిథిగా హాజరై గంగా పూజ చేసి చెరువులో చేపపిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెండ్లిపాకల చెరువులో మొత్తం 9 లక్షల చేపపిల్లలను విడదల చేసినట్లు తెలిపారు. మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, చేపల సంపదను పెంపొందించే దిశగా పలు పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే నియోజకవర్గంలోని చెరువులందులో 1 కోటి 30 లక్షల చేపపిల్లలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. పెండ్లిపాకల చెరువు రొయ్యల పెంపకానికి అనువైనదై ఉండడంతో ఈ ఏడాది రొయ్య పిల్లలనూ విడుదల చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారులకు వలలు, పడవలు, వాహనాల అందుబాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రాంతీయ మత్స్యకారుల కోసం చేపల మార్కెట్‌ను త్వరలో నిర్మించనున్నట్లు తెలిపారు.
అభివృద్ధి పనుల విషయానికి వస్తే మూడు సంవత్సరాల్లో ఎస్ ఎల్ బి సి పనులు



పూర్తి చేస్తామని తెలిపారు. 650 కోట్ల వ్యయంతో పెండ్లిపాకల ప్రాజెక్టు పునరుద్ధరణ చేపట్టనున్నట్లు, భూములు కోల్పోయే రైతులకు పరిహారం త్వరితగతిన చెల్లిస్తామని, నిరాశ్రీతులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద పునరావాసం కల్పించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏడి రాజారాం, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, టీపీసీసీ సభ్యులు డా. వేణుదర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి, వేమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఎదుగుదలకు ప్రతిభా పాటవ పరీక్షలే కీలకం

### మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్

మెమొంటోళ్లను అందుకుంటున్న గ్రీన్ పాఠశాల విద్యార్థులు

**హుజూర్ నగర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి):**
విద్యార్థులకుచదువుతోపాటు వారి ఎదుగుదలకు ప్రతిభాపాటవ పరీక్షలు కూడా కీలకమేనని మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హుజూర్ నగర్ నందు జన విజ్ఞాన వేదిక సూర్యాపేట జిల్లా వారి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి ప్రతిభాపాటవ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ పాల్గొని మాట్లాడారు . విద్యార్థులు ఈ వయసులోనే మంచి ఆలోచన దృక్పథాన్ని కలిగి




ఉండాలని, శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించుకోవాలని తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక సమాజం పట్ల చేస్తున్నటు వంటి కృషిని అభినందించారు. మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాల తెలుగు మీడియం విభాగంలో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హుజూర్ నగర్, ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ మీడియం విభాగంలో ప్రథమ బహుమతి జడ్పీహెచ్ఎస్ అమరవరం ద్వితీయ బహుమతి బాలికోన్నత పాఠశాల హుజూర్ నగర్ ప్రైవేటు పాఠశాలల విభాగంలో ప్రథమ బహుమతి గ్రీన్ వుడ్ పాఠశాల ద్వితీయ బహుమతి శ్రీ చైతన్య పాఠశాల రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ బహుమతి మైనారిటీ గురుకుల పాఠశాల ద్వితీయ బహుమతి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు సాధించారు. మండల స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులకు మేమేంటోలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దాడి నర్సిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, ఉపాధ్యాయులు జే ప్రసాద్, కే శేషగిరి, ఆర్ అన్వేష్, ఎస్ వెంకటయ్య యాదగిరి, నర్సయ్య, అత్తి వెంకటేశ్వర్లు, నెహ్రూ నాయక్, రామకృష్ణ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

**చౌటుప్పల్, నవంబర్ 21 ( ప్రజా జ్యోతి ) :**
చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం మాలాధారణ వేసుకున్న అయ్యప్ప భక్తులకు బీమిడి ప్రదీప్ జీ - ప్రణతి దంపతులు వారి కుమారుడు అభినవ కార్తికేయ, కూతురు హరిణి బాయి, అమ్మ నర్సమ్మ కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ చేశారు.

## గుండ్లగూడెం రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలి

### బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు అశోక్

**ఆలేరు నవంబర్ 21 (ప్రజా జ్యోతి):**
గుండ్ల గూడెం రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.
గుండ్లగూడెం రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలని బిజెపి ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి అధ్యక్షతన శుక్రవారం గుండ్ల గూడెం గేటు వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్ల గూడెం శివ లాల్ తండా పటేల్ గూడెం శ్రీనివాసపురం గ్రామాల్లో దాదాపు 8వేల మంది ప్రజలు ఉన్నారు. విద్య వైద్యం విద్య ఉద్యోగం ఉద్యోగం ఇతర అవసరాల కోసం వందల మంది ఈ గేటు ద్వారా ప్రయాణం చేస్తున్నారు.
గేటు ప్రతి పది నిమిషాలకు ఒకసారి గేటు పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్ కి వెళ్లేవారు గేటు పడడంతో ఇప్పటికే చాలామంది మృతి చెందారు. రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతో




జాప్యం జరుగుతుంది. స్థానిక ఎమ్మెల్యే ఎంపీలు చొరవ చూపి తొందరగా అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. గుండ్లగూడెం బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి , విజయ్ శేఖర్ తదితరులు రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కమిటీ కారి కృష్ణ ,పట్టణ అధ్యక్షుడు నందగంగేష్ ,జిల్లా కౌన్సిల్ నెంబర్ వద్దేమాన్ నరేందర్ ,ప్రధాన కార్యదర్శిలు శేషత్వం అమరేందర్ సుంకర సృజన్ ,ఏలగల వెంకటేష్ ,తునికి దశరథ ,కంతుల శంకర్ ,బూత్ అధ్యక్షులు మైదం రాంప్రసాద్, గాద వాసు, నవీన్ కార్యదర్శిలు కట్ట అమరేందర్ రెడ్డి బైరి మహేందర్ గౌడ్ నాయకులు వడ్డేపల్లి కిషన్ ,కోల నరేష్ ,గిరిపోయిన పరుశు రాములు, నరసింహారెడ్డి ,పూల హనుమంతు, జాలపు రాజిరెడ్డి ,కళ్లెపు మధు , వెంకటేష్ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమానికి ఊపిరిలూదిన మహోన్నత చరిత్ర సిపిఐది

**భారత గడ్డపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 ఏళ్ల ప్రస్థానం**

**డిసెంబర్ 26న,ఖమ్మంలో 100 ఏళ్ల ముగింపు ఉత్సవాలు**

**లక్షలాది మందితో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి**

**సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**అనంతగిరి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి):**
పేదల పక్షాన నిరంతరం పోరాడేది భారత కమ్యూనిస్ట్ పార్టీ మాత్రమేనని సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెల్లికంటి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 1925 డిసెంబర్ 26న,ఆవిర్భవించి నేటికీ భారత గడ్డపై 100 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 26 న,ఖమ్మంలో లక్షలాది మందితో జరిగే సిపిఐ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని సత్యం శ్రేణులకు పిలుపునిచ్చారు. సీపీఐ వందేళ్ల చరిత్రను ప్రజానీకానికి చాటెందుకు,100 ఏళ్ల ముగింపు సభ విజయవంతానికి ఈనెల 15 న,గద్వాల్ లో ప్రారంబమైన బస్సు జాత శుక్రవారం అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు జాతాకు డప్పులు, బాణాసంచారతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో భారీ బైక్ ర్యాలీతో స్థూపం వద్ద అమరులకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొట్టమొదటగా గర్జించిన పార్టీ సీపీఐ అన్నారు. 100 ఏళ్ల ఉత్సవాల సందర్భంగా పార్టీ ఆవిర్భవించిన కాన్పూర్ లో గత సంవత్సరం 26 న ప్రారంభమై దేశ వ్యాప్తంగా ఉత్సవాలు ఉత్సహంగా జరుగుతున్నాయని అన్నారు. బ్రిటిష్ వారి నుండి దేశ విముక్తి కి రాజీలేని పోరాటాలు చేస్తున్నందునే ఆనాడు పార్టీపై నిషేధం విధించారాని అన్నారు. ఎన్ని నిర్బంధాలు చేసిన జైలలో పెట్టిన అలుపెరగకుండా కార్మిక విద్యార్థి యువజన రైతు మహిళా ప్రజా సంఘాల నిర్మించి వ్యక్తచాకిరి విముక్తి కొరకు కార్మికులు కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి రాజీలేని పోరాటాలు సిపిఐ నిర్వహించిందని ఆయన అన్నారు . పోరాటాల ద్వారా దేశంలో అనేక కార్మిక సంక్షేమ చట్టాలను సాధించింది కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. .సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ,జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస్ ,నారాయణరెడ్డి, మండవ వెంకటేశ్వర్లు, ఎస్కే సాయి బల్లి ,ఎస్కే లతీఫ్, రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన, మండల కార్యదర్శి రవి ,సహాయ కార్యదర్శి లాలు, యువజన సంఘం అధ్యక్షులు మండలం దేగ వీరయ్య ,రైతు సంఘం నాయకులు నాగేశ్వరరావు, నాగభద్రం, శాఖ కార్యదర్శి వీరబాబు ,మండల కౌన్సిల్ సభ్యులు పార్టీ సభ్యులు మహిళా కామ్రేడ్స్ పాల్గొన్నారు .



# ఆరోగ్యమే మహాభాగ్యంగా వైద్య శిబిరం

- మెరుగైన వైద్య సేవలను అందించే దిశగా వైద్య శిబిరం నిర్వహణ
- లయన్స్ క్లబ్ రామాయంపేట స్నేహబంధం వారి సౌజన్యంతో
- ప్రజా ఆరోగ్యానికై ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి హాజరుకాని గ్రామ కార్యదర్శి లక్ష్మీ



**భిక్కనూరు నవంబర్ 21 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో బిజెపి శాఖ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త దామోదర్ రావు సామాజిక దృక్పథంతో పేద,మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో వైద్య సదుపాయాలు అందిస్తూ.. నిస్వార్థమైన మరియు ఆరోగ్యవంతమైన ప్రజాసేవను చేస్తూ..శుక్రవారం రోజు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్నవారికి మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో 320 మందికి షుగర్, బీపీ టెస్ట్ లు చేయడం జరిగింది. 61 మందికి ఆపరేషన్ మరియు పరీక్షలు అవసరం ఉండడంతో వీరిని మెడిసిటీ హాస్పిటల్ కి తరలించి ఉచిత ఆపరేషన్లు మరియు పరీక్షలు చేయడం జరుగుతుంది అని వైద్యాధికారులు ఉషా, వర్షితరెడ్డి, అభ్యుదయ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మెట్టు స్వామి, మండల ఇన్చార్జి శ్రీధర్ రెడ్డి,మండల కార్యదర్శి అధ్వెల్లి తిరుమలేష్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు యాదగిరి గౌడ్, మండల ఓబీసీ అధ్యక్షుడు చిన్నోళ్ల శంకర్, స్వామి, రాజు, లక్ష్మణ్, శ్రీను, రమేష్ మరియు వైద్య సిబ్బంది గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని విజయవంత చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వికలాంగులకు సొంత నిధులతో ఉచిత ట్రై సైకిళ్ల పంపిణీ చేసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి రూరల్ నవంబర్ 21 ప్రజా జ్యోతి** కామారెడ్డి పట్టణంలోని కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో వికలాంగులకు చంద్రన్న భరోసా ఉచిత ట్రై సైకిల్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఇస్రోజి వాడి గ్రామానికి చెందిన, కడారి లింగం, కామారెడ్డి హరిజనవాడకు చెందిన రాజు వీర్ సింగ్,36 వార్డ్ కి చెందిన కుమ్మరి సుమలత, వికలాంగులకు పంపిణీ చేయడం జరిగింది,గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో,మాజీ మున్సిపల్ చైర్మన్,మామిళ్ళ అంజయ్య, గౌరవ నవీన్ చిట్యాల ప్రణీత్ నిమ్మ విజయ్ రెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్లు, ఊర్దొండ రవి, జూలూరి సుధాకర్, చాట్ల వంశీ, పంపరి శ్రీనివాస్,పిడుగు మమత మాదని శంకర్ బిక్కనూరు శ్రీనివాస్ షేక్ అజీత్ స్వర్ణలత సాయిబాబా, మదన్ శంకర్ రావు,గడ్డమీది మహేష్, మామిల్ల రమేష్, సబ్బాని హరికృష్ణ, రంగ రమేష్, నవీన్, యూత్ నాయకులు, ఇమ్రాన్, బల్ల శ్రీనివాస్, కిరణ్, నర్సుల మహేష్, మున్నా, శశి, గౌస్, శ్రీకాంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మార్గదర్శకులుగా ఉపాధ్యాయులు: ఎంఈఓ

- విద్యార్థుల భవితకు పునాది ఉపాధ్యాయులు
- ప్రభుత్వ పాఠశాలలో ప్రాచీన గ్రంథాలయాలతో సమానం





**భిక్కనూరు నవంబర్ 21 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు నవంబర్ నెల కు సంబంధించి కాంప్లెక్స్ సమావేశం బిక్కనూరు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు శుక్రవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద మల్లారెడ్డి లో హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రసనా దేవి, ఏ ఎం ఓ శ్రీనాథ్, మండల విద్యాశాఖ అధికారి రాజగంగారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికి ఉపాధ్యాయులు సరళమైన భాషను వాడుతూ సరళమైన పద్ధతిలో విద్యాబోధన చేయాలి అన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల తీరు బట్టి వారిలోని సృజనాత్మకతను వెలికి తీయగలమని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల నమోదు ఎక్కువగా జరిగేలా చూడాలని, విద్యతో పాటు అన్ని రంగాలలో నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా ఉపాధ్యాయుల పనితీరు ఉండాలని ఆయన తెలిపారు.

## ఇస్సన్నపల్లిలో ఫ్రైడే ఫ్రైడే





**భిక్కనూరు నవంబర్ 21 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలంలోని ఇస్సన్నపల్లి గ్రామంలో శుక్రవారం రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ మరియు ఇన్చార్జి జిల్లా వైద్యశాఖ అధికారి విద్య ఆదేశాల మేరకు డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూసుకొని, అన్ని పాత్రలను, నీటి తొట్టిలను శుభ్రం చేసుకుని ఎండిన తర్వాత మళ్లీ నీటిని నింపుకోవాల్సిందిగా సూచించారు. నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు పుట్టి కొత్త కొత్త వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున, దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడకుండా మనకు మనమే రక్షణ కల్పించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాజమణి,సువర్ణ, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అన్నివేళలా కృషి చేస్తుంది



**మోర్తాడ్ నవంబర్ 21(ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అన్ని విధాలుగా పాటుపడుతోందని మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు అన్నారు. శుక్రవారం మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంలో గొర్రెల షెడ్లు పశువుల షెడ్ల నిర్మాణా పనులకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏపీఎం శకుంతల ఏఎంసిడైరెక్టర్ మహిపాల్ ఆనంద్ కాంగ్రెస్ నాయకులు సాయి రెడ్డి రాజేష్ గంగ నరసయ్య ఎంపీ గంగాధర్ రఘుపతిరెడ్డి నరసింహారెడ్డి మల్లేష్ రమేష్ అసిస్టెంట్ స్రవంతి అధికారులు సిబ్బంది కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కాన్వాయ్‌ని అడ్డుకున్న వారిపై తక్షణమే

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి

- విలేకరుల సమావేశంలో గిరిజన నాయకులు డిమాండ్



**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 21. (ప్రజాజ్యోతి)** మంత్రి సీతక్క కాన్వాయ్‌ని అడ్డుకున్న వారిపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలని (ఎల్ హెచ్ పి ఎస్) జిల్లా అధ్యక్షులు నునావత్ గణేష్ నాయక్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు. మంత్రి సీతక్క కాన్వాయ్ ని అడ్డుకున్న వారిపై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఆదివాసి కాంగ్రెస్ పార్టీ (ఎస్టీ సెల్ డిపార్ట్మెంట్) జిల్లా అధ్యక్షులు రాణా ప్రతాప్ రాథోడ్,లంబాడా హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పిఎస్) జిల్లా అధ్యక్షు.కామారెడ్డి జిల్లా కమిటి తరుపున కామారెడ్డి జిల్లా పోలీస్ ఉన్నంత అధికారులను కోరారు, గురువారం రోజున సిరికొండ మండలం పాకాల గ్రామంలో అతి చిన్న వయసులో ఎవరెస్టు శిఖరం ఎక్కిన మాలవత్ పూర్ణ తండ్రి దేవదాస్ చనిపోయినందుకు మాలవత్ పూర్ణ వారి కుటుంబ సభ్యులను పమర్శించడానికి ధైర్యము ,భరోసా ఇవ్వడానికి వెళ్తున్న జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కాన్వాయ్ ను రామారెడ్డి దుర్గా వైన్స్ లో మద్యం సేవిస్తూ , మాటుగాచి దుర్గా వైన్స్ ఎదురుగా వైన్స్ లోపలి నుండి హఠాత్తుగా సీతక్క కాన్వాయ్ పై మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డి కొంతమంది బి,ఆర్,ఎస్ నాయకుల వారి అనుచరులతో రైతు ముసుగులో సీతక్క కాన్వాయ్ ను ఆకస్మతుగా ఎదురుగా వచ్చి అడ్డుకున్నారు అని అన్నారు.దీని వెనకాల ఎల్లారెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ హస్తము ఉందని వారి పైన కూడా కేసు నమోదు చేసి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ ని కోరుతున్నాం అన్నారు. కాన్వాయ్ వెళ్తున్న సమయంలో కారు అదుపు తప్పి డ్రైవర్ కంట్రోల్ చేయకపోతే పెద్ద ప్రమాదం జరిగేది దానికి గిరిజన మంత్రి సీతక్కను బద్నాము చేయాలని మాజీ ఎంపీపీ అగ్రవర్ణ దశరథ్ రెడ్డి పడిగల శ్రీనివాస్ కొంతమంది అనుచరులతో అడ్డు రావడం దారుణం అన్నారు. గిరిజన అమ్మాయి పూర్ణ ను పరామర్శించడానికి జీర్ణించుకోలేక ఇటువంటి పాల్పడిన సంఘటనకు చింతిస్తున్నాం అన్నారు. అడ్డుకున్న వ్యక్తులను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసు ఉన్నంత అధికారులకు కోరారు, లేనియెడల నారెడ్డి దశరథ్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రూప్సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బద్రి నాయక్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రవి నాయక్, టౌన్ ప్రెసిడెంట్ రౌతవన్ మోహన్ నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కామారెడ్డి డివిజన్ అధ్యక్షులు సదర్నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

- పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి డిఎస్పి, సిఐ, ఎస్ఐలను అడిగి కేసు ఫైల్స్‌ను పరిశీలించడం జరిగినది
- ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తు చేసి, బాధితులకు అండగా నిలవండి.
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ముందస్తు ప్రణాళికలు - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర






**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 21. (ప్రజాజ్యోతి)** శుక్రవారం జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై సమీక్ష చేస్తూ, ముఖ్యంగా గ్రేవ్ కేసుల్లో ఎస్ ఓ పి ప్రకారం నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరపాలని తద్వారా బాధితులకు అండగా నిలవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో పాటు విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని, లాంగ్-పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించాలని ఎస్పి అదికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎస్.హెచ్.ఓలు తమ ఏరియాలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి, ఆ ప్రాంతాలలోని సమస్యలను తెలుసుకోవాలని చెప్పారు. విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామలపై పూర్తి అవగాహన కలిగి, ముందస్తు సమాచారాన్ని సేకరించి, చిన్న ఘటనకైనా సమాచారం వచ్చే విధంగా గ్రామస్థులతో బలమైన సంబంధాలు ఏర్పాటు చేసుకొనేలా సిబ్బందికి తరచూ తెలియజేయాలి. రౌడీ షీటర్స్, సస్పెక్ట్ ల కదలిక పై నిఘా ఉంచి, తరుచూ చెక్ చేయాలని అన్నారు. బ్లూకోల్ట్ మరియు నైట్ పెట్రోలింగ్ సిబ్బంది "పాపిలోన్ డివైస్" లను వినియోగిస్తూ.. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్స్ సేకరించాలన్నారు.విమెన్ సేఫ్టీ, రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్లైన్ మోసాల గురించి ప్రజలకు నిరంతరం అవగాహన కలిపిస్తూ వారిని చైతన్య పరచలాని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మద్యం సేవించి వాహనాలను రాష్‌గా నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని ఎస్పీ సూచించారు, శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం తగదు అని స్పష్టం చేశారు. డయల్ 100 ద్వారా కాల్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు అండగా నిలవాలని ఎస్పి సూచించారు. డీజీపీ గురువారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పోలీసులు పార్థీ గ్యాంగులను పట్టుకోవడంలో చూపిన చురుకుదనాన్ని ప్రత్యేకంగా అభినందించారు అని ఎస్పీ తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా, ఫ్రీ %ద% ఫెయిర్ ఎన్నికల నిర్వహణే లక్ష్యం. ప్రతి పోలీస్ అధికారి గ్రామాల పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి. సోషల్ మీడియాలో అసాంఘిక ప్రచారంపై పటిష్ట నిఘా ఉంచాలి. చెడు ప్రవర్తన గల వారిపై బైండోవర్ చర్యలు తీసుకోవాలి. పోలీసులు ప్రజలతో మమేకమై సమాచారం సేకరించి, ఎన్నికల వాతావరణాన్ని భద్రంగా ఉంచాల్సిన అవసరం ఉంది అని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్, డీఎస్పీలు శ్రీనివాసరావు, విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మదూసుధన్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మురళి, పిసిఆర్ ఇన్స్పెక్టర్ నరేష్, సిసియస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# హెూంగార్డుల ఆరోగ్యం ఆర్థిక భద్రత కోసం ఆరోగ్య భీమా

- అదనపు డీసీపీ (ఎఆర్) వెల్లడి - యాక్సిస్ బ్యాంక్‌తో ఆరోగ్య బీమా అవగాహన కార్యక్రమం









**నిజామాబాద్ రూరల్: నవంబర్, 21 (ప్రజా జ్యోతి)** నిజామాబాదు పోలీస్ కమీషనర్ శ్రీ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు నిజామాబాదు జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అదనపు డి. సి. పి (ఎ. ఆర్ ) శ్రీ కె. రామచంద్ర రావు హెూంగార్డుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య బీమా పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ హెల్త్ ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరంగా చెప్పగా, పోలీసు కుటుంబాల ఆరోగ్య భద్రతను బలోపేతం చేసే మార్గాలపై సి. ఎచ్. శ్రావణ్ ప్రతిపాదనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు డి.సి.పి ( ఎ.ఆర్ ) మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థలో అత్యంత ముఖ్య భూమిక పోషించే హెూంగార్డులు ఆరోగ్యంగా, ఆర్థికంగా భద్రంగా ఉండటం మా మొదటి బాధ్యత. సేవలో నిమగ్నమయ్యే సమయంలో ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చినా, ఆరోగ్య భీమా మీకు రక్షణ కవచంలా నిలుస్తుంది. చిన్న సమస్యలు పెద్ద భారం కాకుండా ముందుగానే భీమా తీసుకోవడం ద్వారా కుటుంబాల భవిష్యత్తు పదిలమవుతుంది. మీ ఆరోగ్యం %-% మీ కుటుంబ ఆనందం. అందరికీ పూర్తి అవగాహనతో, నిర్భయంగా ఆరోగ్య భీమా తీసుకొని భద్రతనుపెంపొందించుకోవాలని అదనపు డి.సి.పి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ హెచ్. సతీష్ ( హెూమ్ గార్డ్స్ ), శేఖర్ బాబు (ఎమ్.టి.ఓ ) , కె. శ్రీనివాస్ ( అడ్మిన్ ) , తిరుపతి ( వెల్ఫేర్ ), కార్పొరేట్ శాలరీ మేనేజర్ సి. వెంకటేష్, బ్యాంక్ అధికారులు, హెూంగార్డ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ సేవలపై జిల్లా కో-ఆర్డినేటర్ అకస్మిక తనిఖీ

- సిబ్బంది ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని కీలక సూచనలు



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 21 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలో అత్యవసర వైద్య సేవలను అందిస్తున్న 108 అంబులెన్స్‌ను జిల్లా కోఆర్డినేటర్ సర్వరాజ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. అంబులెన్స్ వద్దకు చేరుకున్న వెంటనే ఆయన వైద్య పరికరాలు, లైఫ్‌సేవింగ్ మెడిసిన్స్, పేషెంట్ రికార్డులు, ఆక్సిజన్ సిలిండర్లు, స్ట్రెచర్, ఫస్ట్‌రెస్పాన్స్ కిట్ వరకు ప్రతిదీ పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ పూర్తిస్థాయి సామర్థ్యంతో పనిచేయాలని దృష్టి పెట్టారు. "ప్రాణాలను కాపాడే ప్రతి నిమిషం విలువైనది" %-% సర్వరాజ్ తనిఖీ అనంతరం కోఆర్డినేటర్ మాట్లాడుతూ"108 అంబులెన్స్ సేవలు జీవన రక్షకంగా నిలుస్తాయి. అత్యవసర సమయాల్లో ప్రతి నిమిషం విలువైనది. అందుకే సిబ్బంది యావత్ సమయం అప్రమత్తంగా ఉండాలి. ప్రజలకు వెంటనే స్పందించి సేవలు అందించాలి" అని స్పష్టంగా తెలిపారు. ఎమర్జెన్సీలో 108 సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి సర్వరాజ్ మండల ప్రజలకు సూచిస్తూ "కేవలం అసలు అత్యవసర పరిస్థితుల్లోనే 108 సేవలను వినియోగించండి. డాక్టర్ చేరుకునేలోపే ప్రాణాలు కాపాడే అవకాశాన్ని 108 అందిస్తుంది. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవలను ప్రతి కుటుంబం తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలి" అన్నారు.సిబ్బంది డ్యూటీ ప్రవర్తన, స్పందన వేగం, అంబులెన్స్ నిర్వహణ పద్ధతులను కూడా ఆయన విడమరిచి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి అనే దానిపై స్పెషల్ మార్గదర్శకాలు కూడా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఈఎంటి శేఖర్ గౌడ్, పైలట్ రాజ్‌కుమార్ తనిఖీలకు హాజరై వివరాలు అందించారు.

## ఘనంగా ప్రపంచ మచ్చకారుల దినోత్సవ వేడుకలు



**నంగునూరు, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):-** మండలం పరిధిలోని పాలమాకులలో శుక్రవారం నాడు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం అలాగే తెలంగాణ ముదిరాజుల సంఘము ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు చేప పిల్లలను సకాలంలో అందించాలన్నారు అలాగే నాణ్యమైన చేప పిల్లలను అందించినట్లయితే ముదిరాజులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో రాజు కనకరాజు లక్ష్మణ్ రాజయ్య సాయిలు చంద్రయ్య సత్తయ్య వెంకటేష్ సంపత్ గ్రామస్తులు వేణు చక్రవర్తి ఐలయ్య దుంబాల శ్రీనివాస్ వేల్పుల ఐలయ్య కొమురయ్య గంగుల రవి పంగ రవి లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## విధులకు రాని సిబ్బందిపై చర్యలు తప్పవు

### – జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట రూరల్,నవంబర్ 21 , (ప్రజాజ్యోతి) :** విధుల్లో నిర్లక్ష్యం చూపించే వారిపై జీతంలో కోతతో పాటు కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హైమావతి హెచ్చరించారు. సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆమె అకస్మికంగా పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, అటెండెన్స్ రిజిస్టర్ ,ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, జూనియర్ అసిస్టెంట్ మాత్రమే విధుల్లో ఉన్నట్లు గమనించిన కలెక్టర్, మిగతా సిబ్బంది హాజరు కాకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది తెలిపిన ప్రకారం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె. మంజుల సెలవులో ఉన్నట్లు చెప్పగా తక్షణమే డీఎండిహెచ్‌ఓతో ఫోన్‌లో మాట్లాడి సెలవు అనుమతి తీసుకున్నారా అని ఆరా తీశారు. అనుమతి లేకుండా సెలవులోకి వెళ్లడం, సమయపాలన పాటించకపోవడం ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూర్ గ్రామంలో ఉన్న ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. సెంటర్‌లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలని, తేమశాతం పరీక్ష పూర్తయ్య వెంటనే గన్నీల్లో నింపి లోడింగ్ చేయాలన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున టార్పాలిన్ కవర్లతో రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఈవీఎం గోదాం భద్రతా ఏర్పాట్ల పరిశీలన



**సిద్దిపేట రూరల్, నవంబర్ 21, (ప్రజాజ్యోతి) :**నెలవారీ పర్యవేక్షణలో భాగంగా కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ కె. హైమావతి శుక్రవారం సందర్శించి భద్రతా ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ గోదాంని చుట్టూ తిరిగి పరిశీలించడంతో పాటు, భద్రతా చర్యలు సక్రమంగా అమలు అవుతున్నాయా అనే అంశంపై సమగ్రంగా సమీక్షించారు. లాగ్ బుక్, విజిటర్ రిజిస్టర్ చెక్ చేసి సంతకం చేశారు. గోదాం చుట్టూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పని తీరు పరిశీలించారు. అధికారులకు ఎలెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

## మండల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి



**దౌల్తాబాద్,నవంబర్ 21 :( ప్రజా జ్యోతి )** మండల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని అంబేద్కర్ సచివాలయంలో మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి మండల పరిధిలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని కోరారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న పనులను విభాగాల వారీగా పరిశీలించి, వాటి పురోగతిని వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, గణేష్ పంచమి, నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.


## వినూత్నంగా ట్రాఫిక్ పై అవగాహన




**సిద్దిపేట రూరల్, నవంబర్ 21 , (ప్రజాజ్యోతి) :** రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు ఒక క్రియేటివ్ స్టెప్ తీసుకున్నారు. శుక్రవారం ముస్తాబాద్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో టెడ్డీబియర్ వేషధారణలో ఉన్న వ్యక్తి బ్యానర్లతో ట్రాఫిక్ నియమాలను గుర్తు చేస్తూ వాహనదారుల దృష్టిని ఆకర్షించాడు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ,ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై విజయభాస్కర్ , ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### – తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వినతిపత్రం



**సిద్దిపేట, నవంబర్ 21(ప్రజాజ్యోతి):-** దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్( టీయూడబ్ల్యూజే ఎఫ్) ఆధ్వర్యంలో సిద్దిపేట కలెక్టరేట్ లో ఏవో రాజు కుమార్ కు శుక్రవారం వినతి పత్రాన్ని అందేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిది గరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టులు అందరికీ వెంటనే ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. అక్రిడియేషన్లు గత ఏడాదిన్నర కాలంగా స్టిక్కర్లతో నడుస్తున్నాయని, ప్రభుత్వ కార్యాలయాలు, కార్యక్రమాల్లో విధుల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అక్రిడిటేషన్ కమిటీలు ఏర్పాటు చేసి కొత్త కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో దాదాపు 40 వేల హెల్త్ కార్డులు వున్నప్పటికీ కార్పొరేట్, ప్రయివేటు ఆసుపత్రులు వాటిని గౌరవించడం లేదన్నారు. హైదరాబాద్ లోని నిమ్స్ లో మాత్రమే పాక్షికంగా పనిచేస్తున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు కొత్త విధానం తేచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని, అదే విధానాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని, కంట్రీబ్యూషన్ మాత్రం ప్రభుత్వమే భరించాలన్నారు. జర్నలిస్టుల పై దాడుల నిరోధానికి వెంటనే రాష్ట్ర, జిల్లా స్థాయిలో పోలీస్, న్యాయ, రెవెన్యూ, సమాచార, జీఏడీ శాఖలతో కలిపి హైపవర్ కమిటీలను నియమించాలన్నారు. ఇప్పటికే సర్కారు జీవో ఇచ్చినప్పటికి అమల్లోకి రాలేదన్నారు. కార్మిక శాఖ పరిధిలో ఉన్న త్రైపాక్షిక కమిటీలను ప్రకటించి, సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా కలం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు దాసరి చంద్రం, మద్దూరి రాజు, మిరుదొడ్డి మహేష్, తలపాక కిష్టయ్య, మద్దూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆలోచనలే భవిష్యత్తు

- ఇన్నోవేషన్ ఎప్పుడు ఆగదు
- మనల్ని మనం తక్కువ అంచనా వేసుకోకూడదు
- సిద్దిపేట పేరు ప్రపంచానికి వినిపించండి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు







**సిద్దిపేట, నవంబర్ 21 , (ప్రజాజ్యోతి) :** ఈ రోజు మనం చూస్తున్న కరెంట్.. మనం మాట్లాడుతున్న టెలిఫోన్%ా %ఇవన్నీ ఒక ఆలోచన, ఒక ప్రయోగం, ఒక విజయం నుండి పుట్టినవేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట బాలికల హైస్కూల్‌లో జరుగుతున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న ఆలోచనలకు జీవం పోసేది సైన్స్ ఫెయిర్ అన్నారు. ప్రపంచం వేగంగా స్టార్టప్‌లు, టెక్నాలజీ, ఏఐ , రోబోటిక్స్ దిశగా ఎదుగుతోందన్నారు. డిగ్రీ, బీటెక్ చదవుతున్న మన యువత ఆవిష్కరణలతో ప్రపంచాన్ని మార్చుతున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక సైంటిస్ట్, ఇంజనీర్ ఏదైనా కావచ్చన్నారు. ప్రతి సంవత్సరం ప్రాజెక్ట్ ల సంఖ్య పెరుగుతోంది అంటే ఇది మన విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. మన రాష్ట్రంలో అత్యుత్తమ సైన్స్ ఫెయిర్ అవార్డు లు సిద్దిపేటకే రావడం గర్వకారణమని తెలిపారు. ఫోన్లు తగ్గించి లక్ష్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉదయాన్నే లేచి చదివితే మెదడు ఉత్తేజంగా పనిచేస్తుందన్నారు. లక్ష్యం పెట్టుకుని చదువితేసాధించలేనిది ఏమీ ఉండదన్నారు. రానున్న రోజులలో సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ కే ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఉపాధ్యాయులందరూ సమన్వయంతో ఈ సారి కూడా పదవ తరగతి ఫలితాల్లో మొదటి స్థానంలో ఉండేలా విద్యార్థులకు బోధన చేయాలన్నారు. అవసరమైన వనరులను అందజేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లాకు ఒక విద్యాధికారి ఉండాలి కానీ ఈ ప్రభుత్వం విద్యా శాఖపై దృష్టి సారించలేదన్నారు. ఉపాధ్యాయులకు చాలా సమస్యలు ఉన్నాయని, డిఏలు, రిటైర్మెంట్ పైసలు ప్రతిదీ పెండింగ్ లో ఉన్నాయని అన్నింటి గురించి రాబోయే అసెంబ్లీలో మాట్లాడుతానని హామీ ఇస్తున్నానన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమములో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలసాయిరాం, డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ , ఆస లక్ష్మణ్, ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులంతా సంఘటితంగా ఉండాలి

### – ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఈశ్వరయ్య – ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవం



**అందోలు, నవంబర్21, (ప్రజాజ్యోతి):** మత్స్యకారులంతా సంఘటితంగా ఉంటూ మత్స్యకారుల హక్కుల సాధన దిశగా కృషి చేయాలని ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా కన్సాన్ పల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఈశ్వరయ్య ముదిరాజ్ పిలుపునిచ్చారు. అందోలు మండలం కన్సాన్ పల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జాతికి చిహ్నమైన జెండాను శుక్రవారం ఉదయం 8 గం.లకు సంఘ ఆవరణలో ఎగరవేసారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మత్స్యకారులు సంఘం అధ్యక్షుడు ఈశ్వరయ్య ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఈరోజు గ్రామంలో జాతి జెండా ఎగరవేసినట్లు తెలిపారు. మత్స్యకారులంతా సంఘటితంగా ఉంటూ హక్కులు సాధించుకునే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పోరాటం సాగించాలన్నారు. మత్స్యకారుల కష్టాలు గుర్తించి మత్స్యకారులకు అవసరమైన ఉపకరణాలను ఉచితంగా అందజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ పెద్దలు చెక్రాల వెంకయ్య, వని శంకరయ్య, సంఘ మాజీ అధ్యక్షులు మొరబోయిన కృష్ణ, ఉపాధ్యక్షులు మాణిక్యం స్వామి, దేవునూరి శ్రీశైలం, దేవునూరి పోచయ్య, దేవునూరి శంకరయ్య, వని సుదర్శన్, ఇటిక్యాల నర్సయ్య, చంద్రయ్య స్వామి, రామన్న గారి నాగేష్, బుసనెల్లి శంకరయ్య, ఆంజనేయులు స్వామి, ప్రవీణ్ స్వామి, వని క్రిష్ణ, వని గోపాల్, వని జోగయ్య, బుసనెల్లి అశోక్, జోగాల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు అనుగుణంగా రిజర్వేషన్ ప్రక్రియ



**సిద్దిపేట ,నవంబర్ 21,(ప్రజా జ్యోతి) :**గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాల్సిందిగా జిల్లా కలెక్టర్ కే. హైమావతి శుక్రవారం ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 508 గ్రామపంచాయతీలు, 4508 వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల కోసం 2011 జనగణన ఆధారంగా,బీసీ రిజర్వేషన్ల కోసం ఎస్ఈఈఈ పిసి %-%2024 ప్రకారం రిజర్వేషన్ చేయాలని పేర్కొన్నారు. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటకుండా డివిజన్ల వారీగా ఆర్డీవోలు సమగ్రంగా పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. గ్రామ వార్డు సభ్యుల రిజర్వేషన్లను కూడా ఎస్ఈఈఈ పిసి ప్రకారం అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ రమేష్, డిపిఓ విజయ్‌కుమార్, సిద్దిపేట,గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యతో పాటు డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాధికారిగా విజయ

### సన్మానించిన పిఆర్‌టీయు జిల్లా శాఖ



**మెదక్ ( ప్రజాజ్యోతి) నవంబర్ 21 :** జిల్లా విద్యాధికారిగా విజయ శుక్రవారం పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా గెజిటెడ్ హెడ్ మాస్టర్ల సంఘం అధ్యక్షులు మధు మోహన్, మెదక్ మండల విద్యాధికారి శంకర్, ఏఎంఓ సుదర్శన్ మూర్తి, ప్రధానోపా ధ్యాయులు కరుణాకర్, మాచవరం ప్రధానోపాధ్యా యురాలు సుకన్య, పి ఆర్ టీ యు టీ ఎస్ మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు సుంకరి కృష్ణ లు విద్యాధికారి ని కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.

## చెక్ ముకి పోటీలు విజ్ఞానం పెంచుతాయి

### – మండల విద్యాధికారి మధుమోహన్



**మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 21 :** సైన్స్ విజ్ఞానాన్ని పెంచేందుకు చెక్ ముకి పోటీలు దోహదపడతా యని మండల విద్యాధికారి మధుమోహన్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హవేలి ఘణపూర్ లో శుక్రవారం జరిగిన మండల స్థాయి చెక్ ముకి పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సైన్స్ వల్ల విద్యార్థుల్లో మేదస్సు పెరుగుతుందన్నారు. స్థానిక పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యా యులు ఆడెపు కరుణాకర్ మాట్లాడుతూ మూఢ నమ్మకాలు తొలగేందుకు చెక్ ముకి పరీక్షలు ఉపయోగ పడుతాయని, అందుకై నిరంతరం జరిగే పోటీ పరీక్షలలో విద్యార్థులు పాల్గొనాలన్నారు. జన మండల విద్యాధికారి మధుమోహన్ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.దేవులా మాట్లాడుతూ చెక్ ముకి పరీక్షలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ, విద్యార్థులలో చైతన్యం తెస్తున్నామన్నారు. చెక్ ముకి పోటీలలో ఆంగ్ల విభాగంలో ప్రథమ స్థానంలో హవేళిఘణపూర్, ద్వితీయ స్థానంలో కూచన్ పల్లి, తృతీయ స్థానంలో బూర్గుపల్లి తెలుగు విభాగంలో ప్రథమ స్థానంలో బూర్గుపల్లి, ద్వితీయ స్థానంలో కూచన్ పల్లి, తృతీయ స్థానంలో సర్ధన విద్యార్థులు విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, రమేష్, మల్లారెడ్డి, ఉండ్రాళ్ళ రాజేశం, శ్యామల, స్వప్న, మధురాక్షి తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ క్రికెట్ అసోసియేషన్

## అధ్యక్షుడుగా మాజీ ఎంపీ పాటిల్ ఎంపిక పట్ల అరుణ్ రాజ్ శేరికర్ హర్షం



**నారాయణఖేడ్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి)** జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ తెలంగాణ క్రికెట్ అసోసి యేషన్ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం పట్ల సంగారెడ్డి జిల్లాలోని బీజేపీ నాయకులు, సంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి అరుణ్ రాజ్ శేరికార్, ఇతరత్రా నాయకులు హర్షం వ్యక్తం చేశారు హర్షంవ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్లోని బీబీ పాటిల్ నివాసంలో ఆయనను కలుసుకొని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ గ్రామాన ప్రభుత్వం మత్స్య సహకార భవనాలు నిర్మించాలి

### – రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు నారాయణ



**అందోలు, నవంబర్21, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఉన్న మత్స్య సహకార సంఘాలకు భవనాలు ప్రభుత్వం నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పి నారాయణ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు నారాయణ స్వగ్రామమైన మాసానిపల్లి గ్రామంలో మత్స్య దినోత్సవం సందర్భంగా గ్రామ మత్స్యకారులతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాత్రి, పగలు అని తేడా లేకుండా కష్టపడుతూ మత్స్య సంపదను సృష్టించే మత్స్యకారులకు ప్రభుత్వం అన్ని విధాలా



అండగా ఉండాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం మత్స్య కారులకు సంఘ భవనాలు నిర్మించేందుకు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల అభ్యున్నతికి పాటుపడే విధంగా జీవిత బీమా, ఆరోగ్య భద్రత వంటి సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలని, ఈ అంశాలను స్థానిక మంత్రి దామోదర రాజనర్సింహ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ముదిరాజ్ మత్స్యకారులకు సూచించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ముదిరాజ్ మత్స్యకారులను బీసీ 'డి' నుండి బిసి 'ఏ' లోకి మార్చాలన్నారు. మత్స్యకారుల హక్కులను సాధించుకునే విషయంలో పార్టీలకు అతీతంగా ముదిరాజ్ మత్స్యకార సమాజం అంతా ఐక్యంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బంటు రాజు, మాజీ సర్పంచ్ శివ చందర్, సత్యం, కృష్ణ మోహన్, నారాయణ, ముదిరాజ్ సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## చెస్ పోటీలో జిల్లాకు ద్వితీయ బహుమతి



ధారూర్ నవంబర్ 21 (ప్రజాజ్యోతి) : రంగారెడ్డి జిల్లా కేశంపేట్ షాద్ నగర్ లో నిర్వహించిన చెస్ పోటీలలో వికారాబాద్ జిల్లాకు ద్వితీయ బహుమతి లభించింది. మండల పరిధిలోని గట్టే పల్లి గ్రామానికి చెందిన ఓగులాపురం విష్ణువర్ధన్, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల మంబాపూర్ లో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. జిల్లా స్థాయిలో జరిగిన చెస్ పోటీలలో పాల్గొని వికారాబాద్ జిల్లాకు ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ ను అభినందించారు.

## వ్యాధి నివారణే ప్రభుత్వ లక్ష్యం

- నిర్లక్ష్యం చేస్తే నిండు ప్రాణాలు పోతాయి
- తాండూరు జిల్లా ఆసుపత్రి డిప్యూటీ డిఎంహెచ్వో
- డాక్టర్ రవీందర్ యాదవ్



తాండూరు నవంబర్ 21 ప్రజాజ్యోతి : వ్యాధి నివారణే లక్ష్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు ప్రణాళికలు సిద్ధం చేశాయని తాండూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ రవీందర్ యాదవ్ చెప్పారు. (క్షయ వ్యాధి) టిబి అనే ఈ వ్యాధి సంక్రమించడం కోసం మన బలహీనతలే కారణమవు తాయని డాక్టర్ వివరించారు. అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు శరీరంలో ఉన్నటువంటి 40 శాతం మైకో బ్యాక్టీరియ మనిషిలోని బలహీత కారణంగా రోజురో జుకు అధికమై టిబి ప్రభావానికి దారి తీస్తుం దన్నారు. వ్యాధి బారిన పడిన వ్యక్తి దగ్గినప్పుడు,కానీ తుమ్మిన పుడు,నోటి ద్వారా వెలువడిన బ్యాక్టీరియా గాలిలోకి విడుదలైన చిన్న పాటి సూక్ష్మ బిందువుల ద్వారానే ఒకరి నుంచి మరొ కరికి వ్యాధి వ్యాపిస్తుందన్నారు. ఇది సాధారణంగా మనిషి శరీరంలో ని ఊపిరితిత్తులపై ప్రభావితం అధికంగా చూపిస్తుందని చెప్పారు. వ్యాధి బారిన పడిన నిర్లక్ష్యం చేస్తే మెదడు, వెన్నుపూస, కిడ్నీలు, ఎముకలు వంటి ఇతర భాగాలకు కూడా వ్యాపించడం ప్రారంభిస్తాయన్నారు. మనిషి శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గినప్పుడు కానీ ఏదైనా వ్యాధి బారిన పడ్డప్పుడు సరైన పోషకాహారం తీసుకొని పరిస్థితులలో శరీరంలోని 40 శాతం ఉన్న బ్యాక్టీరియా సూక్ష్మజీవుల సంఖ్య అధికంగా పెరిగి మనిషిని అనారోగ్యానికి గురిచేస్తాయన్నారు.

**టి.బి వ్యాధి లక్షణాలు :** దగ్గు తెమడలో రక్తం రావడటం, సాయంత్ర వేళ జ్వరం రావడం,బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ఆసుపత్రికి గానీ సంబంధిత వైద్య సిబ్బంది సలహా మేరకు చాతి ఎక్రే, తెమడ పరీక్షలు చేయించుకోవాలన్నారు.

**వ్యాధి నిర్ధారణ అనంతరం :** వైద్యుల సలహా మేరకు 6 నుండి 8 నెలల వరకు ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద మందులు లభిస్తాయని చెప్పారు. అట్టి సమయంలో మనిషికి కావలసిన సమతుల్య ఆహారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రతి నెల రూ.1000 రూపాయల పారితోషకం కూడా అంది స్తారని చెప్పారు. అదేవిధంగా అదనపు ఆహారం కోసం పలువురు దాతల ద్వారా కూడ నిత్యవసర సరుకులను అందిస్తామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి నెల 160 మందికి వైద్య సేవలు అందిస్తున్నామని తాండూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ రవీందర్ యాదవ్ చెప్పారు. ప్రతి నెల జిల్లా స్థాయిలో 160 మంది టీబి వ్యాధి భారిన పడిన రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. నిర్లక్ష్యం కారణంగా ప్రపంచ స్థాయిలో ప్రతి మూడు నిమిషాలకు ఒకరు చొప్పున మరణిస్తున్నారని గుర్తు చేశారు. జిల్లా స్థాయిలో 18 మంది వరకు టీబీ వ్యాధి పై అవగాహన కల్పించే విధంగా సిబ్బంది నిరంతరం పనిచేస్తున్నారని చెప్పారు.

## బీసీ రిజర్వేషన్లకు 42 శాతం చట్టబద్ధత కల్పించాలి

- స్థానిక సంస్థల ఎన్నికలలో అమలు చేయాలి
- తాండూర్ సబ్-కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన బిసిలు




తాండూరు నవంబర్ 21 ప్రజాజ్యోతి : బిసి రిజర్వేషన్‌లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తాండూరు నియోజకవర్గ బిసి సంఘం కన్వీనర్ కందుకూరు రాజ్ కుమార్ నేతృత్వంలో తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిసి సంఘం నాయకులు రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లను తప్పనిసరిగా అమలు చేయాలని కోరుతూ నినాదాలు చేశారు. తదు పరి సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ కు వినతి పత్రం సమర్పిం చారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంఘం నాయకులు సయ్యద్ షకుర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, జిల్లా మహిళా అధ్యక్షు రాలు మధులత, తాండూర్ మహిళా అధ్యక్షురాలు అనిత, ఉపాధ్యక్షుకార్యదర్శులు మంజుల, నర్సమ్మ, జగదీశ్వరి, నాయి బ్రాహ్మణ సమాజ అధ్యక్షులు పరమేష్, రజక సంఘం అధ్యక్షు కార్యదర్శులు రమేష్, రవికుమార్, కురువ సంఘం సభ్యులు బసప్ప, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు విధుల్లో అంకితభావం చాటిన వారికి రాష్ట్ర స్థాయి పతకాల ప్రదానం

- సేవా, ఉత్కృష్ట, అతి-ఉత్కృష్ట పతకాలతో సత్కారం - జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 21(ప్రజాజ్యోతి) : వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, విధుల్లో విశిష్ట సేవలు అందించిన 7 గురు పోలీసు అధికారులను, సిబ్బందిని వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఘనంగా సన్మానించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో, 2025 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర స్థాయి పోలీస్ సేవా పతకాలను ఎస్పీ స్వయంగా అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ కె.నారాయణ రెడ్డి మాట్లాడుతూ: "పోలీస్ శాఖలో పతకాలు సాధించడం అనేది కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు, వారు చేసిన అత్యుత్తమ సేవకు, నిబద్ధతకు నిజమైన నిదర్శనం. ప్రజా రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో మన జిల్లా పోలీసులు ఎంతో అంకిత భావంతో పనిచేస్తున్నారన్నారు. పతకాలు అందుకున్న అధికారుల పనితీరు తోటి ఉద్యోగులకు ఆదర్శప్రాయం," అని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లాలో మరింత మెరుగైన శాంతి భద్రతలను నెలకొల్పాలని వారు ఆకాంక్షించారు.

**7 మంది అధికారులకు ఎస్పీ చేతుల మీదుగా పతకాలను ప్రదానం చేశారు:** అతి-ఉత్కృష్ట సేవా పతకం హెచ్.సి. ఆర్. భీమ్ రెడ్డి (దోమ పోలీస్ స్టేషన్), ఉత్కృష్ట సేవా పతకం పి.సి.చాకలి సురేష్ (కొడంగల్ పోలీస్‌స్టేషన్), సేవా పతకం ఎస్.ఐ. ఎ. రమేష్ (సిసి ఎస్.వికారా బాద్) ఏ.ఆర్.ఎస్.ఐ. ఎం.ఏ. రషీద్ (డిఏఆర్, వికారాబాద్), ఏ.ఆర్.ఎస్.ఐ. జి. బిచప్ప (డి ఎ ఆర్, వికారాబాద్), ఏ.ఎస్.ఐ. ఎ. లక్ష్మణ్ (సిసిఎస్ వికారాబాద్), హెచ్.సి. టి.రాజు (పిసిఆర్ వికారాబాద్) పతకాలు అందుకున్న అధికారులకు సిబ్బందికి ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బంజారా భవన నిర్మాణం కోసం భూమి కేటాయించాలి...

- మంత్రి పొంగ్గులేటి శ్రీనివాస్ రెడ్డికి మెమొరాండం అందించిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు



పరిగి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) : లంబాడి సామజిక వర్గానికి బంజారా భవన నిర్మాణం కోసం ఎకరం 1-00 చొప్పున ప్రతి జిల్లా, నియోజక వర్గానికి, ప్రభుత్వ భూమి కేటాయించాలని కోరుతూ శుక్ర వారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగ్గులేటి శ్రీనివాస్ రెడ్డి కి మెమొరాండం ను లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో, నియోజకవర్గ కేంద్రాలలో లంబాడి సామజిక వర్గానికి బంజారా భవన నిర్మాణం కోసం ఎకరం 1-00 చొప్పున ప్రతి జిల్లా నియోజక వర్గానికి ప్రభుత్వ భూమి కేటాయించి బంజారా భవనానికి వెంటనే తగు నిధులు మంజూరు చెయ్యాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు కొర్ర పాండు నాయక్, రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, బిఈడి నిరుద్యోగ సాధన సమితి అధ్యక్షులు సోమేశ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) : ప్రజలకు పోలీసు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని సబ్-డివిజన్ల పోలీస్ అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభంలో, ఎస్పీ జిల్లాలో ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, వివిధ పోలీస్ స్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసుల పరిష్కారంలో జాప్యం జరగకుండా చూడాలని, త్వరితగతిన పూర్తి చేయాల్సిన కేసులను వెంటనే ముగించాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా, సామాన్యులకు న్యాయం అందించడంలో ఆలస్యం జరగకూడదని, ప్రతి ఫిర్యాదుపై చట్టపరమైన విచారణ వేగంగా పూర్తి కావాలని ఎస్పీ తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల నేపథ్యంలో తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందుగానే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాక, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా హైవేలపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఎస్పీ తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో సున్నితంగా వ్యవహరించి, దర్యాప్తును వేగవంతం చేయాలని, వారికి తక్షణ న్యాయం అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అందరూ ప్రజలకు పోలీస్ సేవలు



అందుబాటులో ఉండేలా, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో మరింత నమ్మకం పెరిగేలా పనిచేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా, ప్రతి కేసు దర్యాప్తులో శిక్షా శాతం (కన్విక్షన్ రేటు) పెరిగే విధంగా పకడ్బందీగా ఇన్వెస్టిగేషన్ చేయాలని, ఆన్‌లైన్ మోసాలు (సైబర్ నేరాలు) నేరాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య, డిసిఆర్‌బి డీఎస్పీ జానయ్య జిల్లాలోని ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు, ఆర్ఐలు, ఎస్.ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- స్పీకర్ ప్రసాద్ కుమార్



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) : గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో గిరిజన చెంచు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి సభాపతి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి సభాపతి మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న గిరిజన చెంచులకు పక్కా ఇల్లు ఉండాలనే సంకల్పంతో ప్రత్యేకంగా ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. పక్క ఇండ్లను నాణ్యతతో కూడుకునే విధంగా నిర్మాణాలు చేపట్టాలని సభాపతి అధికారులకు సూచించారు. మదనపల్లి గ్రామ చెంచు కాలనీలో ఇప్పటికే 7 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, 10 లక్షల రూపాయలతో అంతర్గత మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అందజేస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎట్లా ఉన్నదో మీ అందరికీ తెలుసునని, గత ప్రభుత్వ పెద్ద మొత్తంలో 8 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెత్తిన వేశారని, నెలకు 6500 కోట్ల వడ్డీని చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటే మీకు ఇస్తామన్న నెలకు 2,500 రూపాయలు ఇచ్చేవాళ్ళమని పెళ్ళిలో తులం బంగారం కూడా వచ్చేదని ఇట్టి విషయాలు మీరు అర్థం చేసుకోవాలని స్పీకర్ తెలిపారు. ఆర్థిక పరిస్థితి బాగుపడగానే మీకు ఇస్తామన్న అన్ని హామీలను అమలు చేస్తామని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... గిరిజన చెంచులకు ఇల్లు కలిగి ఉండడం ఒక కళ అన్నారు. జిల్లాకు గిరిజనుల కోసం 521 ఇళ్ళను ప్రత్యేక కోటా కింద మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మదనపల్లి గ్రామ చెంచు కాలనీవాసులకు 29 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందజేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పకడ్బందీగా నిర్మించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పట్టాల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, ఆర్డీఓ వాసు చంద్ర, డిటి డబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, హౌసింగ్ పీడీ దశరథ్ సింగ్ రాథోడ్, తహసిల్దార్ లక్ష్మీనారాయణ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు నివారించేందుకు రోడ్డు విస్తరణ పనులు వేగవంతం

రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 21(ప్రజాజ్యోతి) : రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం దారూర్ మండలంలో చేవెళ్ల సమీపాన జరిగిన బస్సు ప్రమాదంలో క్షతగాత్రులైన కేరెల్లి గ్రామానికి చెందిన బేగరి జయసుధ, కొండాపూర్ కుర్దుకు చెందిన యశ్వంత్ రెడ్డి, దారూర్ కు చెందిన బేగరీ నాగలక్ష్మి, చెంగోల్ నందిని లకు సభాపతి స్వయాన వారి ఇళ్ల వద్దకు వెళ్లి 2 లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని అందజేసి మనోధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లా డుతూ... పండుగలకు, మన ఇళ్ళలో జరిగే శుభ కార్యక్రమాలకు ఇంటి ఆడబిడ్డకు చీర పెట్టడం మన ఆచారమున్నారు. రాష్ట్ర మహిళలందరికి అన్నగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీకు ఇందిరమ్మ చీరలను పెడుతున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో బతుకమ్మ పేరుతో నాసిరకం చీరలు ఇచ్చారని, ఇంటి ఆడబిడ్డకు ఇచ్చే చీరలలో కూడా కక్కుర్తితో అవకతవకలకు పాల్పడి పనికిరాని చీరలను ఇచ్చారని కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అలా కాకుండా కట్టుకునేవి, మంచి నాణ్యమైన చీరలనే ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యమని, ప్రధానమంత్రిగా ఇందిరమ్మ పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని, ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో మహిళల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఉచితంగా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని అందుకే అనేక పథకాలు మహిళలకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటివి మహిళలకు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా రుణాలను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కన్న కలలను రేవంత్ రెడ్డి నిజం చేస్తున్నారని సభాపతి పేర్కొన్నారు. మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు చేసి ఆర్థికంగా ఎదగడంతో పాటుగా పది మందికి ఉపాధి కల్పించాలని ఆయన ఆకాంక్షించారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల భీమా అందుతుందని అదే



మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు ఉన్న లోన్ బీమా మాఫీ అమలు అవుతుందని ఆయన అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణమాఫీలో భాగంగా వికారాబాద్ జిల్లాలో మొత్తం 32.70 కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన 2987 సంఘాల లోని 30 వేల మంది మహిళా సభ్యులకు 9 కోట్ల 12 లక్షల రూపాయల వడ్డీ రుణమాఫీ జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి మనసుతో అర్హులైన వారందరికి తెల్ల రేషన్ కార్డులు ఇస్తున్నారని, అందరూ కడుపు నిండా తృప్తిగా అన్నం తినాలని సన్న బియ్యాన్ని ఇస్తున్నారని ఆయన తెలిపారు. పేదలకు మంచి చేయాలంటే పదవులే కాదు మంచి మనసు కూడా ఉండాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వ అక్షరాల ఎనిమిది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెత్తిమీద వేయడం వలన నెలకు 6 వేల 500 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నట్లు అని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుందని సభాపతి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, డిఆర్‌డి ఓ శ్రీనివాస్, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్ సాజిదా బేగం, ఎంపీడీవో నర్సింలు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నియోజకవర్గంపై చిన్న చూపు చూడటం సరికాదు

- నిలిచిన అభివృద్ధి పనులకు నిధులను వెంటనే మంజూరు చేయాలి
- జెడ్సీకి వినతి పత్రం అందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి నిలిచిపోయిందని, గత ప్రభుత్వంలో మంజూరైన పనులను కూడా పూర్తి చేయలేని దుస్థితి నెలకొందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి నియోజకవర్గం అభివృద్ధి పనులపై వినతి పత్రం అందజేశారు. తొమ్మిది డివిజన్లలో సమస్యలు రోజు రోజుకు పేరుకుపోతున్నాయని, నిధుల మంజూరు విషయంలో జోనల్ కమిషనర్ కూకట్ పల్లి నియోజకవర్గంపై చిన్న చూపు చూడటం సరికాదన్నారు. ఇతర ప్రాంతాలకు ఎక్కువ నిధులు ఇచ్చి తొమ్మిది డివిజన్లు ఉన్న కూకట్ పల్లి కి మాత్రం తక్కువ నిధులు కేటాయించడం బాధాకరమన్నారు. నిధులు లేక రోడ్లు, నాలాలు , శ్మశానవాటికల అభివృద్ధి నిలిచి పోయిందని సత్వరం పనులు చేపట్టాలని కోరారు. గడిచిన ప్రభుత్వంలో మంజూరైన పనులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళు అవుతున్న ముందుకు సాగకపోవడం దురదృష్టకరమని అన్నారు. స్పందించిన జోనల్ కమిషనర్ సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జెడ్సీ ని కలిసిన వారిలో ఎమ్మెల్యేతో పాటు అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ ఉన్నారు.

## జేఎన్టీయూహెచ్‌లో ఘనంగా డైమండ్ జూబ్లీ ఉత్సవాలు

- ఉన్నత స్థాయికి ఎదిగిన విద్యార్థులు సమాజానికి తనవంతు కృషి చేయాలి
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



కూకట్ పల్లి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) : కూకట్ పల్లి లోని జేఎన్టీయూహెచ్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు సమాజానికి తమ వంతుగా తిరిగి సహాయం చేయాలని సూచించారు. జేఎన్టీయూ అధికారులతో పాటు పూర్వ విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, కూకట్ పల్లి ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, నాయకులు ఫణి కుమార్, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, శివా చౌదరి తదితరులు పాల్గొన్నారు.




## సిబ్బంది సమయపాలన పాటించాలి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖ**

రాజన్న సిరిసిల్ల నవంబర్ 20 (ప్రజా జ్యోతి ) చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సీ)ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ఆసుపత్రిలో ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇమ్యూనైజేషన్ గది, ఇన్ పేషెంట్ గదులు,ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. ప్రసవాల సంఖ్యపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

## బాల్య వివాహ రహిత సమాజం కోసం అవగాహన కార్యక్రమం

జగిత్యాల టౌన్,నవంబర్ 21,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణములోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్ ) లో 2025 నవంబర్ 21 శుక్రవారం రోజున బాల్యవివాహాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ అవగాహనా సదస్సులో మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో(జిల్లా బాలల పరిరక్షణ విభాగం,జిల్లా మహిళా సాధికారత కేంద్రం,నుండి ఉద్యోగులు) బాల్య వివాహాల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాలల్లోని విద్యార్థులకి అవగాహన కార్యక్రమం



నిర్వహించారు.చిన్న వయసులో వివాహం చేయడం వల్ల అమ్మాయిలు మానసికంగా బలహీనపడతారన్నారు. బాల్య వివాహాల వల్ల శారీరకంగా జరిగే అనర్థాల పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి వివరించడం జరిగింది. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి తెలియజేయాలని టోల్ ఫ్రీ నెంబర్స్ 181, 14567, 1930, అలాగే పోక్సో చట్టం గురించి వివరించారు భవిష్యత్తులో ఇలా పైకి ఎదగాలి అనే విషయాలు కూడా సూచించారు.చిన్న వయసులో ఎవరికి వివాహం చేయకూడదని చేస్తే వారిని చట్ట ప్రకారం ఎలా శిక్షిస్తారో తెలియజేసి పోక్సో యాక్ట్ గురించి తెలియజేశారు. తదుపరి పిల్లలచే ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఆఫీసర్ బాలల పరిరక్షణ విభాగం సురేష్,జిల్లా కో ఆర్డినేటర్ మహిళా సాధికారత కేంద్రం ఆశ్విని , పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పి సూర్య ప్రకాష్ పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు పాఠశాలల సిబ్బంది, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

జగిత్యాల టౌన్, నవంబర్ 21, ప్రజాజ్యోతి ప్రపంచవ్యాప్తంగా సముద్రాలు, నదులు, జలవనరులు ఆధారంగా జీవనోపాధి సాగిస్తున్న కోట్లాది మంది మత్స్యకారుల హక్కులు, సంక్షేమం, భద్రత, జీవన ప్రమాణాల పెంపు కోసం ప్రతి సంవత్సరం నవంబర్ 21న జరుపుకునే ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని జగిత్యాల పట్టణంలో గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం అత్యంత ఘనంగా నిర్వహించారు.గల్ఫ్ దేశాల్లో



ఉపాధి కోసం పనిచేస్తున్న వేలాది గంగపుత్ర మత్స్యకారుల సమస్యలు, అవసరాలు, భద్రత, కుటుంబ సంక్షేమం వంటి అంశాలను కేంద్రబిందువుగా తీసుకుని పనిచేస్తున్న ఈ సంఘం పటిష్ఠంగా నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజలు, కుటుంబాలు, యువతలో మంచి స్పందన రేకెత్తించింది.సంఘం అధ్యక్షుడు దీపప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మత్స్యకారుల జీవితం ధైర్యం, శ్రమ, త్యాగానికి ప్రతీక. సముద్రం ఎంతటి అనిశ్చితిని, ఎన్ని ప్రమాదాలను కలిగి ఉన్నా, తమ కుటుంబాలను పోషించేందుకు ప్రాణాలను పణంగా పెట్టి సముద్రంలోకి వెళ్ళే మత్స్యకారులు నిజమైన ధీరులు. వారి సేవ వల్లే మన భోజనపు బల్లు పోషకాహారం పొందుతున్నాయి, దేశ ఆర్థిక వృద్ధికి మత్స్య రంగం విశేషంగా తోడ్పడుతోంది అన్నారు.

మత్స్యకారులు సముద్రంలో ఎదుర్కొనే ప్రమాదాలు, తుపానులు, యాంత్రిక సమస్యలు, ఆరోగ్య లోపాలు, గల్ఫ్ దేశాలకు వలసపోయే వారి అసురక్షిత పరిస్థితులు, కార్మిక హక్కుల కొరత వంటి అంశాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం అధ్యక్షులు సముద్రాల తిరుపతి, జగిత్యాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుమ్మల అంజయ్య, మాజీ సర్పంచ్ ఎల్ల రాజం, బద్దెల గంగరాజు గంగపుత్ర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరా మహిళా చీరలు అందిస్తాం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- చందుర్తి, మల్యాలలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి శ్రీకారం
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల నవంబర్ – 21 (ప్రజా జ్యోతి) జిల్లాలో అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలు అందజేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.చందుర్తి మండల కేంద్రంతోపాటు మల్యాల గ్రామంలో మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు.ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తున్నామని, జిల్లాలో చీరలు పంపిణీ మొట్టమొదట మల్యాల గ్రామం ఎంపిక చేసుకున్నామని తెలిపారు. ఆకాశంలో సగం మహిళలు కాబట్టి ఆకాశంలో ఉన్న నీలి రంగు చీరలు సెలక్ట్ చేశామని, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో లక్ష 45 వేల మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు. స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, జిల్లాలో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, లబ్దిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, చందుర్తి మండలంలోని స్వశక్తి మహిళలు ముందుకు వస్తే వారికి రైస్ మిల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మల్యాల గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న బ్యాంకు మంజూరు చేశామని తెలిపారు.చందుర్తి-మోత్కురావుపేట రోడ్డు నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వస్త్ర పరిశ్రమ సాధికారత.. మహిళా ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరా మహిళా చీరల ఉత్పత్తి ఆర్డర్లతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ



సాధికారతకు ఉపయోగపడుతుందని, మహిళల ఆత్మగౌరవానికి తోడ్పడుతుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్హులైన మహిళలకు అందజేసే చీరలు జిల్లాలో ఉత్పత్తి కావడం ఎంతో సంతోషంగా ఉందని, 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, డిజైన్లు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వంలిమహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతిలి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పథకంలో వారిని భాగస్వాములను చేస్తుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మతుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని, ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తుందని, కొనుగోలు కేంద్రాలు, ఇతర వ్యాపారాలకు అవకాశం కల్పించిందని తెలిపారు. ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18- 59 ఏండ్ల వారికి అవకాశం ఉ



ందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, ఇప్పటిదాకా 117 మందికి రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, ఐదుగురికి రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, తహసీల్దార్ భూపతి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- కుల వృత్తులను ప్రోత్సహిస్తున్నాం
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
- ఎల్ ఎం డి జలాశయంలో చేప పిల్లల విడుదల

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని, ఇందు కోసం నిరంతరం కృషి చేస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో లోయర్ మానేరు జలాశయంలో 100% రాయితీతో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై జలాశయంలో చేప పిల్లలు విడుదల చేశారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రూ. 2 కోట్ల 18 లక్షల వ్యయంతో 2 కోట్ల 20 లక్షల చేప పిల్లలను చెరువులు, కుంటలు జలాశయాల్లో విడుదల చేస్తున్నామని అన్నారు. 80 నుండి 100 ఎంఎం సైజు గల ఈ చేప పిల్లలను విడుదల చేయడం ద్వారా సుమారు 2500 మంది మత్స్యకారులు ప్రత్యక్షంగా, 1300 మంది పరోక్షంగా జీవనోపాధి పొందుతారని తెలిపారు. ఎల్ఎండిలో 30 లక్షల చేపలను విడుదల చేస్తున్నామని అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం కుల వృత్తులను ఆదరిస్తూనే ఉందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో మత్స్యశాఖ కాంట్రాక్టర్ల సంబంధించి పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేసేలా కృషి చేస్తామని అన్నారు. మత్స్యకారుల సొసైటీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా ప్రయత్నిస్తామని తెలిపారు. అనంతరం ప్రమాదవశాత్తు మరణించిన మత్స్య కార్మికుని కుటుంబానికి రూ. 5 లక్షల బీమా చెక్కును అందజేశారు. జిల్లాలో మొట్టమొదటగా మహిళా మత్స్యకార్మిక సహకార సంఘం ఏర్పాటు చేసినందున వారికి రిజిస్ట్రేషన్ పత్రాన్ని అందజేశారు.



మత్స్య కార్మిక సంఘంలో సభ్యత్వం తీసుకున్న వారికి సభ్యత్వ నమోదు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య కార్మిక సంఘం చైర్మన్ పిట్టల రవీందర్, ఆర్డిఏ మెంబర్ పడాల రాహుల్, మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయభారతి, మత్స్య కార్మిక సహకార సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## మారేడుమిల్లి-రంపచోడవరం ఎన్కౌంటర్లు బూటకం

**తీవ్ర విమర్శలతో మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ్ పేరుతో లేఖ**

హైదరాబాద్, (ప్రజా జ్యోతి) నవంబర్ 21: గత వారం ఆంధ్రప్రదేశ్లోని మారేడుమిల్లి , రంపచోడవరం అటవీ ప్రాంతాల్లో జరిగిన ఎన్కౌంటర్లపై భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ తీవ్రమైన ఆరోపణలు చేసింది. పార్టీ అధికార ప్రతినిధి 'అభయ్' పేరుతో విడుదలైన ప్రకటనలో, ఈ సంఘటనలు "నిరాయుధ నాయకులను అదుపులోకి తీసుకున్న తర్వాత చేసిన హత్యలు మాత్రమేనని" మావోయిస్టులు ప్రకటించారు. కేంద్ర కమిటీ సభ్యుడు %ఁ% దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి మాడ్వి హిడ్మా,రీజినల్ కమిటీ సభ్యురాలు రాజే, ఏ.ఓ.బి రాష్ట్ర కమిటీ సభ్యుడు శంకర్, తో పాటు మరికొందరిని విజయవాడలో చికిత్స నిమిత్తం ఉన్న సమయంలో పట్టుకుని హత్య చేశాక ఎన్కౌంటర్ కథను సృష్టించారని పార్టీ ఆరోపించింది. "మారేడుమిల్లి అటవుల్లో ఆరుగురు మావోయిస్టులు ఆయుధాలతో కాల్పులు జరిపారని చెప్పడం పూర్తిగా అబద్ధం. ఇదంతా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల మేరకు తయారుచేసిన కట్టుకథ" అని పేర్కొన్నారు. హిడ్మా మరణంపై భావోద్వేగ స్పందన మావోయిస్టు కేంద్ర కమిటీ, హిడ్మాను "భారత విప్లవోద్యమ చరిత్రలో చెరిగిపోని పాత్ర పోషించిన నాయకుడు"గా అభివర్ణించింది. ఆయన చిన్నతనం, పార్టీకి చేరిక, బెటాలియన్ కమాండర్గా, తరువాత కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎదిగిన మాటలను విస్తృతంగా వివరించింది. "ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించి, పీఎల్జీఏను బలోపేతం చేసిన నాయకుడు హిడ్మా" అని పార్టీ పేర్కొంది.



పోలీసుల వైపు నుండి ఈ ఆరోపణలపై ఇప్పటివరకు అధికారిక ప్రతిస్పందన వెలువడలేదు. అయితే, ఎన్కౌంటర్ జరిగిన రోజున విడుదలైన పోలీసు నివేదికల్లో, మావోయిస్టులు కాల్పులు ప్రారంభించడంతో అనివార్యంగా ప్రతిదాడి చేయాల్సి వచ్చిందని, సంఘటన స్థలం నుండి ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిరసన దినం పిలుపు ఈ హత్యలపై నిరసనగా నవంబర్ 23ను దేశవ్యాప్త నిరసన దినంగా పాటించాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువత, సామాజిక వర్గాలు "ఫాసిస్టు దమనకాండకు వ్యతిరేకంగా గళమెత్తాలని" కోరింది.

## రద్దీ ప్రదేశాలలో పోలీస్ తనిఖీలు

**డాగ్ స్క్వాడ్ బాంబ్ స్క్వాడ్ తో వాహనాల తనిఖీ**

మల్యాల, నవంబర్ 21, ప్రజా జ్యోతి: మల్యాల మండలంలోని రద్దీ ప్రదేశాలలో పోలీసులు శుక్రవారం తనిఖీ నిర్వహించారు. అంగడి బజార్ వారసంతలో, మార్కండేయ దేవాలయం వద్ద తనిఖీలు నిర్వహించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థాన పరిసర ప్రాంతాలలో డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ తనిఖీలలో పోలీస్ ప్రత్యేక బృందాలు పాల్గొన్నాయి.దేశంలో జరుగుతున్న బాంబు పేలుళ్ల విషయాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డాగ్ స్క్వాడ్ , బాంబ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించినట్లు మల్యాల ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.



## గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమంలో భాగంగా 2 వ వార్డులో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పర్యటన

- డ్రైనేజీ,రోడ్లు,శానిటేషన్ సమస్యలపై ప్రత్యక్ష సమీక్ష
- వార్డులో పెండింగ్ పనులన్నీ వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు

కోరుట్ల,నవంబర్ 21 ప్రజాజ్యోతి కోరుట్ల పట్టణంలోని 2వ వార్డు హాజీపుర కాలనీలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల పరిస్థితి, శానిటేషన్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.

**- మున్సిపల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు**

యుఐడిఎఫ్ ద్వారా మంజూరైన నిధులలో భాగంగా హాజీపూరా వార్డులో అత్యవసరమైన పనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని మున్సిపల్ డీఈ, కమిషనర్ లను ఎమ్మెల్యే ఆదేశించారు.వార్డు ప్రాంతం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా రోజువారీ శుభ్రతను



మరింత బలోపేతం చేయాలని వార్డ్ ఆఫీసర్ మరియు మున్సిపల్ సిబ్బందికి సూచనలు జారీ చేశారు.

**- వార్డ్ ప్రజలతో ముచ్చట సమస్యలకు హామీ**

వార్డ్ పర్యటనలో ఎమ్మెల్యే సంజయ్ స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వార్డ్ ప్రజలు చెప్పిన సమస్యలకు త్వరిత పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు.పెండింగ్లో ఉన్న చిన్నపాటి అభివృద్ధి పనులు కూడా వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ ఫహీమ్, 2వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వాసిక్ ఉల్ రహమాన్, ఎం.డి. తహసీర్, ఎం.డి. అబిద్, ఆనంద్, ఎం.డి. అస్లాం, ఎం.డి. అజ్మత్, ఎం.డి. ఇమ్రాన్, ఎం.డి. ఇలియాస్, ఖలీల్, యూసుఫ్ అలీ, ఎం.డి. షెబాజ్ అలీ, నసీర్, మసూద్, అలీమ్, ఎం.డి. ఫోయజ్ అలీ, బుర్హాన్, రాయన్, ఉసామా, ఆరిఫ్, ఉమర్, సుఫియాన్, జావీద్, వాజీద్, మునీర్, అఫ్రోజ్, చాంద్, ధమీర్, అల్తాస్, సమీర్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి హై స్కూల్ లో సెల్ఫ్ గవర్నెన్స్ డే

జగిత్యాల టౌన్, నవంబర్ 21,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణం లోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీలో జగిత్యాలలో బాలల దినోత్సవం పురస్కరించుకొని,సెల్ఫ్ గవర్నెన్స్ డేను హర్షాతిరేకాలతో నిర్వహించారు.విద్యార్థుల్లో నాయకత్వ ప్రధాన్యాత, బాధ్యతా భావం,పాఠశాల పరిపాలనపై అవగాహన పెంపొందించడానికి ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని విశిష్టంగా జరిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒక రోజు పాటు శిక్షకులు నిర్వాహకులు పాత్రలను పోషించి, అసెంబ్లీ నిర్వహణ, తరగతి బోధన, పాఠశాల విధానాలు, క్రమశిక్షణ పర్యవేక్షణ వంటి బాధ్యతలను అత్యంత క్రమశిక్షణగా నిర్వహించారు. విద్యార్థుల నాయకత్వ నైపుణ్యాలు, నిర్ణయ సామర్థ్యాలు మరింత వెలుగులోకి



వచ్చాయి.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు మాట్లాడుతూ బాలల దినోత్సవం అంటే కేవలం వినోదం మాత్రమే కాదు, విద్యార్థులలో నాయకత్వం, బాధ్యత,స్వయం నియంత్రణ పెంపొందించే ఒక ముఖ్యమైన వేదిక అని అన్నారు.సెల్ఫ్ గవర్నెన్స్ డే ద్వారా పిల్లలు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగడానికి సహజ సిద్ధమైన అవకాశాలు లభిస్తాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సృజనాత్మక కార్యక్రమాలు, ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు శ్రీధర్ రావు మౌనిక రావు అజిత ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## పలు కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ మట్టా

సత్తుపల్లి నవంబర్21(ప్రజా జ్యోతి) పట్టణంలోని పలు కుటుంబాలను రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శుక్రవారం పరామర్శించారు. హనుమాన్ నగర్ 5వ వార్డ్ లో గల చంద్రగిరి కృష్ణమాచారి అనారోగ్యంతో ఉంటే, అదే నగరకు చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రావుల రాజబాబు వారి అత్తగారు నరుకుల కస్తూరి అనారోగ్యంతో ఉండగా, కలుపుతారు రోడ్డు లో గల వెలిశాల వెంకటా చారి



అనారోగ్యంతో ఉండగా, వెంగళరావు నగర్ కాలనీకి చెందిన భీమిరెడ్డి కృష్ణారెడ్డి అనారోగ్యంతో ఉండటంతో, స్నేహ స్కూల్ రోడ్లో గల హెల్త్ అసిస్టెంట్ బార్కోరి నాగరాజు హెల్త్ అసిస్టెంట్ వారి సతీమణి కల్పన అనారోగ్యంతో ఉండటంతో, వారందరిని పరామర్శించారు. వారి మెడికల్ రిపోర్ట్ చూసి పలు సూచనలు,సలహాలు అందజేశారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, మందులు సరైన టైంలో వేసుకోవాలని,ఆరోగ్యానికి కాపాడుకోవాలని తెలియజేశారు. పరామర్శించిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, కంటే నాగలక్ష్మి, అప్పారావు, గఫార్,భాస్కర్,మానుకోట ప్రసాద్,సన్నీ,వలి, రాంబాబు, జమలయ్య, యూనిస్,మట్టా చెన్నారావు, ఎన్ఎస్ యు ఐ నాయకులు, దాసరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు.

## శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాల వ్యవస్థాపక దినోత్సవం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి రేపటి పౌరుల్లో క్రమశిక్షణ,సేవాభావం, దేశభక్తి పెంపొందించడంలో (ఎన్సీసీ) నేషనల్ క్యాడెట్ కార్ప్స్ కృషి ప్రశంసనీయమని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ వెల్ఫేర్ ఉన్నత పాఠశాల చైర్ పర్సన్ నిష్ఠాశర్మ అన్నారు.భారతదేశంలో 77 వ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత




పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 32 మంది ఎన్ సి సి విద్యార్థులకు ఏ గ్రేడ్ సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ సందర్భంగా స్కూల్ చైర్పర్సన్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో క్యాడెట్లలో నిస్వార్థ సేవ,నాయకత్వ లక్షణాలను పెంపొందించడం ఎన్ సి సి ముఖ్య లక్ష్యం మని అన్నారు. ప్రకృతి విపత్తులు తలెత్తినప్పుడు, ఈ యువ బృందాలు ఆపన్న హస్తం అందించాయని, కొవిడ్-19 లాంటి సహాయక చర్యలలో ఎన్సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల విశ్వసనీయతకు నిదర్శనం మని అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కుమారస్వామి,ఆర్ ఐ కామరాజు,స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## డిసిసిబి డైరెక్టర్ ను అభినందించిన సహకార సంఘం

సత్తుపల్లి నవంబర్21(ప్రజా జ్యోతి) ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్యను తెలంగాణ సహకార సంఘం యూనియన్ హైదరాబాదులో ఘనంగా సత్కరించారు. నవంబర్ 14 నుండి నవంబర్ 20 వరకు నిర్వహిస్తున్న అఖిలభారత 72వ సహకార సంఘం



వారోత్సవాల్లో సందర్భంగా ఆయనను సన్మానించినట్లు తెలియజేశారు. సత్తుపల్లి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులుగా 21 సంవత్సరాలు నుండి ఏకగ్రీవంగా సేవలందిస్తున్న ఆయనను,ఆయన సేవలను గుర్తించి సన్మానం ఆయనకు చేశారు. అనంతరం ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సేవలను గుర్తించి నన్ను అభినందించినందుకు గర్వంగా ఉందని, ఈ 21 సంవత్సరం కాలంలో ఎంతో మంది రైతులకు రుణాలు, ఎరువులు సమృద్ధిగా అందజేశానని, డిసిసిబి కాంప్లెక్స్ ఏర్పాటు చేశానని, ముందు ముందు కూడా ఇంకా రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసి రైతులను అభివృద్ధిలో ముందు ఉంచుతానని తెలియజేశారు.

# అభివృద్ధి సంక్షేమం మా ఎజెండా

- గత పదేళ్ల గ్రామ వెనుకబాటు తనాన్ని సరిచేస్తాం
- వనం వారి కృష్ణాపురం బైపాస్ రోడ్డు కు ఇరువైపుల కంచె తొలగింపు పనులు ప్రారంభం
- నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి కి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్థులు

ముదిగొండ నవంబర్ 21(ప్రజా జ్యోతి) ముదిగొండ మండలం వనం వారి కృష్ణాపురం గ్రామంలో గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సిఫార్సు మేరకు విడుదలైన 2.5 లక్షలతో వనం వారి కృష్ణాపురం బైపాస్ రోడ్డు కంచె తొలగింపు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు కలిసి ప్రారంభించారు. ఈ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలో భట్టి విక్రమార్క ఆదేశాలు మరియు వారి నాయకత్వంలో నిధుల మంజూరితో అభివృద్ధి పథంలో వనం వారి కృష్ణాపురం గ్రామానికి దాదాపు 20కోట్ల తో చుట్టూ లింక్ రోడ్లను నిర్మాణం చేయడం జరిగింది. అని మరి కొన్ని రోడ్లు ప్రతిపాదనలు పంపడం జరిగింది. అని అలాగే గ్రామానికి 26 ఇందిరమ్మ ఇండ్ల ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరి చేయడం జరిగిందని, సన్న బియ్యం, ఉచిత 200 యూనిట్ల లోపు విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ, మహిళలకు ఉచిత బస్సు



ప్రయాణం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ పాడి గేదెల పథకం తో గేదెల పంపిణీ చేయడం జరిగింది. అని రానున్న రోజుల్లో భట్టి మార్గ నిర్దేశంలో మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేసి గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబడిన గ్రామ అభివృద్ధిని సరిచేస్తాం అని నాయకులు అన్నారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామ పెద్దలు భట్టి విక్రమార్క కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్, మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వెంకటేశ్వర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదిలి తిరపయ్య, పణితి సాపారావు,గొట్ల వీరయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెలిశాల గురునాథం,సిపిఎం నాయకులు పోలూరి నరసింహారావు, బత్తుల వెంకటరావు, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు లంజపల్లి బుచ్చయ్య,ఎస్ సి సెల్ అధ్యక్షుడు కొప్పుల రామయ్య,గ్రామ పెద్దలు బత్తుల ఆదినారాయణ, తుళ్ళూరు వెంకట రావు, తుళ్ళూరు బోస్, నెల్లూరు జగ్గయ్య, ముప్పారపు నాగయ్య, పనితి ఏసులు,గుండపనేని శ్రీనివాస్ రావు, పరికపల్లి శ్రీహరి, షేక్ సైదులు, పరుచూరి రఘుపతి, మెట్ రేణుక,గుండపనేని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో టాలెంట్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ

సత్తుపల్లి నవంబర్21(ప్రజా జ్యోతి)



జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ కి చెందిన విద్యార్థులు నారపోగు రామ్ చరణ్, ముప్పాల కావ్య, షేక్ ఆస్నియా లు ద్వితీయ స్థానం సాధించి,గంగారం బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ , సత్తుపల్లి విద్యాశాఖ అధికారి నక్కా రాజేశ్వరరావు చేతుల మీదగా షీల్డ్, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్య తో పాటు, వివిధ రకాల వాటి పై అవగాహన కల్పించాలని, చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించే విధంగా విద్యార్థులకు తెలియజేయాలని సూచించారు. ఒక్కొక్క విద్యార్థిలో ఒక టాలెంట్ ఉంటుందని, ఉపాధ్యాయులు దానిని గుర్తించి బయటికి తీస్తే విద్యార్థులు విజయాల వైపు దూసుకుపోతారని తెలియజేశారు.విజేతలును టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ పులి అరుణ, స్కూల్ ఇంచార్జ్ శంకర్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ కు ఎంపికైన కేజీబీవీ విద్యార్థులు

### - విద్యార్థులను అభినందించిన కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కవిత

చంద్రుగొండ,నవంబర్ 21,ప్రజా జ్యోతి ఈనెల 23వ తేదీ నుంచి 24వ తేదీ వరకు హైదరాబాదులో జరుగుతున్న రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లక్ష్మీ ప్రసన్న, జి తేజస్విని, 9వ తరగతి విద్యార్థిని జి పూరందేశ్వరి, లు 69వ రాష్ట్రస్థాయి ఇంటర్ డిస్టిక్ టోర్నమెంట్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కస్తూర్బా విద్యార్థులకు వివిధ క్రీడలలో పాల్గొనే అవకాశాలు కల్పించడం, వారిలో క్రీడా స్ఫూర్తిని నింపడం, వారి సృజనాత్మకతను బయటికి తీయాలనే లక్ష్యంతో ఈ క్రీడలు





(ఎస్.జి.ఎఫ్) క్రీడలకు చంద్రుగొండ కస్తూర్బా గాంధీ విద్యాలయం కు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి 69 ఎస్.జి.ఎఫ్ రెజ్లింగ్ పోటీలకు అండర్/17 మహిళా విభాగంలో టెన్త్ క్లాసు విద్యార్థిని పి పావని, తొమ్మిదో తరగతి విద్యార్థిని దీక్షిత, అండర్/14 లో ఏడవ తరగతి విద్యార్థినీలు కే మానస, కే ప్రవీణ, గాంధీ విద్యాలయం స్పెషలాఫీసర్ కవిత మాట్లాడుతూ..... ఈనెల నవంబర్ 23వ తేదీ నుంచి 24వ తేదీ వరకు హైదరాబాదులోని ఖాదర్ ఫైల్వాన్ రెజ్లింగ్ క్లబ్ నాంపల్లి నందు జరగబోయే పోటీలకు చంద్రుగొండ కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఈ క్రీడల ముఖ్య ఉద్దేశం పాఠశాల నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే మా పాఠశాల విద్యార్థులు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి వెళ్లడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన పాఠశాల విద్యార్థులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

# అంబేద్కర్ కాంస్య విగ్రహానికి మోక్షం ఎన్నడు

- జిల్లా కలెక్టర్ విగ్రహాన్ని చెప్పినా కదలని పరిస్థితి
- అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని మరచిన నేతలు
- అల్లాడి పాల్ రాజ్ డిమాండ్

భద్రాచలం టౌన్, నవంబర్ 21,(ప్రజాజ్యోతి): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటులో జాప్యం జరుగుతుందని మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నడిబొడ్డున ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం రోజురోజుకి క్షీణించి పోతుందని, దానిని దృష్టిలో పెట్టుకొని గతంలో రాజకీయ నేతలు కాంస్య విగ్రహం తీసుకొచ్చారని, దానికి జిల్లా కలెక్టర్ కూడా స్పందించి ఏర్పాటుకి సమ్మతం తెలిపారని, బిపిఎల్ కాంట్రాక్టర్ కి అప్పచెప్పారని ఆయన పేర్కొన్నారు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో జాప్యం జరుగుతుందని, అది సరైనది కాదని ఆయన ఆవేదన చెందారు దీనిపైన మాజీ ఎమ్మెల్యే అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే తెల్%శీ% వెంకటరావు కలగజేసుకుని అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు భద్రాచలం పట్టణంలో ఎన్నికలు ఏదైనా పని కావాలంటే దాని మీద శ్రద్ధ లేదని కానీ దళితుల ఓట్లు కావాలంటే ఎమ్మెల్యే, ఎంపీలకు దళితులపై ప్రేమ చూపించి ఓట్లు వేయించుకుంటున్నారని, అలాగే దళితులకి దేవుడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టడానికి ఎవరు సహకరించట్లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తెల్%శీ% వెంకటరావు ఎక్స్ ఎమ్మెల్యే



పొదెం వీరయ్య,ఎంపీ బలరాం నాయక్,అలాగే అధికారులు స్పందించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పెట్టని పక్షంలో దళిత వారి పోరాటం చేయడానికి సిద్ధపడతామని ఆయన తెలిపారు

## బస్టాండ్ లు అభివృద్ధి చేయాలని మంత్రికి ఎమ్మెల్యే రాగమయి వినతి

### అభివృద్ధిపై పలు మంత్రులను కలిసిన సత్తుపల్లి ఎమ్మెల్యే

సత్తుపల్లి నవంబర్21(ప్రజా జ్యోతి) సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజక వర్గంలోని మూడు బస్టాండ్ లో అభివృద్ధి చేయాలని, వాటికి కావాల్సిన మౌలిక వసతులు సౌకర్యాలు కల్పించాలని, వాటికి అవసరమయ్యే రూ..1కోటి 90 లక్షల రూపాయలు నిధులు అవసరము పుతాయని విన్నవించారు. అదేవిధంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ




మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలుసుకొని రైతుల సమస్యల పైన పత్తి,ధాన్యం కొనుగోలు సంబంధించిన వివరాలపై మంత్రి తో రైతుల సమస్యల గురించి చర్చించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిట శ్రీహరి నియోజకవర్గంలో ఉన్నటువంటి యుపిఎస్, మండల పరిషత్ పాఠశాలలకు క్రీడలకు కావలసిన సామాగ్రిని సుమారు రూ..1కోటి 20 లక్షల రూపాయలు అవసరమవుతావని, ఎస్టిమేషన్ తయారుచేసి ప్రతిపాదన అందించారు. ఎమ్మెల్యే వివరణకు మంత్రులు సానుకూలంగా స్పందించి,నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల కోసం కచ్చితంగా సహాయ సహకారాలు అందించి నియోజకవర్గాన్ని, అభివృద్ధిలో ముందు ఉంచుతామని హామీ ఇచ్చారు.

## ఎన్.ఎం, పిహెచ్‌పి మహిళ ల కు దరఖాస్తు స్వీకరణ

### డి ఎం అండ్ హెచ్ ఓ డి రామారావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్రము, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఏఎన్ ఎం ఎంపీహెచ్‌ఏ మహిళ ట్రైనింగ్ స్కూల్ ఖమ్మం జిల్లాలో బోధించుచున్న 2025 – 2026 విద్యాసంవత్సరం బ్యాచ్ యొక్క మొదటి సంవత్సరం ప్రవేశించు (అడ్మిషన్) నిమిత్తం ఇంటరు తత్సమాన కోర్సులు అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించుటకు గడువు తేదీ 20 నవంబరు 2025 నుండి 25 నవంబరు 2025 సాయంత్రము 5.00గంటలవరకు స్వీకరించబడును. అడ్మిషన్ అప్లికేషన్ కొరకు



%http://efw.tg.in% వెబ్సైట నుండి ఆన్లైన్ ద్వారా అప్లికేషన్ స్వీకరించబడును,దాని ప్రతి కాపీ ని గవర్నమెంట్ ఎ ఎన్ ఎం, ఎంపీహెచ్‌ఏ మహిళ ట్రైనింగ్ స్కూల్ ఖమ్మం వారికి ఇవ్వవలసిందిగా, మిగతా వివరాలకొరకు గవర్నమెంట్ ఎఎన్ఎం,ఎం పి హెచ్ ఏ మహిళ ట్రైనింగ్ స్కూల్ కార్యాలయము నందు సంప్రదించవలసిందిగా ఇట్టి అవకాశమును విద్యార్థులు ఉపయోగించుకోవాల్సిందిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి తెలిపారు.

## యువతకు ఉపాధిపొల్పించండి

### కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఆర్ఎల్డి జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్

కొత్తగూడెం, నవంబర్ 21(ప్రజాజ్యోతి): హౌజర్ఎల్డి రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ నివాసం హైదరాబాదులోహౌ ంద్ర స్కిల్ డెవలప్మెంట్ మంత్రి, ఆర్ఎల్డి పార్టీ జాతీయ అధ్యక్షులు జయంత్ సింగ్ చౌదరిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్ఎల్డి అధ్యక్షులు కట్ట సతీష్ కలిసి



వెనకబడ్డ గిరిజన జిల్లా అయినా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువతకు, ఉపాధి కల్పనకు, పరిశ్రమలు కానీ వారికి చేయూతను అందించడానికిహౌస్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించి శిక్షణ సెంటర్లను అలాగేహౌఉపాధికాలను యువతకు అందించాలని కట్టా సతీష్ కోరారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లుగా తెలిపారు.

## కంపెనీ స్థాయి క్రీడల ముగింపు

ఇల్లందు, నవంబర్ 21, ప్రజాజ్యోతి: ఇల్లందు ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక వైసిఓఎ క్లబ్ లో జరుగుతున్న కంపెనీ స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు శుక్రవారం మిగిసాయి. ఈ సందర్భంగా ఏరియా జియం కృష్ణయ్య మాట్లాడుతూ ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఓడిపోయిన క్రీడాకారులు నిరుత్సాహపడకుండా మరింత కసరత్తులు చేయాలని కోరారు. కోల్ ఇండియా లెవెల్ లో జరిగే పోటీలలో సింగరేణి కంపెనీ ఖ్యాతిని చాటాలని కోరారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. అదేవిధంగా 6 రీజియన్ లలో క్రీడాకారులందరూ ఏరియా జియంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు రమ, డీజీయం (పర్సనల్) అజ్మీర తుకారాం, ఎస్టేట్ అధికారి శివ వీర కుమార్, అధికారుల సంఘం అధ్యక్షుడు ఎజి శివ ప్రసాద్, గుర్తింపు సంఘ నేత రాజారాం, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ అసిస్టెంట్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వి. అజయ్, జనరల్ సెక్రటరి దాట్ల శ్రీకాంత్, ఆర్గనైజింగ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో మరో జాతీయ సదస్సు

### డిసెంబర్‌లో చారిత్రక నాణెల సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి

హైదరాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మరో జాతీయ సదస్సుకు వేదిక కాబోతున్నది. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా జాతీయ స్థాయిలో చారిత్రక నాణెళిల సదస్సు నిర్వహణకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర వారసత్వ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 11, 12 తేదీల్లో 107వ వార్షిక జాతీయ నాణెళిల సదస్సు, సెమినార్‌ను నిర్వహించనున్నారు. ఈ సదస్సు బ్రోచర్‌ను శుక్రవారం డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లాంఛనంగా ఆవిష్కరించారు. న్యూమిస్మాటిక్ సొసైటీ ఆఫ్ ఇండియా సహకారంతో తెలంగాణ వారసత్వ శాఖ సంయుక్తంగా ఈ ప్రతిష్టాత్మక సదస్సును నిర్వహిస్తోంది. రాష్ట్ర ఆవిర్భావం తరువాత నాణెళిల అధ్యయనంపై ఇంతటి ముఖ్యమైన జాతీయ స్థాయి కార్యక్రమం హైదరాబాద్‌లో జరగడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. నాణెల చరిత్ర ద్వారా తెలంగాణ రాష్ట్ర గొప్ప చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని దేశానికి చాటి చెప్పేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లోని డా. ఎంసిఆర్ హెచ్‌ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్‌లో డిసెంబర్ 11, 12 న రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. భారతదేశ నలుమూలల నుంచి విద్యార్థులు, స్కాలర్స్, పరిశోధకులు (రీసర్చర్స్), న్యూమిస్‌మటిక్స్ నిపుణులు పాల్గొనే ఈ సదస్సు, నాణెళిల చారిత్రక, సాంస్కృతిక, కళాత్మక ప్రాముఖ్యతపై చర్చించేందుకు ఒక వేదికగా ఉపయోగపడనుందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి, డిప్యూటీ డైరెక్టర్లు డా. డి. రాములు, డా. పి. నాగరాజు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ ఫీజులో మోసం

### అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు నోటీసులు

హైదరాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి): అన్నపూర్ణ స్టూడియో, రామానాయుడు స్టూడియోలకు జిహెచ్‌ఎంసి నోటీసులు జారీ చేసింది. ఇరు సంస్థలు ట్రేడ్ లైసెన్స్ ఫీజ్ తక్కువగా చెల్లిస్తున్నాయని, వ్యాపార విస్తీర్ణం తక్కువ చూపిస్తూ భారీగా ట్యాక్స్ ఎగవేస్తున్నట్లు జిహెచ్‌ఎంసి అధికారులు గుర్తించి శుక్రవారం నోటీసులిచ్చారు. పూర్తి స్థాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలంటూ జిహెచ్‌ఎంసి అధికారులు నోటీసులిచ్చారు. తెలుగు రాష్టాల్లో పరిచయం అవసరం లేని అన్నపూర్ణ, రామానాయుడు సంస్థలు ట్యాక్స్ ఎగవేస్తున్నాయంటూ వార్తలు రావడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఇంతవరకు ఆ రెండు సంస్థల నుండి ఎలాంటి స్పందన రాలేదు. అన్నపూర్ణ స్టూడియో లక్షా 92 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వ్యాపారం చేస్తూ కేవలం 8 వేల100 చదరపు అడుగులకు మాత్రమే ట్యాక్స్ పే చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అన్నపూర్ణ స్టూడియో రూ. 11 లక్షల 52 లక్షలు ఫీజు చెల్లించాల్సి ఉండగా, కేవలం రూ.49 వేలు మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రామానాయుడు స్టూడియో 68 వేల చదరపు అడుగుల్లో వ్యాపారం చేస్తూ? కేవలం 19 వందల చదరపు అడుగులకు ట్యాక్స్ పే చేస్తోందని.. రూ. 2 లక్షల 73 వేలు చెల్లించాల్సిన రామానాయుడు స్టూడియోస్ కేవలం 7 వేల 600 మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

## హోంశాఖను వదులుకున్న నితీశ్

### బిజెపి ఉపముఖ్యమంత్రి సామ్రాట్‌కు కేటాయింపు
### పలువురు మంత్రులకు శాఖలు కేటాయిస్తూ ఉత్తర్వులు

పట్నా,నవంబర్21(ప్రజాజ్యోతి): భాజపా సీనియర్ నేత, డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరికి హోంశాఖను కేటాయించారు. దాదాపు 20 ఏళ్ల పాటు తన వద్ద ఉన్న కీలకమైన హోంశాఖను సీఎం నీతీశ్ వదులు కున్నారు. అత్యంత కీలకమైన ఈ శాఖను బిజెపికి కేటాయించారు. బిహార్‌ను సుదీర్ఘకాలంగా పాలిస్తున్న జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన విషయం తెలిసిందే. ఆయనతో పాటు మరో 26 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. బిహార్‌లో సీఎం నీతీశ్ కుమార్ సారథ్యంలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వంలో మంత్రులకు శాఖల కేటాయింపు చేపట్టారు. మంత్రిత్వశాఖల కేటాయింపుల్లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. మంత్రులకు శాఖల కేటాయింపునకు సంబంధించి శుక్రవారం అధికారిక నోటిఫికేషన్ విడుదలైంది. మరో డిప్యూటీ సీఎం, భాజపా నేత విజయ్ కుమార్ సిన్హాకు రెవెన్యూ, భూసంస్కరణలు, భూగర్భగనుల శాఖను అప్పగించారు. సీఎం నీతీశ్ వద్ద సాధారణ పరిపాలన విభాగం, క్యాబినెట్ సెక్రటేరియట్, విజిలెన్స్ తదితర శాఖలు మాత్రమే ఉన్నాయి. మరోవైపు, జేడీయూతో పొత్తు పెట్టుకున్న ప్రతిసారీ భాజపా చేతిలో ఉన్న ఆర్థికశాఖను ఈసారి జేడీయూకి కేటాయించడం గమనార్హం. దీంతో ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖలను జేడీయూ సీనియర్ నేత బిజేంద్ర ప్రసాద్ యాదవ్‌కు అప్పగించారు. జేడీయూ సీనియర్ నేత శ్రోవన్ కుమార్‌కు గ్రామీణాభివృద్ధి, రవాణాశాఖ కేటాయించగా.. అదే పార్టీకి చెందిన అశోక్ చౌదరికి గ్రామీణ పనుల విభాగం శాఖను కేటాయించారు. జేడీయూ నేత విజయ్ చౌధరికి భవన నిర్మాణం, జలవనరులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖలు అప్పగించగా.. మదన్ సాహ్నీకి సాంఘిక సంక్షేమ మంత్రిత్వశాఖను కేటాయించారు. భాజపా నేత శ్రేయసి సింగ్‌కు క్రీడలు, ఐటీ శాఖ అప్పగించిన నీతీశ్.. ఆ పార్టీకి చెందిన నేతలు అరుణ్ శంకర్ ప్రసాద్‌కు పర్యాటక శాఖ, సంజయ్ టైగర్‌కు కార్మిక శాఖను అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రీయ లోక్ సమతా పార్టీకి చెందిన దీపక్ ప్రకాశ్‌కు పంచాయతీరాజ్, హెచ్ఏఎం నేత సంతోష్ సుమన్‌కు జలవనరుల శాఖను కేటాయించారు.

## దళారుల నుంచి మత్స్యకారులకు విముక్తి

నిజామాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి): చేపిల్లల పంపిణీతో చెరువులపై దళారుల పెత్తనం పోయిందని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారంశ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పుడు వారే స్వయంగా చేపలను పెంచుకుని ఆర్థికంగా ఎదిగే అవకాశం వచ్చిందన్నారు. ఇంతకాలం కొంత మంది దళారులు మత్స్య కార్మికుల శ్రమను దోపిడీ చేసారని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. వర్ని మండలంలోని జలాల్పూర్‌లోని పెద్ద చెరువులో ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్‌తో కలిసి చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..గతంలో మత్స్యకారులకు చేప పిల్లలను కొని చెరువులో విడుదల చేసే ఆర్థిక స్థోమత లేకపోవడంతో దళారులు పెట్టుబడులు పెట్టి చెరువులపైన పెత్తానం చెలాయించేవారన్నారు.

## ఎన్‌కౌంటర్లపై మావోల ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి..

చిత్రీకరించారంటూ మావోయిస్టు పార్టీ ఆరోపించింది. అందుకు నిరసనగా నవంబర్ 23వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట శుక్రవారం లేఖ విడుదల చేసింది. పోలీసుల క్రూర హత్యకు నిరసనగా దేశవ్యాప్తంగా బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు వివరించింది.నవంబర్ 18వ తేదీ ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అటవీ ప్రాంతం సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలకు రంప చోడవరం ఏరియా ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించి.. ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని పువ్వర్తి గ్రామానికి తరలించారు. ఈ మృతదేహాలకు హిడ్మా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఏడాది మేలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత సంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ.. జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందడంతో.. నవంబర్ 23వ తేదీ ఆదివారం భారత్ బంద్‌కు పార్టీ పిలుపునిచ్చింది. 2026, మార్చి నెలాఖారు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్రం ప్రకటించింది. మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. దేశంలోని వివిధ రాష్టాల్లో మావోయిస్టులు పూర్తిగా తుడిచి పెట్టుకుపోయారు. ఛత్తీస్‌గఢ్‌లో వీరి ప్రాబల్యం అధికంగా ఉంది. భద్రతా బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తోంది. వరుస ఎన్‌కౌంటర్లతో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. పలువురు మావోయిస్టులు అరెస్టయ్యారు. ఇంకొందరు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లింది. దేశంలో ఆ పార్టీ దాదాపుగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది.

## హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మొదటిపేజీ తరువాయి..


కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్, తదితరులు ఉన్నారు. తిరుపతి నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి తిరిగి శనివారం పుట్టపర్తి వెళ్లనున్నారు.



## ఢిల్లీలో ప్రమాదకరంగా గాలి కాలుష్యం

మొదటిపేజీ తరువాయి..

నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం అయింది. సాధారణంగా ఢిల్లీలోని స్కూల్స్ చలికాలంలో స్పోర్ట్స్ మీట్స్ కండక్ట్ చేస్తూ ఉంటాయి. కాలుష్యం పెరగటంతో నవంబర్, డిసెంబర్ నెలలో నిర్వహించే క్రీడలను నిర్వహించొద్దని



ఢిల్లీ ప్రభుత్వం స్కూళ్లను ఆదేశించింది. ఇకపోతే ఢిల్లీలో గాలి నాణ్యతలు క్షీణించాయి. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ప్రమాదకర స్థాయిలో గాలి నాణ్యతలు నమోద్యాయి. దీంతో ఆ గాలి ప్రాణాంతకంగా మారుతుందని పలువురు నిపుణులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో 80 శాతం నివాసితులు గాలి నాణ్యతలు క్షీణించడం వల్ల అనారోగ్యాలపాలవుతున్నారు. కనీసం కుటుంబంలో ఒక్కరైనా శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని పలు సర్వేలు వెల్లడించాయి. మాస్కులు, ఎయిర్ ప్యూర్గి÷యైర్‌లు కొంత రక్షిస్తున్నప్పటికీ.. ఈ సమస్యను పరిష్కరించడానికి ఏడాది పొడవునా కచ్చితమైన విధాన మార్పు అవసరమని వైద్యులు సూచించారు. శుక్రవారం ఉదయం 9 గంటల సమయానికి ఎక్యూఐ 370 స్థాయి వద్ద నమోదైంది. దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెరీపూర్ కేటగిరీలో వర్గీకరించింది. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ఎక్యూఐ తీవ్ర స్థాయిలో నమోదైంది. చాందినీ చౌక్, ఆనంద్ విహార్, ముండ్కా, బవానా, నరేలా, డిటియు– వజీర్‌పూర్‌లలో 400కి పైగా ఎక్యూఐ నమోదైంది. 18 పర్యవేక్షణా కేంద్రాల్లో 400 పైగానే ఎక్యూఐ నమోదైంది. గత కొన్ని రోజుల్లోనే కాకుండా.. వచ్చే వారంలో ఆరు రోజులు కూడా తీవ్ర ప్రమాదకర స్థాయిలోనే గాలి నాణ్యతలు నమోదయ్యే అవకాశం ఉందని భూశాస్త్రాల మంత్రిత్వశాఖ అంచనా వేసింది. గాలి కదలికలు సరిగ్గా లేకపోవడం, శీతాకాలం కారణంగా గాలి నాణ్యతలు ప్రమాదకర స్థాయిలో నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఢిల్లీలో గాలి ఎంత కాలుష్యంగా ఉందో నెట్టింట వైరల్ అవుతున్న ఫొటోలే నిదర్శనం. దేశ రాజధానిలో వాయు కాలుష్యం పెరిగిపోవటానికి పంట వ్యర్థాలను తగలబెట్టడం ప్రధాన కారణం అవుతోంది. ఢిల్లీ చుట్టు పక్కల ఉండే రాష్టాల ప్రజలు పెద్ద సంఖ్యలో పంట వ్యర్థాలను తగలబెడుతూ ఉన్నారు. దాని కారణంగా ఢిల్లీలో కాలుష్యం పెరుగుతోంది. అధికారులు పోలీస్ కేసులు నమోదు చేస్తున్నా.. భార్గీ÷న్లు వేస్తున్నా కూడా రైతులు మారటం లేదు. పంట వ్యర్థాలను కాలుస్తూనే ఉన్నారు.

## మరింత సమయం ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

కలిశారు. పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులకు సమాధానాలు ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ నెల 23వ తేదీలోగా సమాధానాలను అఫిడవిట్ రూపంలో స్పీకర్ కార్యాలయంలో అందజేయాలని వాటిలో సూచించారు. గత ఆగస్టులో ఫిర్యాదులొచ్చిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. వారిలో దానం, కడియం మినహా మిగిలిన ఎనిమిది మంది తమ సమాధానాలను అఫిడవిట్ రూపంలో అసెంబ్లీ కార్యదర్శికి దాఖలు చేశారు.ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తక్షణమే వివరణ ఇవ్వాలని కోరుతూ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ గురువారం మరోసారి నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలిశారు. ఈ నెల 23వ తేదీ లోపు ఫిరాయింపు ఆరోపణలపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో స్పీకర్ పేర్కొన్నారు. దీంతో వివరణ ఇచ్చేందుకు మరింత సమయం కావాలని స్పీకర్‌ను కడియం శ్రీహరి కోరారు. ఢిల్లీ నుండి రాగానే స్పీకర్‌ను దానం నాగేందర్ కలవనున్నారు. దానం నాగేందర్ మరింత సమయం కోరుతాడా లేదా రాజీనామా చేస్తాడా అనే అంశంపై సందిగ్ధత నెలకొంది.



## నేడు ఓయూలో జాబ్‌మేళా

మొదటిపేజీ తరువాయి..

ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. మిత్రా ఏరిన ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ లోని ,(టెక్నీషియన్ / సర్వీస్ అడ్వైజర్ )25 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు. డిగ్రీ చేసిన యువతి యువకులకు18 నుండి 30 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ ఒక ప్రకటనలో తెలియజేసింది. రూ.15,000 నుండి రూ.25,000 వేలవరకు వేతనం ఉండే ఈ టెక్నీషియన్ / సర్వీస్ అడ్వైజర్స్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు 7799884996, 7799464344 నంబర్లను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో వద్ద నేరుగా నవంబర్ 22 ,2025 న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## హమాస్ తరహాలో దాడులు.. ఆయుధాల సమీకరణ

మొదటిపేజీ తరువాయి..

బయటకు వస్తున్నాయి. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడి తరహాలో ఢిల్లీలోని రద్దీ ప్రదేశాల్లో దాడులకు కుట్ర పన్నినట్లు తేలిన విషయం తెలిసిందే. తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. హమాస్ తరహాలోనే ఆయుధాలను దాచేందుకు ఈ వైట్ కాలర్ ఉగ్ర ముఠా ఆసుపత్రులను ఎంచుకున్నట్లు తేలింది. ఇజ్రాయెల్‌తో యుద్ధం సమయంలో గాజాలోని పలు ఆసుపత్రుల కింద హమాస్ స్థావరాలు బయటపడిన సంగతి తెలిసిందే. పెద్ద ఎత్తున పేలుడు పదర్థాలు, ఆయుధాలను ఆసుపత్రుల కింద డంప్ చేసినట్లుగా ఐడీఎఫ్ గుర్తించింది. అదే తరహాలో జమ్ము ఆసుపత్రుల కింద ఆయుధ డంప్‌ను ఏర్పాటు చేసేందుకు వైట్ కాలర్ టెర్రర్ కుట్ర పన్నినట్లు అధికారులు గుర్తించారు. ఢిల్లీ పేలుడు, ఫరీదాబాద్ ఉగ్ర మాడ్యూల్‌తో సంబంధం ఉన్న వైద్యులు మొహమ్మద్ షకీల్, అదిల్ అహ్మద్ రాథర్, షాహీన్ సయీద్‌ను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్న విషయం తెలిసిందే. వీరిలో షకీల్, షాహీన్ ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. ఇక అహ్మద్ రాథర్ మాత్రం జమ్ము కశ్మీర్ అనంత్‌నాగ్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉద్యోగి. అతడిని విచారించగా ఈ ఆయుధ డంప్ కుట్ర విషయం బయటపడింది. విదేశాల నుంచి ఇంపోర్ట్ చేసుకున్న ఆయుధాలను దాచేందుకు అనంత్‌నాగ్, శ్రీనగర్, బారాముల్లా, బుద్గాం, నౌగమ్‌లోని ఆసుపత్రులను ఈ ఉగ్ర మాడ్యూల్ పరిశీలించినట్లు దర్యాప్తులో తేలినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. మరోవైపు ఈ కేసు దర్యాప్తులో హమాస్ తరహాలో డ్రోన్లతో దాడులకు కుట్ర పన్నినట్లు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఎర్ర కోట వద్ద ఈ నెల 10న ఆత్మాహుతి దాడికి ముందు ఈ ఉగ్ర ముఠా భారీ ఆయుధాలతో కూడిన డ్రోన్లతో రద్దీ ప్రదేశాల్లో దాడులు చేయాలని ప్రణాళిక రచించింది. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడి తరహాలో దాడులకు పాల్పడాలని వీరు ప్రయత్నించారు. సూసైడ్ బాంబర్, డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో కలిసి పని చేసిన జసిర్ బిలాల్ వానీ వురపు డానిష్ ఈ భయానక వివరాలను వెల్లడించాడు. ఇతనిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బృందం శ్రీనగర్‌లో అరెస్ట్ చేసింది. కారు బాంబు పేలుడుకు ముందే, డ్రోన్లకు భారీ ఆయుధాలను అమర్చి, రాకెట్లను తయారు చేసి, రద్దీ ప్రదేశాల్లో దాడులకు పాల్పడేందుకు సాంకేతిక సహకారాన్ని డానిష్ అందించాడని ఎన్ఐఏ ఓ ప్రకటనలో తెలిపింది. సూసైడ్ బాంబర్ ఉమర్‌తో సహ కుట్రదారుగా డానిష్ పని చేసినట్లు తెలిపింది. మీడియా కథనాల ప్రకారం, పెద్ద బ్యాటరీలతో అత్యంత శక్తిమంతమైన బాంబులను తీసుకెళ్లగలిగే డ్రోన్లను తయారు చేయడానికి డానిష్ ప్రయత్నించాడు. ఆయుధాలతో కూడిన డ్రోన్లను తయారు చేయడంలో అతనికి అనుభవం ఉంది. రద్దీ ప్రదేశాల్లో డ్రోన్ల దాడి చేయాలని నిందితులు ప్రయత్నించారు.

## అబద్ధాల ప్రచారంలో కేటీఆర్ దిట్ట

మొదటిపేజీ తరువాయి..

దాని వెనుక ఓ మతలబు ఉండేదని ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'మా కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై కేటీఆర్ ఆరోపణలు చేశారు. మొత్తం 9,292 ఎకరాల భూమి గురించి మాట్లాడారు. పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోంది. 2023లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడు జీవోలు ఇచ్చింది. ఆ జీవో ప్రకారం హైదరాబాద్‌లోని భూములను ట్రాన్స్‌ఫర్‌కు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ భూమి అమ్ముకున్నట్టు కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఫ్రీహోల్డ్, ల్యాండ్ లీజ్‌కు తేడా లేకుండా మాట్లాడారు. 2023లో భారత రాష్ట్ర సమితి తెచ్చిన జీవో



ప్రకారమే భూములు ఇస్తున్నాం. భూమి హక్కులు ఉన్న వారికి మేలు చేయాలని చూస్తున్నాం. గత ప్రభుత్వం హయాంలో చాలా భూములు బదిలీ చేశారు. పరిశ్రమలకు ఉపయోగపడాలని గ్రిడ్ పాలసీ తీసుకున్నారని అనుకున్నాం. పారిశ్రామిక వేత్తలను ఇబ్బంది పెట్టకూడదు. పెట్టుబడులు రావాలని రాయితీలతో కూడిన పాలసీలు తీసుకుంటాం. కొన్ని రాష్టాల్లో 99 పైసలకే భూములు ఇస్తున్నారు. పెట్టుబడులు రావాలి, ఉపాధి పెంచాలి అనేది మా లక్ష్యం. ఫ్రీహోల్డ్ ల్యాండ్ ఉన్నవారు పాలసీ ద్వారా అవకాశం ఉంటే దరఖాస్తు చేసుకుంటారని అన్నారు. భారత రాష్ట్ర సమితి నేతలు అభూత కల్పనలతో రాష్ట్ర ప్రజలకు సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తర్వాత ఆ పార్టీ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. పెట్టుబడులు రాకూడదు, రాష్ట్ర అభివృద్ధి జరగకూడదు అనేది కేటీఆర్ ఆలోచన. ఆధారాలు ఉంటేనే మాట్లాడాలి. కేటీఆర్ కొంత మంది పేర్లు చెప్పారు.. వారు ప్రభుత్వంలో లేరు. ఆధారాలు ఉంటే చెప్పండి.. చర్యలు తీసుకుంటాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా అబద్ధాల ప్రచారం మానుకోవాలన్నారు. గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలు జరగడం లేదన్నారు. స్వలాభం అన్నదానికి వారు హయాంలో తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు.

## పూర్తికాలం సీఎంగా సిద్ధరామయ్యే

మొదటిపేజీ తరువాయి..

ఊహాగానాలకు తెరతీసింది. అయితే డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఈ డ్రామాకు తెరదించారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్యేనని చెప్పారు. పూర్తికాలం ఆయనే సీఎంగా కొనసాగుతారని చెప్పారు. తామంతా ఆయనతో కలిసి పని చేస్తామని అన్నారు. ఖర్గేతో ఎమ్మెల్యేల సమావేశం గురించి ప్రశ్నించగా.. వాళ్లు పీసీసీ అధ్యక్ష పదవి, నాలుగైదు డిప్యూటీ సీఎం పదవులను కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ఇలాంటి మీటింగ్‌లు గత రెండున్నరేళ్లుగా కొనసాగుతున్నాయని డీకే చెప్పారు. ఇందులో కొత్తదనం ఏమీ లేదని అన్నారు. వాళ్లు ఇలాంటి మీటింగ్‌లు ఇంకా మరిన్ని పెట్టుకోనీయని వ్యాఖ్యానించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967